ఆదివారం
గత వారంలో ముఖ్యాంశాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ  fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 218 పేజీలు : 10+4 వెల : 6.50

'ఆదిత్య' రెండో దశ కక్ష్య పెంపు విజయవంతం

370 అధికరణం రద్దు కేసుపై సుప్రీం తీర్పు రిజర్వు

5లో



మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో మంత్రులు సబిత, మహమూద్ అలీ తదితరులు

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

### పాఠశాల విద్యాశాఖలో 54 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సబిత

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌లో గల మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులరినంపచారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వారికి భవిష్యత్‌ను ఇచ్చేది గురువు అని మంత్రి పేర్కొన్నారు. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర బాధ్యతలు నిర్వహిస్తున్నారని మంత్రి కొనియాడారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని,

≫2

# ఇండియా.. భారత్?




### జి-20 విందు ఆహ్వాన పత్రం రగిల్చిన రగడ

### 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అనడంపై విపక్షాల అభ్యంతరం

### దేశం పేరును కేంద్రం మార్చుతున్నదంటూ విమర్శలు

### పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు అందుకేనంటూ కొందరు నేతల ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ అధ్యక్షతన ఈనెల 9,10 తేదీల్లో జరిగే జి20 సదస్సు కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపించిన ఆహ్వాన పత్రికలు వివాదాన్ని రేపాయి. సహజంగానే ఆహ్వానపత్రంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని పొందుపరుస్తారు. అటువంటిది ఈసారి రాష్ట్రపతి ఆహ్వానపత్రంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అన్న పేరిట విందు ఆహ్వానాలు పంపించడంపై వివాదం రేకెత్తింది. రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలను సైతం ఖాతరుచేయడంలేదన్న దుమారం రేగింది. పేరును ఆంగ్లంలో కూడా భారత్ అనే ఉండేటట్లు మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకు ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కార్యాలయం ఇటీవల జి20 సదస్సు కోసం పంపిన విందు ఆహ్వానమేనని విపక్షాలు ఘోషిస్తున్నాయి. సహజంగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అనిఆహ్వానాలు వస్తుంటాయి. అయితే జి20 విందుకోసం ఇచ్చిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని వచ్చింది. జి20 సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులందరికీ ఇచ్చే ఆహ్వానాల్లో ఈ మార్పును గుర్తించిన విపక్షాలు మోడీ ప్రభుత్వం ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు యత్నిస్తోందని, రాజ్యాంగాన్ని ఎవ్వరూ మార్చలేరని ఇండియా పేరును మార్చేందుకు వీలులేదని ధ్వజమెత్తుతున్నారు. 28 ప్రతిపక్షాలు కలిసి ఇండియా బ్లాక్‌గా ఏర్పడిన సంగతి తెలిసిందే.అప్పటినుంచి ఎన్డీయేకు ఇండియా బ్లాక్ అంటేనే వణుకు పుడుతున్నదని కాంగ్రెస్‌నేతలు ఆరోపిస్తున్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలనుంచి పక్కదారి పట్టించేందుకు ఇలాంటి

≫2




### రాజ్యాంగంలో రెండు పేర్లున్నాయి!

#### సుప్రీం సైతం తిరస్కరించిన గత చరిత్ర

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ వేదికగా జరిగే ప్రతిష్టాత్మక జి20 సదస్సు కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన ఆహ్వానాలపై విపక్షాలు ఇపుడు వివాదాన్ని రేపుతున్నాయి. ఇండియాపేరును భారత్‌గా మారుస్తున్నారన్న అంశం తీవ్ర చర్చకు దారి తీసింది. సదస్సులో

≫2

#### మంత్రి గంగుల కుటుంబ సభ్యులకు

## ఇడి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్5:** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులకు చెందిన శ్వేత గ్రానైట్స్,శ్వేత ఏజెన్సీస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు నోటీసులు జారీ చేశారు. ఫెమా నిబంధనల కింద జరిమానా ఎందుకు విధిం చకూడదో చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. శ్వేతా గ్రానైట్స్,శ్వేత ఏజెన్సీస్ పేరిట గ్రానైట్ కంపెనీలను గంగుల సుధాకర్,గంగుల వెంకన్న నిర్వహిస్తున్నారు. గ్రానైట్స్‌ను చైనాకు ఎగుమతి చేసిన ఈ రెండు కంపెనీలు, ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈడీ అధికారులు తేల్చారు. ఈ మేరకు ఈడీ నోటీసులపై మంత్రి గంగుల కమలాకర్

≫2

## బండి సంజయ్‌కి హైకోర్టు షాక్

### రూ.50వేలు జరిమానా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్5:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ ఎంపీబండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టు రూ.50వేల జరిమానా విధించింది. కరీంనగర్ ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి గంగుల కమలాకర్ ఎన్నికల చెల్లదంటూ బండి సంజయ్ గతంలో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటీషన్‌పై ఇప్పటికే హైకోర్టు పలు మార్లు విచారణ చేపట్టింది. సెప్టెంబర్ 5వ తేదీన కూడా హైకోర్టులో విచారణ

≫2

# రాష్ట్రమంతా జోరువాన



### పలు జిల్లాల్లో స్తంభించిన జన జీవనం

### పిడుగుపాటుకు ముగ్గురు మృతి

### వేర్వేరు చోట్ల చెరువుల్లో ఇద్దరు మృతి

### వాగులో కొట్టుకుపోయిన నాలుగేళ్ల బాలుడు

### జలదిగ్బంధంలో లోతట్టు ప్రాంతాలు

### కాలనీలు, ఇళ్లల్లోకి చేరిన వరద నీరు

మంగళవారం భారీ వర్షాలకు నీటమునిగిన గుండ్లపోచంపల్లిలోని మైసమ్మగూడ ప్రాంతం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** వర్ష బీభత్సంతో తెలంగాణ వణుకుతోంది. రాష్ట్రంలో కురుస్తున్న భారీ నుండి అతి భారీ వర్షాలతో జన జీవనం స్తంభించింది. పలు జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పలు చోట్ల ఇళ్లలోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క కుండపోత వర్షాలు, వరదలు, పిడుగులతో పలువురు మృతి చెందారు. భూపాలపల్లి జిల్లాలో పిడుగు పాటుకు ముగ్గురు మృతి చెందగా వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే వనపర్తి జిల్లాలో వేర్వేరు చోట్ల చెరువుల్లో మునిగి మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. సంగారెడ్డి జిల్లాలో చెరువు అలుగు దాటుతున్న సమయంలో వరద ఉధృతికి ఒక యువకుడు, హైదరాబాద్ బాచుపల్లి కల్వర్టులో మరో బాలుడు కొట్టుకుపోయారు. ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్ తదితర జిల్లాల్లో మంగళవారం విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. కాగా రాష్ట్రంలోని భూపాపల్లి జిల్లా చిట్యాల మండలం కైలాపూర్‌లో వర్షాల్లో విషాదం నెలకొంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుండగా, పొలంలో

≫2



హైదరాబాద్‌లో జలమయమైన మూసాపేట బస్టాండ్ ప్రాంతం



మంగళవారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్

### 10 లక్షల మందితో 17న భారీ

## బహిరంగ సభ

### ఐదు గ్యారెంటీలు ప్రకటించనున్న సోనియా

### 16 నుంచి 3 రోజులు సిడబ్ల్యుసి భేటీ

### బిజెపి విధానాలతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** బిజెపి విధానాలతో దేశ ప్రజాస్వామిక వ్యవస్థ ప్రమాదంలో పడ్డదని వన్ నేషన్ వన్‌ఎలక్షన్ తో వన్ పార్టీ వన్ పర్సన్ అనే నియంతృత్వ పోకడలకు వ్యూహం రచిస్తున్నదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇందిరాభవన్‌లో టిపిసిసి విస్తృత అత్యవసర సమావేశం మంగళవారం టిపిసిసి అధ్యక్షుడు రెవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్‌ఠాక్రే, సిడబ్ల్యుసి సభ్యులు దామోదరరాజనర్సింహ, మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, మాజీ ఎల్‌పి నాయకుడు జానారెడ్డి, షబ్బీర్‌అలీ,టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, మహేష్‌కుమార్‌గౌడ్, ప్రచారకమిటిచైర్మన్ మధు యాష్కీగౌడ్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరీ, మన్సూర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ ఈనెల 16,17,18 తేదిల్లో జరుగబోయే సిడబ్ల్యుసి సమావేశాలు అత్యంత ప్రతిష్మాత్మకమైనవని వీటిని విజయవంతం చేయడానికి మనంతా తీవ్రంగా కృషిచేయాలని కోరారు. బుధవారం సాయంత్రం ఏఐసిసి కార్యదర్శి కెసి వెణుగోపాల్ వస్తారని ఆయన సిడబ్ల్యుసి సమావేశాల ఏర్పాటును పర్యవేక్షిస్తారని రేవంత్ తెలిపారు. సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభలో ఐదు గ్యారెంటీలను సోనియాగాంధీ ప్రకటిస్తారని రేవంత్ వివరించారు. బిజెపి దేశంలో ప్రజాస్వామ్యాన్ని ప్రమాదపు అంచులో నెట్టివేసిందని

≫2

## గుసగుసలు, గుసగుసలు..

### టిక్కెట్ల కేటాయింపు దశలోనూ కాంగ్రెస్‌లో తగ్గని విభేదాలు

### సమస్యగా మారుతున్న సామాజిక సమీకరణాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో లింగ, సామాజిక సమీకరణాల సమతుల్యత సాధించే ప్రక్రియ జఠిలంగా మారుతోన్నది. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ ముందు బిసిలు, మహిళలు, ఎస్సీలు శాసనసభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించాలని గట్టిగా వారి వాదనను వినిపించారని తెలుస్తుంది. తెలంగాణలో బిజెపి స్వయకృతాపరాధంతో బలహీన పడటంతో కాంగ్రెస్ వైపు ప్రభుత్వ వ్యతిరే ఓటరు చూడటం మొదలు పెట్టారు. అయతే సంస్థాగతంగా నెలకొన్న వైరుధ్యాలు టికెట్టు కేటాయింపు దశలోనే వీధికెక్కుతున్నాయి. కాంగ్రెస్ ఓటరును ఇది కొంత ఇబ్బంది పెట్టేదిగా మారింది. ఎల్ బి నగర్ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మాజీ ఎంపి మధుయాష్కి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో పోస్టర్‌లు అంటించడం ఫెక్సీలు కట్టడం కాంగ్రెస్ ఇపుడిపుడే దగ్గర అవుతున్న బిసి ఓటరు పునరాలోచన చేసేలా పరిభ్రమించింది. కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణంలో వెనుకబడిన తరగతులకు మహిళలకు అంతగా ప్రాధాన్యత ఇవ్వలేదని ఇక టెకట్ల విషయంలో ఇస్తారా అనే నిష్ఠూరాలు కాంగ్రెస్‌లో పెరుగుతున్న వేళ కేంద్ర ఎన్నికల కమిటీలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చోటు లభించింది. సిడబ్ల్యుసి సమావేశం హైదరాబాద్‌లో సెప్టెంబర్ 16నుంచి జరుగుతున్న సందర్భంగా గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన టిపిసిసి కార్యవర్గ సమావేశంలో హన్మంతరావు మాట్లాడుతూ ఉత్తమ్‌కు కేంద్ర ఎన్నికల కమిటీలో అవకాశం కల్పించారు మా వెనుకబడితన తరగతులకు లేదా అంతా మీ రెడ్ల కే ఇచ్చుకుంటారా?" అని నేరుగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌ను ప్రశ్నించారు. సందెట్లో సడేమీయాగా షబ్బీర్

≫7

## సుప్రీం కోర్టుకు గద్వాల ఎమ్మెల్యే 'బండ్ల'

### - హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘానికి గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి లేఖ రాశారు. తన ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈనెల 11న సుప్రీం కోర్టులో తన పిటిషన్ విచారణకు వస్తుందని తెలిపారు. విచారణ జరిగే వరకు తదుపరి చర్యలు నిలిపివేయాలని లేఖలో ఎన్నికల కమిషన్‌ను కోరారు.కాగా 2018లో జరిగిన ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు పత్రాలు సమర్పించారని అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డీకే అరుణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై సదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై అనర్హత వేటు వేసింది. ఈ యేడాది ఆగస్టు 24న హైకోర్టు తీర్పను వెల్లడించింది. మాజీ మంత్రి డీకే అరుణను గద్వాల ఎమ్మెల్యేగా హైకోర్టు ప్రకటించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

## ఒంటిపై పెట్రోలు పోసుకుని హోంగార్డు ఆత్మహత్యాయత్నం

7లో

# తెలంగాణకు రూ.1040 కోట్ల పెట్టుబడులు



దుబాయ్‌లో మంగళవారం పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

### రూ.700 కోట్లతో అగ్నిమాపక సామాగ్రి, వాహనాల తయారీ పెట్టనున్న నాఫ్కో

### రూ.215కోట్లతో విస్తరించనున్న డిపి వరల్డ్

### రూ.125కోట్ల ఫర్నిచర్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్న మలబార్‌గ్రూప్

### సిరిసిల్ల ఆక్వా క్లస్టర్‌లో పెట్టుబడులు పెడతామన్న లూలూ గ్రూప్

### దుబాయ్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** మంత్రి కె.తారకరామారావు దుబాయ్ పర్యటన విజయవంతంగా కొనసాగుతుంది. తొలి రోజు తన పర్యటనలో భాగంగా మంత్రి కెటిఆర్ అనేక వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధి బృందాలతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యాపార, వాణిజ్య అనుకూలతలను వివరిస్తూ ఇక్కడ ఉన్న పెట్టుబడుల స్నేహపూర్వక వాతావరణాన్ని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీ పెట్టుబడులను రప్పించి, యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపిన కెటిఆర్ ఈ దిశగా పెట్టుబడులను ఆకర్షించేందుకు టిఎస్ఐపాస్ వంటి అనేక కారన్యరకమాలను చేపట్టామన్నారు. మంత్రి కెటిఆర్‌తో జరిగిన సమావేశాల సందర్భంగా పలు సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో తమ పెట్టుబడులను పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడితో మంత్రి కెటిఆర్ తన పర్యటన ప్రారంభించారు. దుబాయిలో మంత్రి కె.తారకరామారావు పర్యటన విజయవంతంగా ప్రారంభమైంది. తన పర్యటనలో భాగంగా పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మరో భారీ పెట్టుబడి తెలంగాణాకు రానుంది. ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన యుఏఈ దిగ్గజ సంస్థ నాఫ్కో కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో రూ.700కోట్ల రూపాయల పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు మంత్రి కె.తారకరామారావుతో జరిగిన సమావేశంలో కంపెనీ సిఈఓ ఖాలిద్ అల్ ఖతీబ్ ప్రతినిధి బృందం సమావేశమైంది. తెలంగాణ రాష్ట్రంలో

≫7


కామారెడ్డిలో నీటమునిగిన పంటచేలు


తాలిపేరు నుండి నీటిని కిందికి వదులుతున్న దృశ్యం


భారీ వరదతో నిజాంసాగర్ గేట్లు తెరిచిన దృశ్యం


చెరువును తలపిస్తున్న హైదరాబాద్ మూసాపేట మెట్రో స్టేషన్ ప్రాంతం

# రాష్ట్రమంతా జోరువాన

≫ మిరప నారు నాటుతుండగా పిడుగు పడి మమత (32), సరిత (30) అనే ఇద్దరు మహిళలు మృతి చెందారు. అదేవిధంగా కాటారం మండలం దామెరకుంటలో రాజేశ్వరావు (46) అనే రైతు పొలం పనులు చేస్తుండగా పిడుగు పడటంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇక వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో విషాదం నెలకొంది. జిల్లాలోని పెద్దగూడెం శివారులోని వరద నీటితో కుండ నిండగా, అందులో పడి ఆరేళ్ల బాలుడు మృతి చెందాడు. అలాగే పెద్దగూడెం శివారు కొత్త చెర్వులో వరద నీరు ప్రవేశించడంతో అందులో చేపలు పట్టేందుకు వెళ్లిన శంకర్‌నాయక్ (40) నీటిలో మునిగి ప్రాణాలు వదిలారు. కాగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మంబాపూర్ వద్ద చెవురు అలుగు పారుతుండగా, ఆ వరద నీటిని దాటుతూ సుధాకర్ అనే యువకుడు కొట్టుకుపోయారు. దీంతో సుధాకర్ కోసం పోలీసులు, స్థానికులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా హైదరాబాద్ ప్రాంతంలోని బాచుపల్లి నుండి సాయినగర్ రోడ్డులో కల్వర్టు వద్ద ఒక బాలుడు కొట్టుకు పోయినట్లు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలుని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో పలు మండలాల్లో భారీగా వర్షం కురిసింది. హన్మకొండ, కాజీపేట్, వరంగల్ తదితర ప్రాంతాల్లో వర్షాలకు జన జీవనం స్తంభించింది. కుంభవృష్టితో మెదక్ జిల్లా చిన్నశంకరంపేట్ మండలం ధరిపల్లిలో చెరువుకట్టకు గండి పడింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బతుకమ్మ చెరువు వరద నీటితో నిండిపోయి గండి పడింది. అదేవిధంగా హైదరాబాద్‌లో కురిసిన ఎడతెరిపి లేని వర్షం కారణంగా అల్లాపూర్ డివిజన్ సబ్దార్‌నగర్‌లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలోని వస్తువలన్నీ తడిసి పోవడంతో వారి పరిస్థితి దయనీయంగా తయారైంది. ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి సికింద్రాబాద్ రెజిమెంటర్ బజార్‌లో ఒక పురాతన భవనం కుప్పకూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. నగరంలోని గుండ్లపోచంపల్లి మైసమ్మగూడ వద్ద భారీగా వరద నీరు చేరింది. ఇంజినీరింగ్ హాస్టల్ విద్యార్థులు ఉంటున్న అపార్టుమెంట్ల వద్ద వరద నీరు నిలిచిపోయింది. దాదాపు 15 అపార్ట్‌మెంట్లలో మొదటి అంతస్తుకు వరద నీరు చేరడంతో బయటకు వచ్చే పరిస్థితి లేక స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అపార్ట్‌మెంట్ల చుట్టూ నీరు చుట్టుముట్టడంతో హాస్టల్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వరద నీటి దిగ్బంధం నుండి విద్యార్థులను కాపాడేందుకు సహాయ సిబ్బంది రంగంలోకి దింది. విద్యార్థులను కాపాడేందుకు 2 జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. అయెధ్యనగర్‌లోని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరిడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. బౌరంపేట్ ల్యాండ్‌మార్క్ గేటెడ్ కమ్యూనిటీలో వరద నీరు చేరింది. అల్లాపూర్ డివిజన్ లక్ష్మీనగర్ పోచమ్మ ఆలయాన్ని వరద నీరు ముంచెత్తింది. బల్కంపేట్ వంతెన వద్ద భారీగా వరద నీరు నిలిచిపోవడంతో దాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. డిఆర్‌ఎఫ్ బృందాలు వరద బాధితులకు సహాయ కార్యక్రమాలను చేపట్టాయి. చాదర్‌ఘాట్ మూసీ పరీవాహక ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే పునరావాస కేంద్రాలు లేకుండా ఎక్కడి వెళ్లాలని బాధితులు నిలదీస్తుండటం విశేషం. కామారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో జుక్కల్-బస్వాపూర్ మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా రహదారి కొట్టుకుపోయి వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

**ఈ నెల 9వ వరకూ తెలంగాణ మొత్తం వర్షాలు**

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రెండు రోజులుగా బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో అల్పపీడనంగా మారింది. ఈ విషయాన్ని వాతావరణ కేంద్రం మంగళవారం మధ్యాహ్నం ప్రకటించింది. ఈ అల్పపీడనం పశ్చిమ దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా, దక్షిణ చత్తీస్‌ఘడ్ మీదుగా పయనిస్తోంది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 8వ తేదీ వరకూ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. సముద్రంలో కొనసాగుతున్న ఈ అల్పపీడనం ప్రభావంతో రానున్న నాలుగు రోజులు అంటే ఈ నెల 9వ తేదీ వరకూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. కొన్ని ప్రాంతాల్లో అంటే ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, నల్లగొండ, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

## వారం - వర్జ్యం

**6-9-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ

సప్తమి రా.07-34; కృత్తిక మ.02-17

వర్జ్యం లేదు

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. సామాన్య ధన లాభం పొందుతారు.

**వృషభం:** వృద్ధులను దర్శిస్తారు. శుభ కార్యాలకు అనుకూలం.

**మిథునం:** స్త్రీలకు సమస్యలు. వృథా ఖర్చులు ఉంటాయి. ఓర్పు అవసరం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కన్య:** కుటుంబ సమస్యలు అధికం. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**తుల:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక శ్రమ అధికం. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సంయమనం పాటించండి.

**ధనస్సు:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** వాహన యోగం. కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**కుంభం:** గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ధన ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 10 లక్షల మందితో 17న భారీ బహిరంగ సభ

≫ ఆయన విమర్శించారు. సెప్టెంబర్ 17 తేది సాయంత్రంనాలుగు గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో పదిలక్షల మంది ప్రజలతో భారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. పరేడ్ గ్రౌండ్ అనుమతికి సెప్టెంబర్ 2న డిఫెన్స్ వారికి లేఖ ఇచ్చామని కానీ పరేడ్ గ్రౌండ్ ఇవ్వకుండా బిఆర్‌ఎస్ బిజెపి అడ్డుపడుతుంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే కుట్రదారుగా మారడం దారుణం అని ఎస్పీజి భద్రత ఉన్నత నేతలు వచ్చినపుడు విజ్ఞతతో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి కానీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పరేడ్ గ్రౌండ్‌లో మేమే సమావేశం పెడుతామని చెబుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశం పరేడ్ గ్రౌండ్ నిరాకరణకు జరిగిన కుట్రను తిప్పికొడుతూ తీర్మాణం చేయాలని ఆయన కోరారు. ఇక రెండో ఐచ్ఛికతగా ఎల్‌బి స్టేడియం కోసం ప్రభుత్వంకు లేఖ రాశామని బిఆర్‌ఎస్ బిజెపి కుట్ర చేసి అనుమతి ఇవ్వకపోయినా సమావేశాలను ఆపేదిలేదని రేవంత్ స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ బయట కూడా సభను ఏర్పాటు చేసుకొవడానికి కూడా కార్యచరణ సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. సోనియాగాంధీ ఇచ్చిన ఐదు గ్యారెంటీలతో 18 నుంచి ప్రజలకు వివరించే కార్యక్రమం చేపడుతామని ఆయన తెలిపారు. 119 నియోజకవర్గాలల్లో ఐదు గ్యారెంటీలను తీసుకొని పర్యటిస్తామని ఆయన తెలిపారు.

**విజయవంత కోసం గత అనుభవాలతో సిడబ్ల్యుసి సమావేశం: రాజనర్సింహ**

డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న రోజుల్లో సిడబ్ల్యుసి సమావేశం ఇక్కడ జరిగిందని అదే అనుభవాలను ఉపయోగించుకోవాలని సిడబ్ల్యుసి మెంబర్ దామోదర రాజానర్సింహ అన్నారు. గత సెప్టెంబర్ 7న రాహూల్ గాంధీ జోడోయాత్ర ప్రారంభించారని ఆ రోజు 119 నియోజకవర్గాల్లో మండల కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో పాదయాత్ర నిర్వహించి ఉత్సవాలు జరుపాలని కోరారు. ప్రతినియోజకవర్గంకు ఒక కోఆర్డినేటర్ నియమించి సిడబ్ల్యుసి సమావేశం గురించి వారు ప్రజలకు వివరించాలని ఆయన కోరారు.

**17 రాత్రి నియోజకవర్గాల్లో అగ్రనేతల బస : ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే**

సిడబ్ల్యుసి సమావేశం అనంతరం 17న బహిరంగసభ జరిగిన వెంటనే కాంగ్రెస్ అగ్రనాయకత్వం నియోజకవర్గాలకు వెళ్ళి అక్కడే బసచేసి నిద్ర పోనున్నారు. మరుసటి రోజు నిద్రలేచి సభల్లో పాల్గొంటారు. దేశం మొత్తం ఇపుడు తెలంగాణ వైపు చూస్తున్నది ఐదు రాష్ట్రాల ఎన్నికలు ఉన్నప్పటికి మన దగ్గర సిడబ్ల్యుసి సమావేశం పెట్టడం మన అదృష్టం అని ఆయన అన్నారు. ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అహర్నిశలు కృషిచేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 865251
2nd Prize Rs.7000/- 22397
3rd Prize Rs.3500/-
04200 37178 38118 42110 49760
51389 75000 82115 93365 97814
4th Prize Rs.200/-
0011 2095 2832 5019 5254 6341 7604
8912 9510 9667
5th Prize Rs.100/-
2033 3402 4080 7041 7820 8153 8741
8803 9046 9359
6th Prize Rs.50/-
0155 1694 3414 5045 6878 8178 9698
0292 1753 3555 5212 6976 8525 9712
0366 1984 3610 5288 7002 8690 9737
0378 2142 3613 5747 7017 8716 9740
0412 2159 3633 5802 7292 8725 9770
0684 2282 3905 5810 7428 8938 9772
0913 2480 3927 6028 7438 9007 9803
0941 2615 4038 6030 7548 9132 9915
1073 2819 4063 6075 7636 9277 9938
1094 2861 4431 6286 7793 9337 9990
1346 2908 4648 6538 7883 9377
1447 3060 4684 6600 8056 9425
1496 3107 4876 6694 8119 9518
1530 3206 4949 6725 8128 9581
1575 3397 4986 6805 8133 9676

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 393476
2nd Prize Rs.7000/- 51947
3rd Prize Rs.3500/-
00542 04451 20306 20444 28237
33856 34211 49614 50953 78770
4th Prize Rs.200/-
2788 2844 2892 3499 5705 5842 6216
8473 8741 9719
5th Prize Rs.100/-
0343 2451 5141 6316 6601 6939 8757
9679 9854 9856
6th Prize Rs.50/-
0040 2164 3914 4957 6426 7706 8781
0464 2234 3938 5039 6509 7723 8839
0486 2345 3956 5169 6736 7770 8871
0646 2443 4037 5259 6846 7776 9071
0878 2656 4097 5360 6953 7902 9135
0961 2856 4205 5418 7055 7930 9232
1077 2869 4301 5585 7149 8094 9377
1256 2912 4458 5772 7224 8127 9427
1363 2946 4459 5780 7228 8352 9527
1464 3246 4498 5902 7455 8429 9689
1650 3311 4535 5973 7486 8474
1757 3575 4646 6213 7661 8494
1790 3639 4737 6224 7662 8575
2004 3696 4760 6233 7690 8679
2095 3846 4877 6292 7695 8735

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 492790
2nd Prize Rs.7000/- 08336
3rd Prize Rs.3500/-
25959 29386 36534 41213 50979
59433 61752 86215 91190 97678
4th Prize Rs.200/-
0595 3738 4533 4834 7190 7298 7320
7517 7963 9787
5th Prize Rs.100/-
0860 3317 3890 4980 5021 5048 6566
7874 7916 9875
6th Prize Rs.50/-
0108 1670 3091 4777 6470 7492 8922
0138 1811 3155 4809 6481 7524 9198
0344 1879 3169 4842 6517 7618 9255
0354 1888 3217 4859 6573 7684 9294
0531 1897 3272 4863 6585 7786 9334
0629 1949 3273 5163 6647 7947 9438
0683 2209 3320 5716 6767 8042 9549
0696 2383 3425 5913 6806 8097 9652
1143 2405 3460 5933 6815 8246 9814
1262 2447 3572 5958 7051 8287 9932
1287 2634 3586 5976 7116 8304
1365 2798 4098 6276 7139 8324
1459 3017 4163 6281 7140 8507
1552 3037 4317 6298 7429 8772
1569 3090 4637 6300 7458 8840

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 286538
2nd Prize Rs.7000/- 17911
3rd Prize Rs.3500/-
07315 14696 16227 31074 52338
54422 56850 68313 70713 87710
4th Prize Rs.200/-
0782 0804 1670 2461 2473 2993 3892
6091 6733 7747
5th Prize Rs.100/-
0115 1281 1825 3875 4976 8049 8688
9162 9490 9954
6th Prize Rs.50/-
0048 1455 2535 4345 5335 6459 8876
0171 1531 2563 4421 5414 6795 9179
0282 1539 2734 4452 5541 6982 9282
0530 1730 2749 4621 5612 7057 9348
0588 1849 2836 4677 5648 7076 9427
0633 1986 2890 4715 5763 7180 9524
0741 2069 3474 4722 5862 7504 9534
0780 2109 3612 4833 5955 7508 9659
0809 2116 3729 4873 5973 7848 9726
0844 2127 3765 4921 6044 7883 9876
1026 2333 3780 4969 6105 8064
1178 2354 3831 5020 6109 8104
1232 2395 4035 5034 6110 8682
1378 2427 4224 5215 6131 8699
1412 2431 4248 5250 6183 8769

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 165900
2nd Prize Rs.7000/- 79460
3rd Prize Rs.3500/-
07486 09312 22999 31368 33713
41536 43066 48826 58342 90161
4th Prize Rs.200/-
2267 3359 4350 4641 4785 5068 5626
7295 9506 9589
5th Prize Rs.100/-
0244 1225 2103 2570 7461 7547 8981
9608 9718 9816
6th Prize Rs.50/-
0002 1140 2300 3273 5358 7820 9002
0181 1198 2467 3457 5499 7940 9021
0219 1297 2638 3526 5691 8050 9028
0295 1312 2727 3583 5764 8179 9380
0341 1352 2741 3695 5831 8272 9562
0359 1579 2798 3704 6011 8300 9572
0412 1592 2805 3871 6100 8308 9645
0456 1804 2827 3993 6140 8643 9699
0528 1831 2914 3994 6390 8687 9761
0546 1853 3013 4068 6776 8739 9785
0644 1914 3045 4190 6811 8770
0671 1961 3064 4407 6934 8835
0711 2119 3094 4416 7007 8895
0735 2145 3103 4979 7038 8897
0774 2235 3258 5143 7371 8962

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 831184
2nd Prize Rs.7000/- 49705
3rd Prize Rs.3500/-
01163 04461 16436 20793 48781
51728 61002 61426 80241 88316
4th Prize Rs.200/-
0428 0880 2001 2127 5461 7914 8565
8656 8824 9513
5th Prize Rs.100/-
0774 2596 2714 3012 3699 3845 4064
6224 6268 7729
6th Prize Rs.50/-
0013 0831 2730 3833 5579 7137 8671
0032 1277 2774 3937 5749 7171 8695
0077 1380 2778 3981 5759 7184 9095
0301 1563 2825 4012 5929 7187 9379
0336 1639 2953 4041 6070 7213 9386
0435 1788 2957 4192 6079 7256 9478
0460 1875 3027 4364 6080 7539 9503
0487 1926 3053 4455 6103 7696 9569
0583 1975 3097 4830 6104 7733 9766
0593 2170 3289 5043 6200 8197 9880
0596 2172 3303 5145 6497 8271
0615 2215 3368 5289 6552 8543
0722 2471 3543 5302 6623 8554
0723 2506 3606 5441 6980 8572
0784 2547 3670 5444 7102 8626

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 479328
2nd Prize Rs.7000/- 56109
3rd Prize Rs.3500/-
01636 05108 06609 09103 09205
12681 18567 19989 85691 90872
4th Prize Rs.200/-
1388 1552 1830 3046 4455 6523 8662
8704 9188 9846
5th Prize Rs.100/-
0454 1125 1403 5435 5804 5960 7463
7514 8641 8718
6th Prize Rs.50/-
0111 1808 3330 4620 6081 7841 9092
0177 1899 3376 4667 6198 7917 9117
0325 1995 3418 4704 6276 7953 9125
0423 2225 3461 5109 6456 8003 9199
0633 2300 3479 5410 6532 8405 9346
0763 2610 3661 5488 6615 8499 9403
0782 2625 3719 5610 6868 8605 9409
0828 2630 3908 5640 6892 8611 9810
1280 2727 3921 5733 7102 8721 9827
1297 2762 3925 5734 7257 8729 9908
1647 2783 4154 5876 7555 8876
1743 2824 4235 5884 7673 8944
1752 3043 4445 5890 7755 8955
1763 3119 4569 5930 7818 8969
1798 3242 4610 5987 7821 8972

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 697514
2nd Prize Rs.7000/- 56129
3rd Prize Rs.3500/-
03134 19626 25510 25868 33172
38256 40308 50078 59332 78677
4th Prize Rs.200/-
1401 2535 3219 3528 3629 4496 5235
7302 8102 8813
5th Prize Rs.100/-
0744 2122 2583 2657 4125 4677 5712
7877 9178 9282
6th Prize Rs.50/-
0135 1254 3111 4138 6115 7799 8942
0175 1405 3188 4248 6119 7822 9172
0218 1506 3264 4283 6313 7910 9398
0292 1558 3278 4382 6396 8249 9632
0338 1622 3295 4572 6466 8312 9775
0430 1671 3304 4684 6516 8325 9787
0592 1803 3347 4688 6594 8341 9857
0612 1874 3407 4761 6969 8368 9866
0652 2046 3502 4889 7015 8511 9868
0863 2408 3620 4982 7094 8564 9892
0867 2463 3633 5287 7225 8742
0978 2532 3728 5469 7481 8746
1145 2542 3750 5488 7568 8770
1207 2546 3810 5828 7650 8773
1224 2789 3850 6045 7657 8798

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 756930
2nd Prize Rs.7000/- 38124
3rd Prize Rs.3500/-
05644 21883 24912 40244 44548
56555 60644 76216 81460 90162
4th Prize Rs.200/-
0030 2338 3926 5468 5984 6696 7379
8999 9753 9927
5th Prize Rs.100/-
0539 0848 1829 3557 4030 4888 6548
8904 9486 9496
6th Prize Rs.50/-
0020 1708 3215 5244 6732 8160 9426
0129 1869 3440 5421 6735 8177 9516
0196 1945 3610 5799 6743 8251 9582
0305 2239 3769 5826 6932 8335 9649
0320 2392 3773 5903 6978 8418 9697
0499 2416 4268 5944 7016 8547 9732
0651 2613 4279 6038 7269 8679 9806
0834 2637 4431 6043 7449 8888 9869
0838 2647 4455 6049 7497 8928 9892
0959 2671 4617 6142 7525 8993 9899
1229 2821 4715 6338 7705 9041
1279 2845 4783 6359 7876 9134
1293 2882 4810 6406 7974 9215
1476 2939 4820 6429 7995 9312
1612 3072 4905 6477 8038 9325

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 762215
2nd Prize Rs.7000/- 46612
3rd Prize Rs.3500/-
00345 18706 46078 57454 65762
76215 79653 85467 88777 96072
4th Prize Rs.200/-
1735 4166 4315 8013 8347 8490 8588
8827 9760 9874
5th Prize Rs.100/-
0026 0819 1235 2412 2701 4227 7058
7471 8389 9213
6th Prize Rs.50/-
0087 2484 3574 5302 6696 7970 9307
0263 2527 3846 5383 6724 8049 9381
0779 2598 3858 5396 6798 8116 9384
0880 2613 3862 5428 6843 8164 9436
1280 2733 3872 5487 6858 8307 9489
1645 2900 4209 5626 6863 8314 9504
1685 2992 4282 5646 6880 8352 9533
1781 3105 4325 5681 6947 8471 9657
1817 3155 4446 5689 6977 8568 9845
2069 3192 4463 5766 7119 8870 9927
2117 3216 4667 5783 7125 8915
2231 3235 4708 6022 7161 8922
2265 3424 4816 6362 7280 9022
2276 3494 4904 6380 7546 9215
2369 3562 5174 6489 7691 9235

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 532645
2nd Prize Rs.7000/- 65222
3rd Prize Rs.3500/-
19116 21217 32304 43535 54443
65850 65962 76745 87668 98308
4th Prize Rs.200/-
0168 0843 1455 4231 5007 5053 5203
5555 7710 8444
5th Prize Rs.100/-
2053 2958 3234 4619 7187 7834 7938
8963 9655 9886
6th Prize Rs.50/-
0010 1440 3243 4517 6237 7462 8998
0049 1445 3475 4563 6470 7549 9057
0083 1542 3564 4584 6525 7794 9083
0153 1703 3600 4789 6737 7802 9155
0388 1729 3610 4820 6799 7861 9188
0552 1875 3670 4869 6813 7943 9490
0688 1879 3737 4948 6912 8002 9634
0875 1983 3833 5080 6929 8124 9709
0932 2152 3902 5234 6944 8223 9769
1029 2310 3954 5940 7025 8342 9979
1104 2331 3960 6034 7152 8430
1139 2459 4096 6085 7159 8445
1222 2682 4194 6093 7301 8601
1378 3094 4379 6106 7366 8778
1380 3216 4458 6186 7379 8997

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 929127
2nd Prize Rs.7000/- 86915
3rd Prize Rs.3500/-
18465 29576 31363 31742 42507
53450 64528 75331 86104 97304
4th Prize Rs.200/-
0244 0401 0677 0947 0988 1664 3112
4139 8259 9907
5th Prize Rs.100/-
1004 1474 1838 2066 2307 2535 6207
9156 9620 9992
6th Prize Rs.50/-
0133 1530 2686 4552 6058 8009 9020
0324 1656 2819 4577 6171 8129 9175
0352 1800 2837 4603 6229 8261 9179
0390 2143 2904 4690 6235 8276 9182
0416 2166 3016 4782 6496 8324 9347
0623 2219 3155 4912 6591 8363 9362
0816 2227 3255 4928 7020 8503 9631
0974 2299 3393 4933 7082 8532 9669
0980 2312 3550 5152 7562 8794 9904
1000 2549 3755 5421 7631 8873 9945
1062 2575 3773 5497 7741 8909
1399 2598 4254 5594 7757 8913
1443 2618 4306 5838 7836 8936
1445 2625 4405 5922 7916 8962
1464 2661 4546 5958 7982 8994

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

≫ మానవ వనరుల ద్వారానే బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు తెలంగాణలో విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల సంక్షేమం అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. పాఠశాల విద్యలో మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఇంటర్ విద్య కమిషనరేట్ పరిధిలో నలుగురు ప్రిన్సిపల్స్‌కు అలాగే మరో 7 మంది జూనియర్ లెక్చరర్స్‌కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. ఇక కళాశాల విద్య స్థాయిలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో 10 మందికి, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ముగ్గురికి, కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 8 మందికి, తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఇద్దరికి, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇద్దరికి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ముగ్గురికి, లైబ్రరియన్స్‌లో ఒకరికి, పీడీల్లో ఒకరికి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను పొందారు. యూనివర్సిటీల వారీగా చూసుకుంటే ఉస్మానియా యూనివర్సిటీలో నలుగురికి, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో ఒకరికి, కాకతీయ యూనివర్సిటీలో ఒకరికి, శాతవాహన యూనివర్సిటీలో ఒకరికి, తెలంగాణ యూనివర్సిటీలో ఒకరు, పాలమూరు వర్సిటీలో ఒకరు, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఒకరు, డాక్టర్ బీఆర్ అంబేద్కరన వర్సిటీలో ఒకరు, శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీకల్చర్ యూనివర్సిటీలో ఒకరు, జేఎన్‌ఏఎఫ్‌ఏయూలో ఒకరు, జేఎన్‌టీయూలో ముగ్గురు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో నలుగురికి, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఒకరు, పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో ఇద్దరు, నల్సార్ వర్సిటీలో ఒకరు, నిమ్స్‌లో ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్టు విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఇండియా.. భారత్?

≫ ఎత్తుగడలు వేస్తోందని కాంగ్రెస్‌నాయకులు జైరామ్‌రమేష్ పేర్కొన్నారు. అయితేకేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ జి20 విందు ఆహ్వానాన్ని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేస్తూ విదేశాంగశాఖ ఆధ్వర్యంలో పంపించిన ఆహ్వానాన్ని సమర్థించారు. భారత్ అని ఆహ్వానాలు వచ్చిన వార్తలు నిజమేనని రాష్ట్రపతిభవన్ జి20 ఆహ్వానం పంపించిందని, ఈనెల 9వ తేదీ ఇచ్చే విందు కోసం పంపించిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉందని, ఆమె హోదా భారత్ అధ్యక్షురాలనే కదా అని సమర్థించారు. దీనిపై కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ఇకపై ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే మనం గుర్తుంచుకోవాలని ఛలోక్తివిసిరారు. చరిత్రను వక్రీకరిస్తోందని, ప్రధానిమోడీ దేశాన్ని విభజించి పాలించే కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 9,10 తేదీల్లో భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా దేశాధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సైతం వస్తున్నట్లు ఖరారుచేసారు. అధికారపక్షం తరపున ఇప్పటికే భారత ప్రజాతంత్ర కూటమి (ఎన్డీయే) కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీనికితోడు ఒక్కసారిగా 28 విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఇండియన్‌నేషనల్‌డెమొక్రాటిక్ ఇంక్లూజివ్ అలయన్స్(ఇండియా)గా ఏర్పడినప్పటినుంచి అధికార బిజెపినుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. దీనిపై సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలుచేసారు. అప్పటినుంచి ఇండియా పేరును భారత్‌గా మార్చాలన్న డిమాండ్ కూడా వచ్చింది. సహజంగా ఆంగ్లంలో వచ్చే ఆహ్వానాల్లో ఇండియా అనే వస్తుంది. ఇకపై ఆపేరునుసైతం భారత్ అనే చదువుకోవాల్సి వస్తుంది. రిపబ్లిక్ ఆఫ్ ఇండియా పేరును కూడా ఇకపై గణతంత్ర భారత్‌గా చదువుకోవాల్సి ఉంటుంది. ఈనెల 17నుంచి ఐదురోజులపాటు జరిగే ప్రత్యేక సమావేశాల్లోనే ఈ పేరు మార్పు అంశం కూడా ప్రతిపాదిస్తారన్న అంచనాలున్నాయి. అదే జరిగితే ఇకపై ఇండియాకు బదులుగా భారత్ అన్న పదం వాడుకలోకి వస్తుంది.

**ఒకే దేశం రెండుపేర్లు?**

ప్రపంచంలో ఎన్ని దేశాలకు రెండుపేర్లు ఉన్నాయి. రాజ్యాంగపరంగా పొందుపరిచింది ఒకపేరు మరోపేరు ఇంగ్లీషులో తర్జుమా చేసింది మాత్రమేనని ఎవరైతే రాజ్యాంగంలో ఉన్న పదాన్ని ఉచ్ఛరించేందుకు కష్టంగా ఉంటుందో వారికోసమే ఇండియా అని వచ్చిందని, ఆంగ్లం, లేదా ఇతర ఏ యూరోపియన్‌భాషల్లో మాట్లాడేటపుడు తూర్పుదేశాల పేర్లు పలకడం ఇప్పటికీ కష్టంగానే ఉంటుందని, గతంలో ఎవరికి అనుకూలంగా వారు పేర్లు మార్చుకున్నారని, మనం వాటిని గుడ్డిగా అంగీకరించామని కాంగ్రెస్ విమర్శించింది. ఇపుడు భారత్, ఇండియారెండుపేర్లతో నడుస్తోందని భారత్‌పై దండెత్తినవారు సింధునదిమీదుగా వచ్చినవారు సహజంగానే సింధు ప్రాంతాన్ని హిందుగా పిలిచారని, రానురాను ఇండస్‌గా మారిందని, చివరకు శతాబ్దాలుగా ఇప్పటికీ ఇండియాగా స్థిరపడిపోయిందనికాంగ్రెస్ విశ్లేషించింది.

# రాజ్యాంగంలో రెండు పేర్లున్నాయి!

≫ పాల్గొనే అతిథులు, ఇతరప్రముఖులకు ద్రౌపది ముర్ము ఏర్పాటుచేసే ప్రత్యేక విందు ఆహ్వానం కేంద్ర బిందువుగా మారింది. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడంపై రాజకీయ పార్టీలు, నాయకులు మిశ్రమంగా స్పందిస్తున్నారు. రాజ్యాంగంలో ఏపేరు అధికారికంగా ఉందన్న వాదనలు తేలుతున్నాయి. ఇండియా, ఇది భారత్; రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగంలోని ఒకటవ అధికరణం స్పష్టంగా చెపుతోంది. దీనిప్రకారం మనదేశంపేరు ఇండియా లేదా భారత్ రెండింటిలో ఏదైనా పిలుచుకోవచ్చు. అనధికారికంగా ఏపేరునయినా వాడుకోవచ్చు. రాష్ట్రపతి ఇచ్చిన ఆహ్వాన లేఖలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడంతో ఇండియా పేరును భారత్‌గా మారుస్తారా అనేప్రశ్నలు వస్తున్నాయి. గతంలో భారత్‌గా పేరుమార్చాలన్న పిటిషన్లు దాఖలయినా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. భారత్‌గాపేరు మార్చాలని కోరుతు మహారాష్ట్రలోని రనిరంజన్ భత్వాల్ సుప్రీంకోర్టులో పలుసార్లు పిటిషన్ దాఖలుచేసారు. దీనిపై సుప్రీంకోర్టు అభ్యంతరం తెలిపింది. అదే సమయంలో కేంద్రం అభిప్రాయం కూడా కోరింది. ఇండియాకు బదులు భారత్ అని పిలవాల్సిన అవసరం లేదని తెలిపింది. రాజ్యాంగంలోని ఒకటవ అధికరణంలో మార్పులుచేయాల్సిన పరిస్థితులులేవని వివరించింది. రాజ్యాంగ రూపకల్పన దశలోనే ఈపేరుపై విస్తృత చర్చజరిగిందని, అందుకు అనుగుణంగానే ఒకటవ అధికరణంలోని నిబంధనలు ఏకగ్రీవ ఆమోదంపొందాయని కేంద్రం తెలిపింది. దీనితో ఇండియా లేదా భారత్ రెండింటిలో తమకు నచ్చిన పేరు పిలుచుకోవచ్చని 2016 మార్చి 11నాటి విచారణసందర్భంగా జస్టిస్ టిఎస్‌ఠాకూర్, జస్టిస్‌యుయులలిత్‌ల ధర్మాసనం తీర్పుచెప్పింది. ఆతర్వాత 2020 జూన్‌లోను ఒక రిట్‌పిటిషన్ వచ్చింది. ఇండియా అనేపదవ వలసవాదులు ఇచ్చిందని, అది బానిసత్వానికి చిహ్నంగా ఉందని పిటిషనర్ వాదించారు. అందుకే ఒకటో అధికరణంసవరించేలా కేంద్రాన్ని ఆదేశించాలనికోరారు. సుప్రీం రిట్‌ను కూడా తోసిపుచ్చింది. రెండుపేర్లు ఉన్నాయనిచీఫ్‌జస్టిస్ ఎస్‌ఎ బాబ్డే చెపుతూ ఇదే పిటిషన్‌ను అభ్యర్థనగా కేంద్రానికి పంపించుకోవచ్చని సూచించారు. ఒకవేళ ఇండియాకు బదులు భారత్‌గా మార్చాలని కేంద్రం నిర్ణఇస్తే రాజ్యాంగ సవరణ చేయాలి. సవరణలకు బిల్లుపెట్టాలి. సాధారణ మెజార్టీకంటే ప్రత్యేక మెజార్టీ అవసరం మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. ఈక్రమంలోనే భారత్‌గా మార్చేందుకు సంబంధించిన బిల్లును ఈనెల మూడోవారంలో జరిగే పార్లమెంటుప్రత్యేకసమావేశాల్లో ప్రతిపాదిస్తారన్న అంచనాలుపెరిగిపోయాయి.

## నేడు పాలమూరు ప్రాజెక్టుపై సిఎం కెసిఆర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్5:** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులపై ఈనెల బుధవారం మధ్యాహ్నం సిఎం కెసిఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇంజనీర్లతో సిఎం కెసిఆర్ సమావేశం కానున్నారు. ఈ మేరకు సిఎం వారికి ఆహ్వానం పంపించారు. ఇటీవలే ప్రాజెక్టులో మొదటి పంప్ డ్రైరన్ విజయవంతమైన విషయం తెలిసిందే. త్వరలోనే ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ప్రభుత్వం సిద్ధం అవుతోంది.

## ఇడి నోటీసులు

≫ స్పందించారు. తనకు ఎలాంటి నోటీసులు అందలేదని చెప్పారు. మీడియా వాళ్లు చెబితేనే తనకు తెలిసిందన్నారు. 2008 నుంచి ఈడీ నోటీసులు వస్తూనే ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. 3 దశాబ్దాలుగా శ్వేతా గ్రానైట్స్ ఎప్పుడూ తప్పు చేయలేదని... గిట్టని వాళ్లు తమపై ఎన్నో ఫిర్యాదులు చేశారని పేర్కొన్నారు. ఈడీ నోటీసులు ఇస్తే పత్రాలు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. తాము బ్యాంకు లావాదేవీలు చేశామని, హవాలా చేయలేదని స్పష్టం చేశారు.

## సంజయ్‌కి హైకోర్టు షాక్

≫ జరిగింది. అయితే, విచారణ సందర్భంగా ఎగ్జామినేషన్‌కు బండి సంజయ్ హాజరుకాకపోవడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే చాలాసార్లు క్రాస్ ఎగ్జామినేషన్‌కు సంజయ్ తరపు న్యాయవాది గడవు కోరగా... ప్రస్తుతం అమెరికాలో ఉన్నందున మరోసారి గడువు ఇవ్వాలని కోరారు. ఎన్నికల పిటిషన్లు ఆరు నెలల్లో తేల్చాల్సి ఉన్నందున విచారణ ముగిస్తామని హైకోర్టు హెచ్చరించింది. సెప్టెంబర్ 12వ తేదీన బండి సంజయ్ హైకోర్టులో హాజరవుతారని ఆయన తరపు న్యాయవాది అభ్యర్థించారు. న్యాయవాది అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరుకావాలంటే సైనిక సంక్షేమ నిధికి రూ.50వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.

# నడిగడ్డలో త్రిముఖ పోటీ తప్పదా?

- గద్వాలలో జోరందుకున్న పరోక్ష ప్రచారాలు
- అధికార పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జడ్పీ చైర్‌పర్సన్
- ఈసారి గెలుపు నాదే అంటున్న గద్వాల జేజమ్మ
- మళ్లీ అధికారపార్టీకే పట్టం అంటున్న 'బండ్ల'
- చక్రం తిప్పుతామంటున్న సరిత

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** పోరుపాలకు, రాజకీయాలకు కేరాఫ్‌గా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని నడిగడ్డ ప్రాంతం నిలుస్తుంది. నడిగడ్డ రాజకీయాలపై రాష్ట్రవ్యాప్తంగా గతంలో కూడా చర్చకు దారితీసిన సంఘటనలెన్నో ఉన్నాయి. ఇప్పటివరకు రెండు పార్టీ మధ్యే పోటీ ఉండనున్న క్రమంలో జోగులాంబ గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అధికార బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో గద్వాల రాజకీయం మరో మలుపు తిరిగింది. కాంగ్రెస్ నుంచి ఆమెకు ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తారని ముమ్మర ప్రచారం సాగుతున్నది. ఈక్రమంలో ఈ ఎన్నికలు చాలా ఆసక్తిగా రసవత్తరంగా ఉండనున్నది పోటీ అధికార బీఆర్‌ఎస్‌తోపాటు బీజేపీ,. కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటి ఉండనున్నది.

**వేడెక్కిన రాజకీయం..**

గద్వాల నియోజకవర్గంలో పట్టుకోసం అధికారి బీఆర్‌ఎస్ పార్టీ ఓ వైపు ప్రణాళికలు రూపొందిస్తుండగా, మరో వైపు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ గట్టి ప్రయ త్నాలు చేస్తు న్నారు. అయితే అధికార బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన జెడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుప తయ్య ఇటీవలే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకో వడంతో గద్వాల రాజకీయాలు మరో మలుపుతిరిగాయి. అయితే బీఆర్‌ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి మరోసారి టికెట్ ఇవ్వడంతో బీజేపీ నుంచి డీకే అరుణ పోటీలో ఉండనున్నట్లు గట్టి ప్రచారం సాగుతున్నది. బీజేపీ నుంచి డీకే అరుణకు, లేదా ఆమె కూతురు స్నిగ్ధకు టికెట్ ఇస్తారని ప్రచారం జోరుగా సాగుతున్నది. జెడ్పీ చైర్‌పర్సన్ సరిత టికెట్ ఆశించి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరడంతో ఆమెకు ఖచ్చితంగా టికెట్ వస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడు పార్టీల మధ్యే పోటీ బలంగా ఉండనున్నది.

## ఎలక్షన్ సీన్

గద్వాల సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మొదటి నుంచి పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా పాల్గొంటూ ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చాలా అమలు చేస్తున్నది. అయితే మొదటి నుంచి కూడా జెడ్పీ చైర్‌పర్సన్ సరితా అధికార పార్టీ కార్యక్రమాలకు కాస్త దూరంగా ఉండడంతో పార్టీలో విభేదాలు ఉన్నట్లు చర్చలు సాగాయి. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆమె చేరడంతో పార్టీకి ఒక్కసారిగా మైలేజీ పెరిగిందని చెప్పవచ్చు. గతంలో బీఎస్పీ నుంచి



డికె అరుణ



బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ఎమ్మెల్యేగా పోటీ చేసిన నడిహక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బొంగల్ల రంజిత్ కుమార్ సైతం కాంగ్రెస్ పార్టీ టికెట్ కావాలంటూ అధిష్టానానికి దరఖాస్తు సమర్పించారు. ఇదిలా ఉండగా హైకోర్టు ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ప్రకటిస్తూ రెండో స్థానంలో నిలిచిన డీకే అరుణ ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

డీకే అరుణ కాంగ్రెస్ పార్టీని వీడడంతో పార్టీకి పెద్దదిక్కు లేకుండా పోయిందని పార్టీ శ్రేణులు భావిస్తున్న నేపథ్యంలో పార్టీ టికెట్‌ను ఆశిస్తూ సరిత కాంగ్రెస్‌లో చేరడంతో అప్పటికే సీనియర్లుగా ఉన్న కొందరిలో అసమ్మతి ఉన్నప్పటికీ ఆమె బీసీ నేత కావడం కలిసొస్తుందని స్థానికులు భావిస్తున్నారు. అధికార పార్టీకే మళ్లీ పట్టం కడుతారా..జేజమ్మకు జేజేలు పలుకుతారో, సరితకు అవకాశం ఇస్తారా అనేది తెలియాలంటే ఓటరు తీర్పు కోసం వేచిచూడాల్సిందే..

## ఇండియా కూటమి పేరు చెబితే బిజెపికి వణుకు పుడుతోంది

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ఇండియా కూటమి పేరు వినగానే కేంద్రంలోని బీజేపీకి వణుకు పుడుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. ఇండియా పేరును భారత్‌గా మార్చాలని, అంత అవసరం ఏమొచ్చిందని, ఎప్పటి నుంచో ఇండియా అని చెప్పుకుంటున్నామని ఎందుకు అర్జంట్‌గా ఇండియాను భారత్ అని మార్చాల్సిన అవసరం ఏముందని కేంద్రంలోని బీజేపీని నారాయణ నిలదీశారు. ఇండియా కూటమి ప్రత్యామ్నాయంగా ఏర్పడిన తరువాత ఒక్కసారిగా బీజేపీకి ఒళ్లు జలదరించిందని అందుకే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహిస్తున్నారని, ఇండియా అనే మాటను కనిపించకుండా ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇండియాను భారత్ పేరుమార్చేందుకు రాజ్యాంగ సవరణకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇండియాను చూసి ప్రత్యేక సమావేశాన్ని చూసి భయపడుతుందంటేనే బీజేపీ ఓడిపోయిందని.. ఇక ఆ పార్టీకి కౌంట్‌డౌన్ మొదలైందని నారాయణ విమర్శించారు. బీజేపీ ఎన్ని ఎన్నికల జిమ్మిక్కులకు పాల్పడినా ఇండియా కూటమి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జి-20 సమావేశాల గుర్తును కూడా పుష్పం గుర్తు పెట్టారని నారాయణ మండిపడ్డారు. బీజేపీ సంస్కృతి, బిగ్‌బాస్ సంస్కృతి ఒకటేనా అని నారాయణ ప్రశ్నించారు. బిగ్‌బాస్ అసాంఘిక చర్యల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేసుకుంటున్నారని, ఇది చెడు మార్గాలకు దారితీస్తుందని.. తద్వారా యువతకు ఆదర్శవంతమైన దారి కనిపించబోదన్నారు. బిగ్‌బాస్ కేసు అంశంలో అలహాబాద్ కోర్టు తీర్పు ఆధారంగా ఎవ్వరూ బిగ్‌బాస్‌పైన కేసు నమోదు చేయడం లేదని నారాయణ గుర్తు చేశారు. బిగ్‌బాస్ కేసు సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి, బిగ్‌బాస్‌ను నిషేధించి సమాజాన్ని యువకులను కాపాడాలని, నైతిక విలువలను పెంచాలని సుప్రీంకోర్టును నారాయణ కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపఎన్నికల పోలింగ్

### ఆరు రాష్ట్రాల్లోని ఏడు స్థానాల్లో ఉపఎన్నికలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలనుంచేప్రారంభం అయిన పోలింగ్‌కు వర్షం కారణంగా కొన్ని చోట్ల ఓటర్లు రావడం తక్కువగా ఉంది. త్రిపురలోని ధన్‌పూర్, బాక్సా నగర్ నియోజకవర్గాల్లో మాత్రం 81.34శాతం, 85.52 శాతం నమోదయింది. కేరళలోని పూతుపల్లి నియోజకవర్గానికి మాత్రం మొత్తం 50శాతం మంది మాత్రమే ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించు కున్నట్లు తేలింది. ఉత్తరప్రదేశ్ లోని ఘోసి అసెంబ్లీ స్థానంలో మధ్యాహ్నం 3గంటల సమ యానికి 43శాతంగా ఉంది. పశ్చిమబెంగాల్‌లోని ధుప్‌గురి నియోజకవర్గంలో 59శాతం నమోదయింది జార్ఖండ్‌లోని ధుమ్రి, నియోజకవర్గంలోకూడా పోలింగ్ మందకొడిగా సాగినట్లు తెలుస్తోంది. ఐదు నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మృతి చెందడంవల్ల ఏర్పడిన ఖాళీలను భర్తీచేస్తుంటే మరో ఇద్దరు ఎమ్మె ల్యేలు రాజీనామా వల్ల ఖాళీలు ఏర్పడ్డాయి. వీటన్నింటికీ కలిపి ఒకేసారి ఎన్నికలసంఘం ఎన్ని కలు నిర్వహిస్తోంది. ఉప ఎన్ని కల్లో ఇండియా కూటమి భాగ స్వాములే అత్యధికంగా ఓట్లను సమకూర్చుకున్నట్లు వార్తలందుతున్నాయి. 8వ తేదీ ఓట్ల లెక్కింపు జరిపి అదేరోజు ఎన్ని కల ఫలితాలను ప్రకటిస్తారు.

## వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత చర్యలు చేపట్టాలి

### ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో ముంపుకు గురైన ప్రాంతాల్లో శాశ్వత చర్యలు చేపట్టాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వాతావరణ శాఖ అనేక జిల్లాలకు ఆరెంజ్ ఎలర్ట్‌తో పాటు హైదరాబాద్ నగరానికి రెడ్ ఎలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. ఇంకా భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రేటర్ పరిధిలో కురుస్తున్న వర్షాలతో జనజీవనం పూర్తిగా స్థంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని అనేక బస్తీలు మునిగిపోయాయని పలు కాలనీల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. విద్యార్థుల హాస్టల్‌కు నీరు చేరడంతో ఖాళీ చేయించాల్సిన స్థితి వచ్చింది. చాలా ప్రాంతాల్లో మెకాలి లోతు నీరు నిలిచిపోయి ట్రాఫిక్ అస్తవ్యవస్థమయిందని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులు, నాలాలు కబ్జాలకు గురికా వడం, నప్రభుత్వానికి దీర్ఘకాలిక దృష్టి లేకపోవడమే ఈ పరిస్థితి కారణం డ్రైనేజీ వ్యవస్తను వెంటనే మెరుగుపర్చాలని, వరదలు వచ్చినప్పుడు హడావుడి చేయడం కాకుండా శాశ్వత పరిష్కార మార్గాల పట్ల ప్రభుత్వం దృష్టి పెట్టాలని, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

# ఆరోగ్యంపై జనం అప్రమత్తంగా ఉండాలి

### ● కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** ప్రజలు ఆరోగ్యం పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆయుష్మాన్ భారత్ స్ఫూర్తితో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన తోకల ఆరోగ్య రథాన్ని మంగళవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య రథాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని, అందులో భాగమే ఆయుష్మాన్ భారత్ అని ఆయన తెలిపారు. రాజేంద్రనగర్ ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధ పడకూడదని ఆరోగ్య రథాన్ని ఏర్పాటు చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని ఆయన అభినందించారు. ఆరోగ్య భారత్ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ప్రజలు షుగర్, బిపి వ్యాధుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్య రథంలో అన్ని రకాల రక్త పరీక్షలు, వైద్య సేవలు, కంటి, గుండె సంబంధిత పరీక్షలు చేయటం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు తోకల ఆరోగ్య రథం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. జిహెచ్‌ఎంసి కౌన్సిల్ విప్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యం సంరక్షణ కోసం తోకల ఆరోగ్య రథాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బుర్ర నర్సయ్య, జిహెచ్‌ఎంసి కౌన్సిల్ విప్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌రాజ్, చేవేళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శి కొమురయ్య, డివిజన్ అధ్యక్షులు అడికె జనార్ధన్, సర్పంచ్ చంద్రయ్య, లక్ష్మయ్య, మండల ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, బండ్లగూడ మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ స్వామి, ప్రశాంత్, శ్రీ కాంత్, ముదిరాజ్, శివగౌడ్, మల్లికార్జున్, వైద్యులు సమతా, సంతోష్, దీపక్ శర్మ, పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, చేవెళ్ల నవీన్‌గౌడ్, నందు, సంతు గౌడ్, శరణ భాగ్య, అండాలు లక్ష్మీతో పాటు పలువురు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి తోకల ఆరోగ్య రథాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్రగతినగర్ నాలాలోపడి కొట్టుకుపోయిన బాలుడు

**హైదరాబాద్ (నిజాంపేట), సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడు నాలాలో పడి కొట్టుకుపోయి దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రగతినగర్‌లోని పలు కాలనీలు జలమయ మయ్యాయి. సెల్లార్‌లోని వరద నీరు భారీగా చేరింది.

ఈ క్రమంలో ఎన్‌ఆర్‌ఐ కాలనీలో నివా సం ఉంటున్న దంపతులు నాలుగేళ్ల కుమారుడు మిథున్‌రెడ్డి కనిపించకుండా పోయాడు. సమాచారం అందు కున్న పోలీసులు, జిహెచ్‌ఎంసి అధికారులు అక్కడి చేరుకున్నారు. సిసి పుటేజీలను పరిశీలించగా బాలుడు నాలాలో కొట్టుకు పోయి నట్లు గుర్తించారు. బాలుడి కోసం చర్యలను ముమ్మరం చేయగా చివరకు రాజీవ్ గృహకల్ప వద్ద బాలుడి మృతదేహం లభ్యమైంది. ఉదయం ఇంటి ముందు చిందులు వేసుకుంటూ ఆడుకుంటున్న కుమారుడు గంటల వ్యవధిలోనే మృతదేహంగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడంతో అక్కడున్న వారు సైతం కన్నీటిపర్యంత మయ్యారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.



మిథున్‌రెడ్డి (ఫైల్)

## ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులపట్ల నిర్లక్ష్యం తగదు

### ఎపి సిఎం జగన్‌కు లోకేష్ లేఖ

**అమరావతి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉక్రెయిన్ నుంచి వచ్చిన తెలుగు విద్యార్థులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి తగదంటూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం లేఖను పంపారు. ఉక్రెయిన్ లోని తెలుగు వైద్య విద్యార్థులు అక్కడి యుద్ధ పరిస్థితులు కారణంగా ఎన్నో ఇబ్బం దులు పడుతున్నారని పేర్కొన్నారు. యుద్ధం ఇంకా కొనసాగుతున్నందున తమ విద్యను కొనసాగించేందుకు చాలా మంది విద్యార్థులు భారత్ నుంచి ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేకపోతున్నారని తెలిపారు. ఫలితంగా ఈ విద్యార్థుల భవిష్యత్తు ప్రమా దంలో పడిందని అన్నారు. ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేక, మనదేశంలో తమ చదువు లు కొనసాగించలేక విద్యార్థుల విలువైన కాలం వృధా అవుతోందని లేఖలో పేర్కొ న్నారు. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థులకు వారి వైద్య విద్యను కొనసాగించటానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవవాలని, వారికి తగు అవకాశాలు కల్పించటం చాలా ముఖ్యమని పేర్కొ న్నారు. ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధిత విద్యా సంస్థల నుంచి సర్టిఫికెట్లను తిరిగి ఇప్పించే చర్యలు తీసుకో వాలని లోకేష్ లేఖలో కోరారు.

## ఎస్ఐ పోస్టుల మెయిన్ పరీక్షలకు రెండు నెలల సమయం ఇవ్వాలి

### డిజిపికి నారా లోకేష్ లేఖ



**అమరావతి, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన మెయిన్ పరీక్షలకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిజిపిని కోరారు. ఈమేరకు ఆయన లేఖ పంపించారు. యేటా 6,500 ఉద్యోగాల కల్పన హామీని విస్మరించిన వైకాపా ప్రభుత్వం గత 4ఏళ్లుగా నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం బాధాకరం అన్నారు. ఎన్నికల ఏడాది కాబట్టి అకస్మాత్తుగా నిద్ర మేల్కొని ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మార్చినెలలో నిర్వహించాల్సిన ఫిజికల్ టెస్టులను అసంబద్ధంగా ఆగస్టు చివరివారంలో ఫిజికల్ టెస్ట్‌లు నిర్వహించారన్నారు. సెప్టెంబర్ 24న దేహదారుఢ్య పరీక్షలు ముగుస్తుండగా, మెయిన్ పరీక్షలు అక్టోబర్ 14,15 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మెయిన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇంత తక్కువ వ్యవధి ఉండటం వలన నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం కూడ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు రెండు నెలల సమయం ఇచ్చిందన్నారు. ఈసారి కూడా మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కనీసం రెండు నెలల గడువు ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నామని లోకేష్ డిజిపికి రాసినలేఖలో పేర్కొన్నారు.

## అమిత్‌షా వరంగల్ సభ హైదరాబాద్‌కు మార్పు ఓ కుట్ర

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ తీవ్రఆగ్రహం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** అమిత్‌షా సభను సెప్టెంబర్ 17న వరంగల్ నుంచి హైదరాబాద్‌కు మార్పు చేయడం ఓ కుట్ర అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసిసి కార్యదర్శి సంపత్ లు ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో సిడబ్ల్యుసి సన్నాహక సమావేశం అనంతరం వారు విలేఖరులో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి ఎన్ని కుట్రలు చేసినా హైదరాబాద్‌లో కాంగ్రెస్ బహిరంగసభ వుంటుందని వారు తెలిపారు. మేము అడిగిన పరేడ్‌గ్రౌండ్ కావాలని బిజెపి కావాలనే అదే రోజు దరఖాస్తు చేసుకుందని వారు నిందించారు. ఎల్‌బి స్టేడియం కూడా ప్రత్యామ్నయంగా అడిగాం వారు ఇస్తారో లేదో అని అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే పరేడ్ గ్రౌండ్ ఇవ్వడంలేదు.

గత ఏడాది సెప్టెంబర్ 7న మొదలు పెట్టిన భారత్ జోడో యాత్రను స్మరిస్తూ సాయంత్రం 6నుంచి 7 గంటల వరకు గంట సేపు జిల్లా కేంద్రంలో మండల కేంద్రంలో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ఖర్గే హైదరాబాద్ స్టేట్ కు చెందిన వ్యక్తి ,సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన దేవత వీరిద్దరు పాల్గొనే సభపై కుట్రలు జరపడం తగదు అని వారు అన్నారు. ఎన్నికల హామిలు మానిఫెస్టో సోనియా విడుదల చేస్తారని తెలిపారు.

## చెరువు అలుగుల్లో కొట్టుకుపోయి ఒకరి మృతి



కుమ్మరి సుధాకర్ (ఫైల్)

**గుమ్మడిదల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** చెరువు అలుగుల్లో కొట్టుకుపోయి వ్యక్తి మృతి చెందిన ఘటన గుమ్మడిదల మండల పరిధిలో చోటుచేసుకుంది. గుమ్మడిదల గ్రామానికి చెందిన కుమ్మరి సుధాకర్ అనే వ్యక్తి మండలంలోని మంబాపూర్ గ్రామ పటేల్‌చెరువు వంతెన దాటుతుండగా చెరువు అలుగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఒక్కసారిగి కొట్టుకుపోయాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న సిఐ వేణుకుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి పోలీసుల బృందం రెండు గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు వ్యక్తి ఆచూకి కోసం తీవ్రంగా గాలించారు. ఎట్టకేలకు మూడు గంటల సమయంలో సుధాకర్ మృతదేహం అలుగు వంతెన సమీపంలోని చెట్ల కొమ్మల మధ్య ఆచూకీ అభించింది. అక్కడినుండి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన సుధాకర్‌కు భార్య, 10, 13 సంవత్సరాలు గల ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు తెలిపారు. స్థానిక ఎస్ఐ లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విశాఖ నుంచి మహారాష్ట్ర వయా హైదరాబాద్ గంజాయి రవాణా

### ● 125 కిలోలు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం నుంచి మహారాష్ట్రకు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠాను మార్గమధ్యలో నగరంలోని ఔటర్ రింగురోడ్డు మీద సైబరాబాద్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఎస్ఓటీ మాదాపూర్, కొల్లూరు పోలీసుల ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికతో ఓ కారులో 125 కిలోల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు మంగళవారం గచ్చిబౌలి డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి గోన సందీప్ వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన రాజాభాయి సులభంగా డబ్బు సంపాదించడం కోసం గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించాడు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం నుంచి గంజాయిని అక్రమ రవాణా ద్వారా మహారాష్ట్రకు తరలించేందుకు పథకం వేశాడు.

మహా రాష్ట్ర రాష్ట్రం అమరావతి పరిధిలోని టి చందూరు తాలుకా చెట్లకంది గ్రామానికి చెందిన డ్రైవర్ కార్తీక్ రవికిరణ్ దేశ్‌ముఖ్(24), శోభానగర్ పరిధిలోని బుద్ధ విహార్‌కు చెందిన డ్రైవర్ కమల్ సంజయ్ సిర్‌సాత్(23)లను సంప్రదించాడు. వీరంతా భాగస్వాములుగా ఏర్పడి గంజాయి రవాణా, వ్యాపారం చేయాలని నిర్ణయించారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం బాలాజినగర్‌కు చెందిన రాజాను సంప్రదించగా, అతను గంజాయిని అందించేందుకు ఒప్పుకున్నాడు. దీంతో రవికిరణ్, కమల్ సంజయ్, రాజాభాయిలు తమ ఫోర్డ్ ఎకోస్పోర్ట్స్ కారు(ఎంహెచ్29 ఎపి5328)లో విశాఖపట్నంకు వచ్చారు. అక్కడ రాజా వద్ద నుంచి కిలోకు 3వేల రూపాయల ధరతో మొత్తం 125 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. వాటిని రెండుకిలోలకు ఒక ప్యాకెట్ చొప్పున 63 కవర్లలో ప్యాకింగ్ చేసి తమ ఎకోస్పోర్ట్ స్ కారులో లోడ్ చేశారు. అనంతరం కార్తీక్ రవికిరణ్, సంజయ్‌లు కారుతో హైదరాబాద్ నగరం మీదుగా మహారాష్ట్రకు వెళ్లేందుకు బయలుదేరగా, రాజాభాయి అక్కడి నుంచి రైలులో మహారాష్ట్రకు బయలుదేరి వెళ్లాడు. కాగా కార్తీక్, సంజయ్‌లు ఈనెల 4వ తేదీన తమ కారుతో ఔటర్ రింగురోడ్డు మీదుగా నగరం దాటుతున్న సమయంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు వీరిని వలపన్ని పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కారులో నుంచి 125కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైలులో మహారాష్ట్రకు బయలుదేరిన రాజాభాయి, గంజాయిని వీరికి సరఫరా చేసిన రాజాలు పరారయ్యారు. ఈమేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వీరి వద్ద నుంచి 42లక్షల విలువైన గంజాయి, కారు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎడిసిపి నంద్యాల నర్సింహారెడ్డి, ఏసిపి నర్సింహారావు, కొల్లూరు ఇన్స్‌పెక్టర్ సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి సందీప్

## పండితులకు పచ్చడి మెతుకులేనా?

### టీచర్లచే మద్యం అమ్మించిన నీచచరిత్ర ప్రభుత్వానిదే

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం గురువులకు దక్కిందంటే ఎంతటి గౌరవమో అర్థమవుతుందని, కానీ రాష్ట్రం లో విద్యను బోధించే ఉపాధ్యాయులంటే జగన్‌రెడ్డికి లెక్కేలేదని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.. దా దాపు 30వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకుండా గురుపూజోత్సవం రోజున పచ్చడి మెతుకులు తినాలని జగన్‌రెడ్డి శాసిస్తున్నారని అన్నారు. రికార్డుస్థాయిలో టీచర్ల పోస్టులు బదిలీ చేశామని గొప్పలు చెప్పుకునే నాయకులు నేడు జీతాలపై మాట్లాడే దమ్ముందా? అని ప్రశ్నించారు. సిపిఎస్ ఉద్యమం చేశారని, బైండోవర్ కేసులు, బాండ్లువంటివి పెట్టారన్నారు. సెప్టెంబర్ 1,2022న చేయాల్సిన ఉద్యమాన్ని జగన్‌రెడ్డి అణగ తొక్కారన్నారు. ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తామని ఒక్క డిఎస్సీ పెట్టలేదన్నారు. దాదాపు 50వేల ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భర్తీ చేయలేదన్నారు. ఉపాధ్యాయ పోస్టులు పెంచమని, రూ.1,882 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుతెచ్చుకున్నారని, బైజూస్, సిబిఎస్ఈ, టోఫెల్ అంటూ ముందస్తు ప్రణాళికలులేకుండా పాఠశాలవిద్యను ప్రయోగశాలగా మార్చేశారన్నారు. ఉపాధ్యాయులచే లిక్కర్ అమ్మించిన నీచచరిత్ర సిఎం జగన్‌రెడ్డికే దక్కిందన్నారు.


**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**

Regd. Office : 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063
Contact No. : 040-23295940, Email : stars.mpcsl@starsmcsl.in, Regd. No. MSCS/CR/940/2014

**NOTICE**

**The 10th Annual General Meeting of the members of Stars Multipurpose Co-operative Society Limited is scheduled to be held on 28th day of September, 2023 on Thursday at 11:00 a.m. at its registered office at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.**

**BUSINESS ITEMS ON AGENDA :**

1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2022-23.
3. To consider and approve the Auditors' Report and Annual Report for the Financial Year 2022-23.
4. To consider the creation of specific reserve and other funds.
5. To consider the disposal of net profit.
6. To approve the annual budget for the Financial Year 2024-25.
7. To approve the annual action plan for the Financial Year 2024-25.
8. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2023-24.
9. To consider the list of employees who are relatives of members of the Board or of the Managing Director.
10. To brief the members about the launch of "CRCS- Sahara Refund" portal, in compliance with the Order of Hon'ble Supreme Court dated 29.03.2023.
11. To apprise the members about the election of Board of Directors due for next term.
12. Any other item, if any, with the permission of Chairman.

By order of the Board
**For Stars Multipurpose Co-operative Society Limited**
Sd/-
Managing Director

**Place :** Hyderabad
**Date :** 28th August, 2023

**Note :**

1. In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 11:30 a.m. on the same day i.e. 28/09/2023 and that no quorum shall be necessary in the adjourned meeting.

వార్త

దయగల హృదయం, దీవించే చేయి
అవే మనకు దైవభిక్ష.

-ఛార్లెస్ చర్చిల్

# ఈ పశుప్రవృత్తికి పగ్గాలేవి?

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతా సంస్కారం మరింతపెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించేకొద్దీ మంచేదో చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు సభ్య సమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. తెలుగురాష్ట్రాల్లో జరుగుతున్న ఈ సంఘటనలు ఒక్కసారి ఉలిక్కిపరుస్తున్నాయి. ఏమిటిది? ఈ దారుణాలను నిరోధించలేరా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంతమంది బలి కావాలి? తదితర ప్రశ్నలకు జవాబులు లేకుండాపోతున్నాయి. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో ప్రవర్తిస్తూ గడ్డి పరకను పొలం నుంచి పీకివేసినట్లు అత్యంతకిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకుకన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈనేరాలు పెరిగిపోతున్నాయి. కేవలం పెళ్లికి నిరాకరించిందని ఒక ఉన్మాది యువతిపై దారుణంగా దాడిచేసి విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. అడ్డువచ్చిన ఆమె సోదరుడిని కూడా పొడవడంతో ఆయన చనిపోయాడు. తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న ఆయువతి ప్రాణాలు కాపాడేందుకు డాక్టర్లు శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నారు. దారుణమైన ఈదాడి కారణంగా గర్భాశయ ప్రాంతానికి సమీపంలో వెన్నుముకకు తీవ్రమైన గాయమైందని ఆమెమంచానికే పరిమితమయ్యే ముప్పు పొంచి ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ఇక గచ్చిబౌలిలో నానక్‌రామ్ గూడాలో గతవారంలో కుళ్లినస్థితిలో బయటపడిన ఒక మహిళ మృతదేహానికి సంబంధించిన మిస్టరీని పోలీసులు చేధించారు. రోజువారి కష్టంపై జీవనం సాగిస్తున్న ఒక మహిళపై దారుణంగా అత్యాచారం చేసి ఆ తర్వాత బండరాయితో కొట్టి హతమార్చారు. నిందితులను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక కేరళలో కొట్టాయమ్ జిల్లాలో ఆదివారం రాత్రి ఒక కసాయి తండ్రి అత్యంత దారుణానికి తలపడ్డాడు. తన ముగ్గురు కుమార్తెలను గొంతుకోసి అనంతరం ఆయన కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ ముగ్గురు మైనర్లే. అయితే ఆ కిరాతకుడు గొంతుకోస్తున్నప్పుడు ఆ బాలికలు చేసిన ఆర్తనాదాలకు అప్రమత్తమైన స్థానికులు ఇంట్లోకి ప్రవేశించి రక్తపు మడుగుల్లో కొట్టుమిట్టాడుతున్న ఆ ముగ్గురు చిన్నారులను కొట్టాయం మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. మృత్యువుతో పోరాడుతున్న ఆ ముగ్గురిని కాపాడేందుకు వైద్యవర్గాలు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. గతంలో హైదరాబాద్ నగరశివారు కూకట్‌పల్లిలో భార్యను, కన్నబిడ్డను, అత్తను రాక్షసుడిగా మారిన భర్త అత్యంత కిరాతకంగా మట్టుపెట్టాడు. ఒకరి తర్వాత ఒకరిని నిర్దాక్షిణ్యంగా హతమార్చాడు. మొన్న ఈ మధ్య సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అయిన ఇద్దరుభార్యాభర్తలు విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. భర్త ఉద్యోగం పోవడంతో ఆర్థిక సమస్యలతో కుటుంబ కలహాలు మొదలు కావడంతో భార్య మూడేళ్ల కూతురిని తీసుకొని పుట్టింటికి వెళ్లింది. స్కూలులో ఉన్న కుమార్తెను బయటకు తీసుకువచ్చి కారులోనే గొంతుకోసి హతమార్చాడు ఆ కసాయి తండ్రి. ఆ శవాన్ని కన్పించకుండా చేసేందుకు కారులో తీసుకువెళ్తున్న తొందరలో రోడ్డు డివైడర్‌కు ఢీకొట్టి పోలీసులకు శవంతోసహా దొరికిపోయాడు. అంతకుముందు గచ్చిబౌలి ప్రాంతంలో ఒకమహిళను ముక్కలుముక్కలుగా నరికి సంచిలో మూటకట్టిపడేశారు. ఇలాంటి సందర్భాల్లో చనిపోయిందెవరో తెలుసుకోవడం కూడా పోలీసులకు సవాలుగా మారుతున్నది. ఇక దేవరకొండకు చెందిన ఒక గిరిజన యువతిని బండరాళ్లతో కొట్టిచంపిన సంఘటన కలకలం రేపింది. తెలంగాణ రాష్ట్రంలోనే 2022లో దాదాపు ఏడువందల అరవైకిపైగా హత్యలు జరిగాయి. ఈ యేడాది కూడా అంతకుమించేటట్లు కన్పిస్తున్నాయి. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావొచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాలకులువిఫలమవుతున్నారు. మద్యం విషయంలో పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావించి ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులే తాగండి, తాగించండి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తోడ్పడండి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఆ విషయాలు అలా వదిలిపెడితే చట్టాల్లో ఉన్న లోపాలు కూడా నేరస్తులకు చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంతగా సఫలం కాలేకపోతున్నారు. గతంలో కంటే శిక్షలశాతం పెరిగినా ఇప్పటికీ అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇందుకు కారణం దర్యాప్తులు, విచారణల్లో జరుగుతున్న జాప్యం కారణంకాగా, అవినీతి, ఆశ్రితపక్షపాతం, రాజకీయ జోక్యం ఇంకో కారణంగా చెప్పొచ్చు. ఏదిఏమైనా రక్తాన్నిపంచి పెంచిన బిడ్డలు ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లిదండ్రుల గర్భశోకాన్ని ఎవరు ఏమిచ్చితీర్చగలరు? ఇలా ఎన్ని కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. ఏదిఏమైనా ఈ నేరాలను నియంత్రించడంలో త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. పాలకులు ఉక్కుపాదం మోపితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితులు కన్పించడం లేదు.

> బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.




జెనో

> ప్రతి ఒక్కరూ తనకు నచ్చిన దారిలో స్వర్గానికి చేరాలి కనుక అన్ని మతాలను సహన భావంతో చూడాల్సిందే.



ఫ్రెడరిక్ ది గ్రేట్

## ప్రజావాక్కు



### విద్యార్థులను అర్థం చేసుకోండి

ఈరోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. వీటికి కారణం వారి తల్లిదండ్రులే. వారు చదవలేని కోర్సులను వారిపై బలవంతంగా రుద్ది, హాస్టల్లో, కాలేజీల్లో చేర్పిస్తున్నారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అనే చందంగా ఉంది నేటి పరిస్థితి. మేముఇంజినీర్లు, డాక్టర్లు అవ్వలేకపోయాం. నీవైనా చేసి చూపించు. మన కుటుంబం పేరు నిలుపు అనిచెప్పి వారిపిల్లలను బలవంతంగా చేర్పించుతున్నారు. వాళ్లు అవి చదవలేక, తీవ్రమైన ఒత్తిడి తట్టుకోలేక, పారిపోవడమో, ఆత్మహత్య చేసుకోవడమో చేస్తున్నారు. తల్లిదండ్రులు కాలేజీ యాజమాన్యాలపై ఆరోపణలు చేయడం సరి కాదు. లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ మొదలగు సబ్జెక్టులు చదవడానికి ఐక్యూ లెవల్స్ చాలా ఉండాలి. ఆ లెవల్స్ ఉన్నవారే వాటిని అభ్యసించగలరు.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రభుత్వం అధికారంచేపట్టిన తర్వాత ఈనాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు. చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లు పనిచేయక చేతికివచ్చిన పంటలు ఎండిపోయి కర్షకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడి మల్లయ్యగా మారడంతోపాటు వేలకోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనుకబడి కుంగిపోతున్న తెలగ కులాన్ని బిసిగాగుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపు కులంతో తెలగకులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలోఉన్న తెలగ కులాన్ని బిసిగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగాలు సంపాదించలేకపోయారు. రాజకీయాల్లో రాణించలేకపోయారు. అందుకే వారి జీవితాల్లో ప్రగతి సూర్యోదయాన్ని చూడలేకపోతుంది.

-గన్ని అశోక్‌కుమార్, విశాఖపట్నం

### నిరాశలో నిరుద్యోగులు

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలు వేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదుల సంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలు లేవు. అది ఒక జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. నేటికీ ఆజాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు. కానీప్రభుత్వం మాత్రం ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించుకుంది. ఈ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, పోలీసు బోర్డు, డిఎస్సిల ద్వారా ఇంతవరకు ఒక పోస్టు కూడా భర్తీచేయలేదు. మరి ఆరు లక్షల ఉద్యోగాలు ఎక్కడి నుంచి వచ్చాయో నిరుద్యోగులకు ఇప్పటివరకు అర్థంకాలేదు.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూల్

### సినిమావేరు, రాజకీయం వేరు!

ఒకప్పటి రోజుల్లో జనాలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు. వాళ్లని దేవుళ్లలా భావించేవారు. ముఖ్యంగా మాస్ హీరోల పట్ల పౌరాణిక పాత్రలు చేసేవారి పట్ల మరీ ఎక్కువగా అభిమానం చూపుతుంటే వారు రాజకీయాల్లోకి వచ్చిన హీరోకి అడుగడుగునా నీరాజనాలు అర్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. దానికి తగ్గట్టుగానే ఎన్నికల సమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజల అభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. అయితే అభిమానుల ఆలోచనా సరళిలోఇప్పుడు చాలా మార్పు వచ్చింది. వారు రాజకీయాలను సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు. అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు. తమకున్న గోల్‌ని సాధించలేకపోతున్నారు.

-రాశి, హైదరాబాద్

### ఎక్కువగా మాట్లాడాలి!

ఎక్కువమాట్లాడే వయోధికులను పిచ్చివారిగా ఎగతాళి చేస్తున్నారు. కానీ వైద్యులు దీనిని ఒక వరంగా భావిస్తున్నారు. జ్ఞాపకశక్తి కోల్పోకుండా నిరోధించడానికి ప్రస్తుతం మార్గం లేనం దున పదవీ విరమణ పొందినవారు సీనియర్ సిటిజన్లు ఎక్కువగా మాట్లాడాలని వైద్యులు చెప్తున్నారు. ఎక్కువ మాట్లాడటం ఒక్కటే మార్గం. సీనియర సిటిజన్లు ఎక్కువగా మాట్లాడటం వల్ల మూడు ప్రయోజనాలున్నాయి. మాట్లాడుతూ ఉండడం వల్ల మెదడు చురుకుగా ఉంటుంది. ఎక్కువగా మాట్లాడటం వల్ల ఒత్తిడి తొలగిపోతుంది. అంతేకాకుండా ముఖం, గొంతు చురుకైన కండరాలువ్యాయామం, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే కళ్లు, చెవులు దెబ్బతినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

- దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వాలు లెక్క తప్పుతున్నాయా?

*కేంద్ర ప్రభుత్వం కంట్రోల్ చేయగలిగితే ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడుతుంది. కేంద్రమే ఉదార వైఖరితో రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు అప్పులు తీసుకున్న పక్షంలో ఎవరు నియంత్రించగలరు? పిండి కొద్దీ రొట్టె సూత్రం ఎవరూపాటించని పరిస్థితి. వ్యక్తులు అప్పుల పాలైతే కోలుకోలేరు. కానీ ప్రభుత్వాలు ప్రజల దగ్గర పన్నులు వసూలుచేసి, అభివృద్ధిలేని సంక్షేమ పథకాలు ఓట్లకోసం తలపెడితే ప్రభుత్వాలు ఆ భారాన్ని పన్నులు చెల్లించిన వ్యక్తుల మీదనే వేయకతప్పదు. ఇవ్వాల పదవిలో ఉన్న పార్టీ రేపు ప్రభు త్వంలో లేనప్పుడు ఏవిధంగా ఆ బరువును తొలగించాలి. ప్రభుత్వాలు ఏర్పడేవి ప్రజలకోసం! ప్రజలను తాకట్టుపెట్టే ప్రభుత్వాలను ఎవరు నియంత్రించాలి? ఫెడరల్‌వ్యవస్థలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ సామాజిక బాధ్యతను సీరియస్‌గా తీసుకుంటేనే పరిష్కారం లభ్యమవుతుంది.*



రావులపాటి సీతారాంరావు

కాలమాన పరిస్థితుల వల్ల మనదేశం ఫెడరల్ వ్యవస్థను ఆమోదించింది. రాజ్యాంగ పరంగా రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం, స్వాతంత్ర్యం తర్వాత ప్రజాస్వామ్యాన్ని అనుసరించే క్రమంలో ఏర్పడ్డాయి. ఆర్టికల్ 246 ప్రకారం రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో మూడు లిస్టులు ఏర్పాటు జరిగింది. యూనియన్, స్టేట్, కంకరెంట్ లిస్టులు. అందరికి తెలిసిన విషయమే ఇది. ఈ విభజనవల్ల రాష్ట్రాలకూ, కేంద్రానికీ సమాన రీతిలో అధికారాలు సంక్రమింప చేయాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఈ విభజన తర్వాత ఇక్కడా, అక్కడా పొర పొచ్చాలు ఏర్పడ్డాయి. 73 సంవత్సరాలు గడిచిపోయాయి. మొదట్లో జవహర్‌లాల్‌నెహ్రూ నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక విధానాలను ప్లానింగ్ కమిషన్ ద్వారా మిక్స్‌డ్ ఎకానమీని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ సంస్థలనూ, ప్రైవేట్ సంస్థలనూ సమయోచితంగా ఆర్థికరంగంలో ప్రజాశ్రేయస్సు కోసం ఉపయోగించుకున్నాయి. ఈ మధ్యకాలంలో అనేక కారణాల వల్ల పరిస్థితులు మారటంతో ఆర్థిక విధానాలు కూడా మార్పు చెందాయి. 73,74 రాజ్యాంగ సవరణ వల్ల ప్లానింగ్ కమిషన్ స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పరిచారు. అంతేకాదు ఎఫ్‌ఆర్‌బిఎమ్( ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్)వల్ల అన్ని రాష్ట్రాలను ఒక తాటిపైకి తెచ్చే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. జిఎస్టీ లాంటి వాటి వల్ల టాక్స్ విధానాలలో మార్పు రావడంతో కేంద్రం ఈ ఫెడరల్ విధానంలో బలపడిన సూచనలు కూడా కనపడుతున్నాయి. టాక్స్ మినహాయింపులు, టాక్స్ బెనిఫిట్స్ వల్ల ధనికులకే మరింత లాభం జరిగిన భావన క్రమేపీ ఈ దేశంలో బలపడుతున్నది. భారతదేశాన్ని ఇదివరకటి మాదిరి ఒక్క పార్టీయే పాలించడం లేదు. బహుళ పార్టీలు ఉద్భవించడంతో రాజకీయాల పరిధులూ, పరిస్థితులూ, దేశంలోని సామాజిక స్థితిగతులు, సాంకేతికంగా అభివృద్ధి చెందడం, సామాన్యుల్లో అవగాహన అన్ని విషయాల్లో పెరగడం, ప్రభుత్వాల చర్చలను నిశితంగా పరిశీలించే స్థితిని ఏర్పరిచాయి. అధికారాల విభజన లిస్టుల వరకే పరిమితమయ్యాయా అన్న సందేహం ప్రజలలో కలుగుతున్నది. గ్రామ స్థాయి, మండలస్థాయి, జిల్లా పరిషత్ స్థాయిల్లో ప్రజల్లోని నాయకుల అధికారాలు కనుమరుగయ్యాయి. గ్రామ సర్పంచ్ గ్రామానికి కావల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఇదివరకు చేయకపోతే నిలదీసేవారు. తదుపరి ఎన్నికలలో ఓడించేవారు. అధికారాల విభజన గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయివరకు కొట్టొచ్చినట్లు కనపడేది! ఇప్పుడేదీ ఆ పరిస్థితి! అన్ని అధికారాలూ ముఖ్యమంత్రి చేతిలోనూ, కేంద్రంలో ప్రధానమంత్రి చేతిలోనూ కేంద్రీకరించబడి ఉండటం మనం చూసే పరిస్థితి ఏర్పడింది. చట్టాల ప్రకారం అన్ని వ్యవస్థలు ఉంటాయి. గ్రామ పంచాయతీ ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసి అన్నీ ఉన్నాయి. చేసేవారు క్షేత్రస్థాయిలో జవాబుదారీ తనంతో ఉండరు! ఈఅనూహ్య పరిస్థితులలో రాష్ట్రాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలున్నాయి. అరకొర పనులు అధికారులూ, ముఖ్యమంత్రి 'ఊ' అంటేనే జరుగుతాయి. ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేలు పట్టించుకోరు. ఏదైనా ముఖ్యమంత్రులు చేయాల్సిందే. ఎమ్మెల్యేలు



స్వయంగా వ్యవహరించలేని పరిస్థితి. రాజ్యాంగం రచిస్తున్నప్పుడు నిర్మాతలు కొన్ని ముఖ్యమైన విషయాలు ఎవరుఏమిచేయాలి? ఎవరు టాక్స్ లు వేయాలి అన్నవి ప్రభుత్వాలకే వదిలేసినట్లుంది. ఏ స్థాయిలో ఎవరి 'రోల్' ఏమిటి అన్నది కిందిస్థాయిలో, మధ్య స్థాయిలో, ఉన్నతస్థాయిలో నిర్వహించాల్సిన ఈస్థితి ఆర్థిక విషయాలు విభజించకపోవడంతో ఏర్పడింది. నిజానికి 73,74 రాజ్యాంగ సవరణలు చేసేటప్పుడయినా ఆ విభజనావకాశాన్ని వినియోగిం చుకోలేదు. 11,12 షెడ్యూల్లు ప్రవేశపెట్టినా పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థలకు సంబంధించిన విషయాలు కూడా స్టేట్ లిస్టు, కంకరెంట్ లిస్టులలోంచి తీసుకొని మరింత గజిబిజిని ఏర్పరిచారు. ఇప్పటికైనా ఆర్థికంగా పనులపరంగా బాధ్యతలను స్పష్టీకరించాల్సిన అవశ్యకత ఉంది. కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌ల ప్రక్రియను పారదర్శకంగా వ్యవస్థీకరణ చేయలేదేమో అన్న సందేహం ఈ మధ్యకాలంలో చాలారాష్ట్రాల్లో, కేంద్రంలో జరుగుతున్న విచ్చలవిడి అప్పుల వ్యవహారం గమనిస్తే తెలుస్తుంది. డబ్బు, ఖర్చు, పొందిన లాభం, ఆర్థిక సంవత్సరం లెక్కలలో తప్పక పొందుపర్చాల్సిన అవసరం ప్రభుత్వాలు గమనించకపోవడం విచారకరం. రాబోయే ఫైనాన్స్ కమిషన్ ఈ విషయంలో స్పష్టమైన మార్గదర్శకసూత్రాలు ఇవ్వాలి. 3.2మిలియన్ల ఎన్నుకోబడ్డ ప్రతినిధులు, 2.5 లక్షల గ్రామస్థాయి, పట్టణ స్థాయి లోకల్ గవర్నమెంటులు ఉన్న మనదేశంలో క్షేత్రస్థాయి ప్రజాస్వామ్యం నెలకొల్పలేకపోవడం ఎవరికీ మింగుడు పడని విషయం. ఆ స్థాయిలోనే పౌరుడికి ఇవ్వాల్సిన సౌకర్యాలు, సేవలు, ఇవ్వలేని పరిస్థితి ఈ విషయం కూడా ఫైనాన్స్ కమిషన్ నిశితంగా పరిశీలించి, సవరణ చర్యలను సూచించాలి. బడ్జెట్ ప్రొవిజన్ లేని అప్పులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. బడ్జెటేతర అప్పులంటే బడ్జెట్‌లో చూపించనివైనా తప్పక చెల్లించాల్సినవే! వీటిని ఎవరూ పట్టించుకోరు. రిపోర్టు చేయరు! నిజానికి ఆదాయం, ఖర్చు వివరాలు ఏదో ఒక బడ్జెట్ హెడ్‌లో చూపించి తీరాలి. అది అన్ని దేశాల వారు ఆచరించే విధానం. కార్పొరేషన్లు, పబ్లిక్‌సెక్టార్ అండర్ టేకింగ్స్, మార్కెట్ లోంచి అప్పుగా తీసుకుంటారు. కానీ వాటిని తిరిగి ఇచ్చే బాధ్యత ప్రభుత్వాల మీదనే పడుతుంది. ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన అప్పులను కూడా చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. కేంద్ర ప్రభుత్వం కంట్రోల్ చేయగలిగితే ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడుతుంది. కేంద్రమే ఉదార వైఖరితో రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు అప్పులు తీసుకున్న పక్షంలో ఎవరు నియంత్రించగలరు? పిండి కొద్దీ రొట్టె సూత్రం ఎవరూ పాటించని పరిస్థితి. వ్యక్తులు అప్పుల పాలైతే కోలుకోలేరు. కానీ ప్రభుత్వాలు ప్రజల దగ్గర పన్నులు వసూలు చేసి, అభివృద్ధి లేని సంక్షేమ పథకాలు ఓట్ల కోసం తలపెడితే ప్రభుత్వాలు ఆ భారాన్ని పన్నులు చెల్లించిన వ్యక్తుల మీదనే వేయకతప్పదు. ఇవ్వాల పదవిలో ఉన్న పార్టీ రేపు ప్రభుత్వంలో లేనప్పుడు ఏవిధంగా ఆ బరువును తొలగించాలి. ప్రభుత్వాలు ఏర్పడేవి ప్రజలకోసం! ప్రజలను తాకట్టుపెట్టే ప్రభుత్వాలను ఎవరు నియంత్రించాలి? ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ సామాజిక బాధ్యతను సీరియస్‌గా తీసుకుంటేనే పరిష్కారం లభ్యమవుతుంది. మన ప్రభుత్వాలు ఏదో ప్రజలకు చేయాలనే తపనతోనే కార్యక్రమాలు జరుగుతుండొచ్చు. ఇప్పటి వరకు మనదేశం కొంతలో కొంత అభివృద్ధి పథంలో నడుస్తున్నదంటే దానికి కారణం ఇంకా అన్ని విలువలతో కూడుకున్న నాయకులు ఉండబట్టే. అయితే ఈ మధ్యకాలంలో సంపద అనుకున్న స్థాయిలో పెరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతున్నదా అన్న సంశయం కలుగుతున్నది. మోడీజీ లాంటి నిజాయితీతో వ్యవహరించే ప్రధాన మంత్రి మన దేశానికి ఉన్నప్పుడు ఈ క్లిష్టమైన పరిస్థితినుంచి విముక్తి లభిస్తుందన్న చిన్నఆశ ఇంకా మిణుకు మిణుకుమంటూనే ఉంది. సంక్షేమంతోపాటు అభివృద్ధిసాధన కూడా ముఖ్యమే. సంక్షేమం వ్యక్తులకు లాభాలను సమకూర్చవచ్చు. అభివృద్ధి సమాజానికి శాశ్వత వనరులను ప్రసాదిస్తుంది. శాశ్వత ప్రయోజనాన్ని తాత్కాలిక లాభంకోసం దేశప్రజలు వదులుకోకూడదు. ●

# 'జమిలి' లోగుట్టు షరామామూలే!

వరిగొండ నవీన్ కుమార్

ఎప్పటికప్పుడు ఇదిగో జమిలి అదిగో జంట ఎన్నికలంటూ ఊరించడం కేంద్ర ప్రభుత్వానికి కొత్తేమీ కాదు. తరచు ఇది చర్చనీయాంశంగానే ఉంటోంది తప్ప ఎప్పుడూ ఒక అడుగు ముందుకు కదలలేదు. నిజానికి జమిలి ప్రస్తావన ఇప్పటిది కాదు. మొన్నటి లోక్‌సభ ఎన్నికలనంతరం సాక్షాత్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నోటి నుండి జాలువారిన ప్రతిపాదనే. అంతకుముందు 2015లో కూడా ఒకసారి నలుగురి నోళ్లల్లోనూ నానిన ప్రతిపాదనే ఇది. దీని వెనుకనున్న ప్రాతిపదిక 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సిద్ధాంత ప్రాతిపదికే దీని నేపథ్యం. కాగా ఇంతవరకు మేధావులు, వివిధ రాజకీయ పక్షాల వారే జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాల గురించి మాట్లాడేవారు. ఎన్డీయేలో భాగస్వాములుగా ఉన్న వివిధ పార్టీలు కూడా ఈ ప్రస్తావనాంశంవైపు మొగ్గు చూపలేదు. జమిలిని దాదాపుగా అన్ని మిత్రపక్షాలు వ్యతిరేకించాయి. రాజ్యాంగ చట్ట సవరణలెన్ని చేసినా 'జమిలి' సాధ్యం కానేకాదని వారి వాదన. దాని గురించి నిర్ణయం తీసుకోవాలంటే కొన్ని చట్టాలు మార్చాల్సి ఉంటుందని చెబుతూనే దాని సాధ్యాసాధ్యాల గురించి విస్తృతంగా అభిప్రాయాలు వెలిబుచ్చేవారు. మిత్రపక్షాల మధ్యనే చాలా వైరుధ్య అభిప్రాయాలు వెల్లడయ్యేవి. అలా కాలగమనంలో ఎలాంటి నిర్ణయంతీసుకోకుండానే కాలక్షేపం జరిగేది. ఈలోగా మరో అంశంపైకి దృష్టి పెడితే కనపడితే అన్నిపక్షాల వారూ వేరే అంశంలోకి వెళ్లిపోయారు. అలా నాలుగేళ్లు గడిచిపోయింది. ఇప్పుడు మళ్లీ తాజాగా 'జమిలి' ప్రస్తావనఅయితే అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమిటంటే ఈసారి ఏడు విధివిధానాలతో మాజీ రాష్ట్రపతి రామనాథ్‌కోవింద్ నేతృత్వంలో సాధ్యాసాధ్యాల పరిశీలనకు ఒక కమిటీని వేయడం. కమిటీ కూర్పులో ఉన్న ఎనిమిది సభ్యుల్లో ఒకరైన లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతిపక్ష నేత సభ్యుడు అధీర్ రంజన్ చౌదరి మాత్రం ఈ కమిటీలో ఉండేం




దుకు ఇష్టపడలేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆ కమిటీలో చోటు కల్పించకపోవడమే ఆయన నిర్ణయానికి కారణం. తరచు ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చినప్పుడల్లా ఆయా రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతున్నరీత్యా అలాంటి పరిస్థితులను అధిగమించేందుకు జమిలి ఎన్నికల విధానం మంచిదని ప్రధాని ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నారు. లోక్‌సభ, శాసనసభలకు 1951-52 నుంచి 1967 వరకు ఇక కాలంలో ఎన్నికలు జరిగాయి. న్యాయశాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం 2015 డిసెంబరులో ఇచ్చిన నివేదికలో రెండు విడతలుగా జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చుననే నిర్ణయానికి వచ్చి ఆ మేరకు సిఫార్సులు చేశారు. మళ్లీ ఇన్నాళ్లకు ఆ నివేదిక స్వరూపం బయటపడి ఏక కాలంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించడానికి తగిన కార్యాచరణ ఎలా ఉండాలనేది ప్రధానంగా చర్చించడమే ఈ కమిటీ ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నారు. ఒకేసారి జమిలి ఎన్నికలంటే కేంద్ర బలగాలు, ఎక్కువ సంఖ్యలో ఈవిఎంలు అవసరం. వాటికోసం అధిక వ్యయం తప్పదు. ఇలాంటి అంశాలే కాకుండా, రాజీనామాలు, ఉప ఎన్నికలు, హంగ్ సభలు, పార్టీ ఫిరాయింపుల వంటి అంశాలపై ఎలాంటి చట్టసవరణలు చేయాలి. రాజ్యాంగ సవరణల విషయంలో రాష్ట్రాలపాత్ర ఇవన్నీ చిక్కుముడులుగానే తారసపడతాయి. అంటే నల్లేరు మీద నడక కాదన్న మాటేగా! తాజా కమిటీ జమిలి ఎన్నికల అసాధ్యాన్ని ఏ మేరకు సుసాధ్యం చేయగలదో కొన్ని రోజులు వేచిచూద్దాం! ఒకపక్క కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ముందస్తుకు మొగ్గు చూపుతోందన్న వార్తలు, మరోపక్క ఎన్నికల సాగతీతకు దోహదపడే జమిలి సాధ్యాసాధ్యాల సిఫార్సుల కమిటీ కూర్పు ఒకదానికొకటి పొంతన కుదరని విన్యాసాలుగానే ద్యోతకమవుతోంది. మరోసారి ఇలాంటి ప్రస్తావనలు వచ్చినప్పుడు కానీ ప్రభుత్వ ఆలోచనలు బయటకు రావు. షరామామూలుగా సాగిపోయే ఇలాంటి అంశాల విషయంలో కామాలే కానీ ఫుల్‌స్టాప్‌లుండవని అర్థమై, అదొక రాజ్యాంగ ప్రహసనమని తేలడానికి ఎంతో కాలం పట్టదు. ఇక్కడ విచిత్రమేమిటంటే భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనిది మాజీ రాష్ట్రపతి ఆధ్వర్యంలో జమిలి సాధ్యాసాధ్యాలు నిర్ణయాక కమిటీ వేయడమే! ●

# అమెరికాపై చైనా ఆర్థిక విధానాల ప్రభావం!


బి. లలితానంద ప్రసాద్

సంవత్సరాల తరబడిగా అమెరికా ఆర్థిక విధానాలన్నీ చైనాని ఎదుర్కోవడంలో నిమగ్నమయ్యాయి. కేంద్రీకృతమయ్యాయని 2016లోనే అక్కడి ముగ్గురు ఆర్థిక శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ విషయాన్ని ద్వైపాక్షిక చైనా వాణిజ్య కారణంగా ఏ విధంగా అక్కడి పరిశ్రమలు చైనాకి తరలివెళ్లింది. పారిశ్రామికీకరణ తిరోగమనం పయనించింది. కీలక ఉత్పత్తులతోపాటు తయారీ రంగ ఉద్యోగ అవకాశాలు మరలిపోయాయో గమనించారు. దీనినే వారు 'చైనా షాక్'గా అభివర్ణించారు. పరిస్థితులు అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య విధానాలు, ప్రస్తుత అధ్యక్షుని నూతన పారిశ్రామిక విధానాలు అగ్నికి ఆజ్యం పోసినట్లు నిరూపిస్తున్నాయి. వారిరువురు చైనా తమ దేశానికి ప్రపంచంలోనే తీవ్ర సవాలు విసురుతున్నట్లు భావిస్తున్నారు. మొత్తంమీద కొంతలో కొంత ఈ చైనా షాక్‌ను, సవాళ్లను అధిగమించనున్నట్లు అంతకంతకు స్పష్టమవుతుంది. కానీ వారిని మరింతగా కల్లోల పరుస్తుంది 'ట్రంప్ షాక్' నుండి ఎలా బయటపడాలో తెలియక అక్కడఅంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనికి సంబంధించిన విశ్లేషణలు స్థానిక పత్రికల్లో ఇటీవల వచ్చాయి. అవి వాస్తవికంగా భవిష్యత్తు నిర్దేశంగా కనిపిస్తున్నాయి. అక్కడ అమెరికాలో చైనా షాక్‌కు సంబంధించిన చర్చలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. ఇది ఆశించినంత శక్తివంతమైనదా? అనే సందేహాలు ఉన్నాయి. దీన్నే మరో విధంగా ప్రపంచీకరణ షాక్‌గా వాస్తవానికి భావించాల్సి వస్తుంది. పశ్చిమ దేశాల్లోని తయారీ రంగపు ఉద్యోగ అవకాశాలు వర్ధమాన దేశాలకు తరలిపోవలసిన దానికి బదులుగా చైనాకి తరలిపోయాయి అనేది వాస్తవం. ఏమైనా 15 సంవత్సరాల క్రితమే చైనాషాక్‌కు ముగింపు ఉండాల్సిందని భావించారు. కానీ దాని రాజకీయ ప్రభావం శక్తివంతమైనది. ప్రస్తుత పరిస్థితి ఒకప్పటి కన్నా పూర్తిగా భిన్నమైనదిగా వారు గ్రహిస్తున్నారు. చైనా ఆర్థిక పరిస్థితి ఒకప్పటిలాగా లేదు. వృద్ధిరేటు గడచిన (జూన్) త్రైమాసికంలో 0.8 శాతం. ఇది ప్రభుత్వ వార్షిక అంచనాలకన్నా అతి తక్కువ. ధరలు, మాంద్యం, దగ్గరలో ఉన్నట్లు. అంటే ఎవరు ఏమీ కొనడం లేదని, కొత్త గృహాల అతిపెద్ద 100 కంపెనీల అమ్మకాలు గత నెలలో (జులై) 33 శాతం పడిపోయాయి. గత సంవత్సరంతో పోల్చినప్పుడు నిరుద్యోగ యువత ఇరవై శాతం. పర్యాటక రంగం తలకిందులయింది. ఈ సంవత్సరం మొదటి మూడు నెలల్లో కేవలం 52వేలు మాత్రమే అంతర్జాతీయ పర్యాటకులు పర్యటించారు ట్రావెల్ ఏజెంట్స్ ద్వారా. ఇది 2019లో మొదటి మూడు నెలల్లో 3.7 మిలియన్లు అంటే 37 లక్షల మంది విదేశీయులు పర్యటించారు. అప్పటి గణాంకాలతో పోలిస్తే ఇది అత్యంత తక్కువ. పీటర్సన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అధ్యక్షులు ఎస్ పోషణ్ ఈ మందగమనానికి కరోనా గాని లేక ఉక్రెయిన్ యుద్ధం కారణాలు కాదు అంటున్నారు. బదులుగా జిన్‌పింగ్ ఆర్థిక వ్యూహాలు, వాటి ప్రాధాన్యతలో స్వేచ్ఛమార్కెట్, అభివృద్ధి కన్నా రాజకీయాలు, పార్టీపర అంశాలు అధికంగా ఉండటానికి



చెల్లిస్తున్న మూల్యం ఇది. పోషణ్ ప్రకారం చైనీయులు 2015 లోనే అధిక రాజకీయ జోక్యం గమనించారు. దానితో పొదుపు పెంచారు. వినిమయం తగ్గించారు. అప్పటి నుండి వారి జిడిపిలో బ్యాంకు డిపాజిట్లు అత్యధికంగా 50 శాతం కలిగి ఉన్నాయి. వారి భయం అభద్రతలను ఎదుర్కొనేందుకు అని కొనసాగిస్తూ గృహస్తులు, చిన్నవ్యాపారస్తులు నగదు పొదుపులను ఎంచుకున్నారు. దీర్ఘకాల పెట్టుబడుల కన్నా ఫలితంగా వృద్ధి క్రమంగా దిగజారింది. పోషణ్ చైనా మందగమనాన్ని ఇదే స్థితిలో ఉన్న వెనిజుల, టర్కీ, రష్యా, హాంగేరీలలో భాగంగానే చూస్తున్నారు. అయితే ప్రభుత్వం ఆత్రంగా వృద్ధి కొరకు మార్కెట్ మిత్రత్వ విధానాలవైపు దృష్టి సారిస్తుంది. కానీ అక్కడ నాయకత్వస్థానం సుస్థిరం అవడంతో రాజకీయ జులుం ప్రబలడం కారణంగా ఆర్థిక అజమాయిషీతో కంపెనీలు బీటలు వారి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. త్వరలోనే అది ఆర్థికంపై రాజకీయం పైచేయితో వృద్ధి మందగించింది. ఒకసారి నిరంకుశ పాలన, సామాన్య గృహస్తులు విశ్వాసం కోల్పోతే అది తిరిగి పొందగలగడం దుర్లభం అంటూ వ్యాఖ్యానించారు. ఒకసారి పెద్దఎత్తున ఆర్థికంలో జోక్యం ఆరంభమైతే తిరిగి ఎప్పుడైనా అదే జరగవచ్చు అనేది స్పష్టం. అమెరికా చైనా గురించిన ఆందోళనలలో తరచూ గుర్తుకు వచ్చేది. గతంలో జపాన్ 1980లో, 1990లో తొలి సంవత్సరాల్లో ఆధిక్యత అనంతరం వారి సుదీర్ఘ తిరోగమనం. చైనా భవిష్యత్తు జపాన్‌లా ఉండదు. చైనా మరింత అధ్వానం అన్నారు. దీనిని నిర్ధారిస్తూ చైనా ఆర్థికం అప్పటి జపాన్‌లాగా అస్థిరం, గారికీ కొరత, రియల్ ఎస్టేట్ సమస్యలు, శ్రమశక్తి తగ్గి వయోవృద్ధులు పెరిగే డెమోగ్రాఫిక్ సమస్యలు వగైరాలు అనేకం. పైగా చైనాలోని నిరంకుశ కేంద్రీకృత పాలన వృద్ధి కొరత వలన సంభవించే పరిణామాలతో రగిలేటి సామాజిక ఉద్రిక్తతలకు తట్టుకోలేదు. అయితే రెండు చోట్ల ఒకే సామాజిక సమస్య అయిన జనాభాలో శ్రామికశక్తి తగ్గిపోవడం వలన ఆర్థిక అధికవృద్ధి నిలుపుకోగలగటం కొనసాగించడం కీలకం. ఈ సందర్భంగా అమెరికా క్రమంగా వృద్ధి దిశలో ఉండటం ఆశ్చర్యకరం. ఇది అంచనాలను మించి ఉంది. ద్రవ్యోల్బణం ఆశించిన దాని మించి తగ్గుతూ ఉంది. ఉద్యోగ అవకాశాలు మెరుగుఅవుతూ ఉన్నాయి. అయితే రుణసేకరణలో అమెరికా రేటింగ్ ట్రిబుల్ ఏ కోల్పోయింది. ఇది అతిపెద్ద రేటింగ్ ఏజెన్సీలు ఇచ్చేవి. అమెరికా సమస్య ఆర్థిక మౌలికఅంశాలకు మాత్రమే సంబంధించినది కాదు. అవి ఎలాగూ బలంగానే ఉన్నాయి. వారికి అసలు సమస్య రెండో షాక్. అందులోనే ఆదేశం కొట్టుమిట్టాడుతోంది. అది ట్రంప్ షాక్. అక్కడ దేశమంతా చూసింది. ప్రజాస్వామ్యం పేరుతోనే తనకు అందుబాటులో ఉన్న, వచ్చిన ప్రతి వ్యవస్థలని ఎంతగా దుర్వినియోగం చేసింది. తనకు అడ్డం వచ్చిన ఎంతటి ప్రజాస్వామ్య వ్యవస్థనైనా తుత్తునియలు చేయడంలో ఆయన సిద్ధహస్తుడుగా నిరూపించుకున్నారు. తన రిపబ్లిక్ పార్టీని కబ్జా చేసేశాడు. అన్ని కీలక పదవులలో తన వారిని నియమించుకున్నాడు. ఎంతటి అవినీతిపరుడైనా, నైతికతకు ఎంత తిలోదకాలు ఇచ్చినా తిరిగి మరల ఆయనే ఆ పార్టీ తరపున ఎంపికైతే అది గతఎన్నికల అప్పటికన్నా మించిన మరో సంక్షోభానికి దారి తీయవచ్చు. ఇంతవరకు అమెరికా చైనా షాకింగ్ ఎదుర్కొని నిలవగలిగింది. ఇక ఈ ట్రంప్ షాక్‌కు ఎలాంటి పరిష్కారాలు ఇప్పటివరకు కనిపించడం లేదని అక్కడ వారంతా ప్రస్తుతం ఎంతగానో బెంబేలెత్తుతున్నారు. ●

# జి-20 సదస్సుకు హాజరవుతున్న దేశాధినేతలు వీరే!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ అధ్యక్షతన జరిగే జీ20 సదస్సుకు అత్యధికదేశాల ప్రతినిధులు,అధినేతలు తమ రాకను ధృవీకరిస్తే మరికొందరు ఈసారి జీ20 భారత్ సదస్సుకు దుమ్మకొడుతున్నారు. ఆర్థికంగా సుసంపన్నంగా ఉన్న 20 దేశాల కూటమి సదస్సు రెండురోజులపాటు డిజిటల్ పరివర్తనం, వాతావరణ మార్పులు, ఆర్థిక సమృద్ధి, ఇతర కీలక గ్లోబల్ అంశాలపై చర్చించేందుకు అవకాశం ఉంది. అలాగే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపైనా, ఆహారభద్రత వివిధ అంశాలు కీలక ఎజెండాగా ఈ సదస్సు జరుగుతోంది. హాజరవుతున్న వివిధ దేశాల అధ్యక్షులను చూస్తే అగ్రరాజ్యం అధినేత జోబైడెన్ అధికారికంగా ధృవీకరించారు. ప్రధానిమోడీతో ఆయన ద్వైపాక్షిక భేటీ జరుపుతారు. జీ20 సదస్సులో కూడా ఆదివారంల్లో పాల్గొంటారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న ప్రభావాలపైనా చర్చలు జరుగుతాయి. అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకులపై ఈ యుద్ధం ప్రభావం ఉంటుందన్న అంశం చర్చకు రానున్నది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ జీ20 సదస్సుకు రావడంలేదన్న సంగతి తెలిసిందే. ఆయనకుబదులుగా చైనా ప్రతినిధిగా చైనా ప్రీమియర్ లీక్వియాంగ్ హాజరవుతున్నారు. జీ20 నేతల సదస్సుకు చైనా అధ్యక్షుడు హాజరుకాకపోవడం మొదటిసారి. జీ20 సదస్సు మొట్టమొదటిసారిగా 2008లో జరిగింది. కొవిడ్ కాలంలో రెండు పర్యాయాలు కూడా జిన్‌పింగ్ వర్చువల్‌గా హాజరయ్యారు. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ ప్రధాని హోదాలో సదస్సుకు వస్తున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ భారత్ పర్యటన ఖరారయింది. మూడుదేశాల పర్యటనకు వెళతారు. ఇండోనేసియా, ఫిలిప్పీన్స్‌దేశాల్లో పర్యటిస్తారు.కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రుడావు ముందు ఇండోనేసియాలోజరిగే ఆసియాన్ సదస్సుకు, ఢిల్లీలో జీ20 సదస్సులో పాల్గొంటారు. జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ కూడా తన రాకను ధృవీకరించారు. అలాగే జపాన్‌ప్రధాని ఫుమియో కిషిడా, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యూయోలు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ 9,10 భారత్‌లోనే ఉంటారు. జీ20 సదస్సులో పాల్గొనడంతోపాటు మోడీతో ద్వైపాక్షిక చర్చలుజరుపుతారు. ఇక సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ తన రాకను ధృవీకరించాల్సి ఉంది. దక్షిణాఫ్రికాఅధ్యక్షుడు సిరిల్ రాంఫోసా జీ20 భారత్ అధ్యక్షతకు పూర్తి మద్దతు ప్రకటించారు. బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. పరిశీలకుల హోదాలో ఆమె వస్తారు. ఇక టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డొగాన్, అర్జెంటీనా అధ్యక్షుడు అల్బర్టో ఫెర్నాండెజ్, నైజీరియా అధ్యక్షుడు బోలాటినుబు వస్తున్నారు. జీ20సదస్సులో పాల్గొనడంతోపాటు తమ దేశాలకు విదేశీ పెట్టుబడులు ప్రోత్సాహించేందుకు కూడా వారు చర్చలు జరుపుతారు. ఇక రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఈ సదస్సుకు హాజరుకావడంలేదు. అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు పుతిన్ ఉక్రెయిన్‌లో యుద్ధనేరాలకు పాల్పడుతున్నారని అరెస్టు వారెంట్ జారీచేసిన సంగతి తెలిసిందే. భారత్ పర్యటనలో అరెస్టు సమస్య ఉన్నందున ఆయనకు బదులుగా విదేశాంగమంత్రి సెర్గెయి లావ్రోవ్ జీ20 సదస్సుకు హాజరవుతున్నారు. అలాగే యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్, యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఛార్లెస్ మైఖెల్‌లు కూడా తమ రాకను ధృవీకరించాల్సి ఉంది. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రేడార్‌కూడా ఈసారి జీ20 సదస్సుకు హాజరుకావడంలేదు. అలాగే ఇటలీ ప్రధాని జియోర్జియా మెలోని, ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడోలు కూడా సదస్సుకు హాజరవుతారన్న ధృవీకరణ భారత్‌కు అందలేదు.

## 370 అధికరణం రద్దు కేసుపై తీర్పు రిజర్వుచేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని రద్దుచేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారించిన రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పును రిజర్వులో ఉంచింది. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకప్రయోజనాలు కల్పించే ఈ అధికరణం రద్దుపై అనేక సంఘాలు జమ్ముకాశ్మీర్‌లోని వివిధ పార్టీల నాయకులు సుప్రీంలో సవాల్‌చేస్తూ పిటిషన్లు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఈ పిటిషన్లను 16 రోజులపాటు విచారించింది.



2019 ఆగస్టు, ఐదు ఆరు తేదీల్లో జారీ అయిన రాష్ట్రపతి ఉత్తర్వులను సవాల్‌చేస్తూ అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2019 చట్టాన్ని కూడా వారు రాజ్యాంగ వ్యతిరేకమని అభ్యంతరాలు వ్యక్తంచేసారు. భారత లౌకికతత్వంపై దాడిచేయడమేనని, రాజ్యాంగంపై మోసపూరిత కుట్రలుచేస్తున్నారని, 2019 చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగంలోని మూడో అధికరణం పార్లమెంటుకు ఎలాంటి అధికారాలు ఇవ్వలేదని పిటిషన్లు వాదించారు. సమాఖ్య ప్రజాస్వామ్య రాష్ట్రాలను తక్కువ ప్రతినిధులున్న వేదికగా మార్చి కేంద్రపాలితప్రాంతంగా మార్చేందుకు ఎలాంటి అధికారం ప్రభుత్వానికి లేదని వాదించారు. ఇందుకు భిన్నంగా కేంద్రప్రభుత్వంకూడా జమ్ముకాశ్మీర్‌ను సమైక్యభారతావనిలో అంతర్భాగంచేసే భారతలోభాగం అని పేర్కొంది అధికరణం రద్దుచేసామని అంటున్నారు. సాధారణ స్థితి వచ్చిన వెంటనే జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు కూడా నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ రద్దు రాజ్యాంగ నిబంధనలప్రకారం జరిగిందా లేదా, 370వ అధికరణం రద్దుచేయడంతోనే జరిగిందా అని సుప్రీంప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం 370వ అధికరణం రద్దుచేసుకు ఉన్న మేధోతనంపై మదింపుచేసే న్యాయపరమైన సమీక్ష చేయవచ్చా అన్న ప్రశ్నలు ఉదయించాయి. నాలుగేళ్ల తర్వాత సుప్రీంకోర్టు ఈకేసును విచారణచేపట్టింది. 2020 మార్చినెలలో కోర్టు ఈ పిటిషన్లను విచారించింది. తదనంతరం ఒక విస్తృత ధర్మాసనానికి బదిలీచేసింది. ఐదుగురుసభ్యుల బెంచ్ అప్పటి చీఫ్‌జస్టిస్ బెంచ్ ఈ కేసు విచారణ తిరస్కరించింది. దీనితో అప్పటివరకూ ముగ్గురుసభ్యుల బెంచ్ మాజీ సిజెఐ రంజన్‌గొగోయ్ అధ్యక్షతన జరిగిన విచారణ తదుపరి ఐదుగురుసభ్యుల రాజ్యాంగధర్మాసనానికి ఈ కేసును బదలాయించారు.



## ఆదిత్య ఎల్1 రెండోదశ కక్ష్య పెంపు విజయవంతం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** సూర్యుడిపై అధ్యయనం కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 రెండోసారి భూకక్ష్య పెంపును విజయవంతంగా పూర్తి చేసింది. మంగళవారం తెల్లవారుజామున భూకేంద్రాల నుంచి ఆదిత్య ఎల్1లోని ఇంజిన్‌ను ఇస్రో శాస్త్రవేత్తలు మండించారు. భూమికి దగ్గర దూరం 282 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 40 వేల 225 కిలోమీటర్ల కక్ష్యలో శాటిలైట్ ప్రవేశించినట్లు ఇస్రో పేర్కొంది. బెంగళూరు, పోర్టు బ్లెయిర్, మారిషస్‌లోని ఇస్ట్రాక్ ఇస్రో గ్రౌండ్ స్టేషన్లు ఈ శాటిలైట్‌ను ట్రాక్ చేస్తున్నట్లు ఇస్రో ట్వీట్ చేసింది. ఈ నెల 10న తెల్లవారుజామున 2.30 గంటలకు తదుపరి ఉపగ్రహ కక్ష్య పెంపు ఉంటుందని ప్రకటించింది. ఇప్పటికే రెండుసార్లు ఆదిత్య ఎల్1 కక్ష్యను పెంచిన శాస్త్రవేత్తలు మరో మూడుసార్లు ఈ ప్రక్రియ చేపట్టి ఎల్1 పాయింట్‌కు ఉపగ్రహాన్ని మళ్లిస్తారు. ఇంకో రెండువారాల పాటు ఉపగ్రహం భూకక్ష్యలోనే పరిభ్రమిస్తుంది. ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశించిన లాగ్రాంజ్ పాయింట్1కు చేరుకునేందుకు ఈ ఉపగ్రహానికి మొత్తం 125 రోజుల సమయం పడుతుంది.

## జి20 సదస్సు ప్రపంచ నేతలకు 'అవతార్' వెల్‌కమ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జరిగే జి20 శిఖరాగ్ర సదస్సుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఢిల్లీ వేదికగా జరిగే ఈ సమావేశానికి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. సదస్సులో భాగంగా మదర్ ఆఫ్ డెమోక్రసీ' పేరుతో ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన తిలకించేందుకు వచ్చే దేశాధినేతను ఆహ్వానించేందుకు ప్రత్యేకో అవతార్'ను అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వేద కాలం నుంచి ఆధునిక యుగం వరకు




దేశ ప్రజాస్వామ్య సంస్కృతులను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నారు. టెక్స్ట్ కంటెంట్‌తో పాటు ఆడియో రూపంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇంగ్లిష్ సహా ఫ్రెంచ్ మాండరీన్, ఇటాలియన్, కొరియన్, జపనీస్ ఇలా 16 ప్రపంచ భాషల్లో ఆడియో ప్రదర్శన ఉండనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ఇతర ప్రతినిధులు రాగానే వారిని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన కృత్రిమ మేధ ఆధారితో అవతార్' ఆహ్వానించనుంది. ఎగ్జిబిషన్ ప్రాముఖ్యత గురించి అతిథులకు ఈ అవతార్ క్లుప్తంగా వివరించనుందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఇక ఎగ్జిబిషన్ ప్రాంగనం సెంట్రల్ హాల్‌లో హారప్పా బాలిక ప్రతిరూపాన్ని ఏర్పాటు చేయనున్నారరు. వాస్తవంగా ఈ హారప్పా బాలిక శిల్పం ఎత్తు 10.5 సెంటీమీటర్లు కాగా, ఈ ఎగ్జిబిషన్‌లో 5 అడుగుల ఎత్తు, 120 కిలోల బరువున్న శిల్పాన్ని ప్రదర్శించనున్నారు. ఇది పోడియంపై గుండ్రంగా తిరుగుతూ కనిస్తుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. దీంతో పాటు దేశ ఎన్నికల చరిత్రను కూడా ఇక్కడ ప్రదర్శించనున్నారు.

1951- 52లో తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పటి నుంచి 2019 లోక్‌సభ ఎన్నికల వరకు ఎన్నికల విధానాల్లో వచ్చిన మార్పులను ఈ ఎగ్జిబిషన్‌లో చూపించనున్నారు.

## వారణాసి నుంచి ప్రియాంక పోటీ!

### హైకమాండ్‌కు ప్రతిపాదించిన యుపి కాంగ్రెస్ చీఫ్



**లక్నో, సెప్టెంబరు 5:** సోనియా తనయ కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసినుంచి పోటీచేయాలనియుపి కాంగ్రెస్ కమిటీ అభిలషిస్తోంది. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఒకప్రతిపాదనను కూడా పంపించాలనినిర్ణయించినట్లు కొత్తగా నియమితులయిన పిసిసి చీఫ్ అజయ్‌రాయ్ అన్నారు. ఇప్పటికే పిసిసి చీఫ్ రాహుల్‌గాంధీ ఈసారి అమేథినుంచే పోటీచేస్తారని కూడాప్రకటించారు. రాయ్‌బరేలినుంచి సోనియా ఈ ముగ్గురు కూడా ఈసారి యుపినుంచే పోటీలో ఉంటారని వెల్లడించారు. వారణాసినుంచే పోటీచేసిన అజయ్‌రాయ్ గత మూడు ఎన్నికల్లోను ఓటమి చెందారు. 2014, 2019ఎన్నికల్లోప్రధానిమోడీపై ఆయన పోటీచేసారు. సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా 2009లో బిజెపి నేత మురళీమనోహర్‌జోషిపై పోటీచేసి ఓటమి చెందారు. ఇండియా కూటమి ఆవిర్భావంతోప్రతిపక్ష పార్టీలమధ్య ఐక్యత ప్రస్ఫుటం కావడంతో అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌లో ఈసారి కాంగ్రెస్ పవనాలు ఎక్కువ వీస్తాయన్న ధీమానను అజయ్‌రాయ్ వ్యక్తంచేసారు. ప్రస్తుతం వారణాసినియోజకవర్గంలోప్రధానిమోడీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 ఎన్నికలకుసైతం ఇదేస్థానంనుంచి పోటీలో ఉంటారని బిజెపి హైకమాండ్ చెపుతోంది. ప్రధాని మోడీపై బలమైన ప్రత్యర్థిని దించాలనిఅందుకే ప్రియాంకనున పోటీలోకి దించుతున్నట్లు తెలిపారు. 1991నుంచి వారణాసి బిజెపికి కంచుకోటగా నిలిచింది. 2004లో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో 1991, 1996, 1998, 1999 సంవత్సరాల్లోను మధ్యంతర ఎన్నికల్లోకూడా బిజెపి అభ్యర్థులే గెలిచారు. రాజేష్‌కుమార్ మిశ్రా సీనియర్ కాంగ్రెస్‌నేత 2004లో ఎన్నికయ్యారు. 2009నుంచి ఇక బిజెపియే గెలుస్తూ వచ్చింది. పూ ర్వా ం చ ల్ ప్రాం తంలో ఉన్న వారణాసి తూర్పు ఉత్తరప్రదేశ్‌నుంచి పశ్చిమ బీహార్‌వరకూ అత్యధిక హిందూ ధార్మిక ప్రభావాన్ని వ్యాప్తిచేస్తుంది. ప్రస్తుత పిసిసి చీఫ్ 53 ఏళ్ల రాయ్ మోడీకి వ్యతిరేకంగా 2014, 2019 ఎన్నికల్లో పోటీచేసారు. వరుసగా 75,614 ఓట్లు, 1,52,548 ఓట్లు సాధించారు. 2009లో కూడా ఎస్పీ అభ్యర్థిగా ఇదే స్థానంనుంచి పోటీచేసి 1,23,874 ఓట్లుసాధించారు. అయితే ఎమ్మెల్యేగా అజయ్‌రాయ్‌కు బాహుబలి అన్న పేరుంది. ఐదుసార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. అమేథిపై ఆయన మాట్లాడుతూ ఈసారి నియోజకవర్గ ప్రజలు రాహుల్‌ను అక్కడినుంచే పోటీచేయాలనికోరుతున్నారని, బిజెపి ఎంపి స్మృతి ఇరాని ఇచ్చిన హామీలుకూడా నెరవేర్చలేకపోయారని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. 2019 ఎన్నికల్లో అమేథినుంచే పోటీచేసి ఓటమి పాలయిన రాహుల్ కేరళలోని వాయనాడ్‌నుంచి ఎన్నికయ్యారు. బిజెపికి ప్రత్యామ్నాయాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, అది కాంగ్రెస్ పార్టీమాత్రమేనని రాయ్ అన్నారు. యుపిలో వచ్చే లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే ఎదుర్కొంటామని, అయినా కూడా కేంద్ర నాయకత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఉత్తరప్రదేశ్‌ను హైకమాండ్ విస్మరించలేదని, అదిపెద్ద రాష్ట్రంపై తమ పార్టీ ఎంతోప్రాధాన్యతతో ఉంటుందని చెప్పారు.రాహుల్; ప్రియాక, సోనియాలు రాష్ట్రంలో ఇక చురుకుగా పాల్గొంటారని చెప్పారు. నిరుద్యోగం, ధరలపెరుగుదల, అవినీతి పై రాష్ట్రవ్యాప్తపోరాటంచేస్తారన్నారు.విచిత్రం ఏంటంటే 80స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌లో కేవలం సోనియా గాంధీ ఒక్కరే హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యంత అధ్వాన్నమైన ఫలితాలను చవిచూసింది. కేవలం రెండుస్థానాలకే పరిమితం అయింది.

## ప్రత్యర్థులు కూడా నా గురువులే!: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఎంతో మంది మహానుభావుల నుంచి సమాజాన్ని ప్రేమించడం నేర్చుకున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీఆ తెలిపారు. వారితో పాటు ప్రత్యర్థులను కూడా గురువులుగా భావిస్తున్నానని అన్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.' దేశంలోని ఉపాధ్యాయులందరికీ నా శుభాకాంక్షలు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి అర్పిస్తున్నాను. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో ముఖ్యమైంది. మహాత్మ గాంధీ, నారాయణ గురు, గౌతమ్ బుద్ధుడు నా గురువులు. సమాజంలోని ప్రతి ఒక్కరి పట్ల కరుణ, ప్రేమ, సమానత్వం చూపాలనే జ్ఞానాన్నే వారి నుంచే పొందాను. అదే విధంగా నా ప్రత్యర్థులను కూడా గురువులుగా భావిస్తున్నాను. ఎందుకంటే దానికి ఒక కారణం ఉంది. వారి ప్రవర్తన, అబద్ధపు మాటల ద్వారా నేను



అనుసరిస్తున్న మార్గం కచ్చితంగా సరైనదేనని బోధిస్తుంటారు. అందుకే వారిని కూడా నా గురువులుగా భావిస్తున్నాను అని రాహుల్ తెలిపారు.

## ఢిల్లీ సిఎం భార్య సునీతాకేజ్రీవాల్‌కు సమన్లు జారీ

### రెండు నియోజకవర్గాల్లో ఓటరుగా నమోదుపై కోర్టులో ఫిర్యాదు దాఖలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతాకేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. రెండు వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఓటర్ల జాబితాలో ఆమె తన ఓటును నమోదు చేసుకున్నారని, తద్వారా ఆమె రిప్రజంటేషన్ ఆఫ్ పీపుల్స్ ఆక్ట్ (ఆర్‌పిఎ)ను ఉల్లంఘించారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే సునీత కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేస్తూ నవంబరు 18వ తేదీలోపు కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. నిందితురాలు సునీతా కేజ్రీవాల్ వ్యతిరేకంగా ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని కోర్టు భావిస్తున్నదని గత వారం జారీ చేసిన ఉత్తర్వులో తీస్‌హజారీ కోర్టు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ అర్జిందర్ కౌర్ పేర్కొన్నారు. కోర్టుకు ఇద్దరు సాక్ష్యులు సమర్పించిన ఓటర్ల జాబితా ప్రకారం.. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్ పేరు ఢిల్లీలోని చాందినీ చౌక్ నియోజకవర్గం, ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ నియోజకవర్గాల్లో కనిపించింది. ఈ కేసులో ఫిర్యాదుదారుడు బిజెపి ఢిల్లీ శాఖ కార్యదర్శి హరీశ్‌ఖురానా. ఢిల్లీలోని చాందినీచౌక్, ఘజియాబాద్‌లోని సాహిబాబాద్ నియోజకవర్గాల్లో సునీతాకేజ్రీవాల్ ఓటరుగా నమోదు చేసుకోవడం చట్టవిరుద్ధమని ఈ మేరకు తాను 2019లో కోర్టులో దరఖాస్తు దాఖలు చేసానని హరీశ్ ఖురానా అన్నారు. ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఆయన భార్య ఐఆర్‌ఎస్ అధికారులయి ఉండి ఇటువంటి నేరానికి పాల్పడడం క్షమించరాని విషయమని హరీశ్ అన్నారు. దేశంలో వన్ నేషన్ వన్ ఓటర్ కార్డు అనే అమలవుతున్న విషయం కూడా వారికి తెలుసని ఆయన అన్నారు. ఢిల్లీ కోర్టు వివిధ సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకిస్తూ.. నిందితురాలికి సమన్లు జారీ చేసేముందు ఎటువంటి స్పష్టమైన కారణాలు చెప్పాల్సిన అవసరం లేదని, మేజిస్ట్రేట్ ప్రాథమిక సాక్ష్యాధారాలపై దృష్టి సారించి సమన్లపై ఉత్తర్వు జారీ చేస్తారని పేర్కొన్నది.

## షార్ట్‌కట్ కోసం.. గ్రేట్‌వాల్ ఆఫ్ చైనానే తవ్వేసిన ఘనులు!

**చైనా, సెప్టెంబరు 5:** గోడ అంటేనే అడ్డంకి.. అదే ఏకంగా 21,196 కిలోమీటర్ల గోడ ఉంటే..అందుకే ఈ అడ్డంకులను తొలగించి ముందుకు వెళ్లడమే కర్తవ్యం అనుకున్నారో ఏమో, ఏకంగా చారిత్రక గ్రేట్ వాల్‌నే ఓ చోట తవ్వేశారు కొందరు ఘనులు. ఈ ఘటన చైనాలోని ఉత్తర షాక్సి ప్రావిన్స్‌లో చోటు చేసుకుంది. ఈ ప్రావిన్స్‌లోని యూయు కౌంటీ వద్ద యాంగ్‌క్యాన్హె టౌన్‌షిప్ సమీపంలో గ్రేట్‌వాల్‌ను తవ్వేసినట్లు ఆగస్టు 24వ తేదీన అధికారులకు సమాచారం అందింది. అధికారులు తక్షణమే అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. ఓ 38 యేళ్ల వ్యక్తి, 55యేళ్ల మహిళ కలిసి యంత్రాల సాయంతో గ్రేట్‌వాల్‌కు ఉన్న గ్యాప్‌ను పెంచేందుకు భారీగా తవ్వినట్లు తేలింది.

## తనశాఖను మరిచిపోయిన బీహార్ సిఎం

**పాట్నా, సెప్టెంబరు 5:** రాష్ట్రముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన శాఖను తానే మరిచిపోయారు. రాష్ట్రానికి ఆయే హోంమంత్రిగా వ్యవహరిస్తున్నా ఆ విషయం మరిచిపోయి హోంమంత్రిని పిలవండి అంటూ ఒక కార్యక్రమంలో పట్టుబట్టారు. దీనితో ఆ కార్యక్రమంలో అందరూ గందరగోళ్ళానికి కారణమయ్యారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన జనతా దర్బార్ కార్యక్రమానికి సీఎం నితీష్ హాజరయ్యారు. ఆ సమావేశానికి కొందరు మంత్రులు ఉన్నతాధికారులుకూడా వచ్చారు. రాష్ట్ర హోంమంత్రిని నావద్దకు పిలవండి ఆయనతో నేను మాట్లాడాలి. ఇప్పుడే ఫోన్‌చేయండి అని అధికారిని ఆదేశించారు. దీంతో ఒక్కసారిగా ఆ అధికారి గందరగోళానికి లోనయ్యారు. ఎవరికిఫోన్ చేయమంటారు అని రెండుసార్లు సీఎంను అధికారి అడిగారు. వినంగుచెందిన నితీష్ ఎదురుగా కూర్చున్న మరో మంత్రి విజయ్ చౌదరిని చూపిస్తూ హోం మంత్రిని పిలవండి నాపక్కన కూర్చో మను అన్నారు. దీనితో



సదు అధి కారి విజయ్ చౌద రికి ఫోన్‌చేసి నితీష్‌కు ఇచ్చారు. అంతలోనే మీరు ఎవరికి ఫోన్‌చేసారు. ఆయన కాదు అంటూ మరోసారి తడబడ్డారు. దీనితో నితీష్‌పై నెట్టింట తెగ ట్రోలింగ్ ఝురిగింది. నితీష్‌కుమార్ హోంశాఖను తన వద్దనే ఉంచుకున్న సంగతి తెలిసిందే.


## ఉదయనిధి వ్యాఖ్యలపై సుప్రీంకు మేధావుల లేఖ

### తక్షణ చర్యలకు ఆదేశించాలని 262 మంది విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపట్ల దేశవ్యాప్త నిరసనలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. 262 మంది దేశంలోని వివిధ రంగాల నిపుణులు మాజీ న్యాయమూర్తులు, అధికారులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖరాపసారు. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాని నిర్మూలించాలన్న వ్యాఖ్యలపట్ల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎస్ఎన్ ధింగ్రా మాట్లాడుతూ స్టాలిన్ విద్వేషపూరిత ప్రసంగంచేయడమే కాకుండా కనీసం క్షమాపణ చెప్పేందుకు కూడా సానుకూలంగా లేరనిపేర్కొన్నారు. 262 మంది మేధావులు తమ లేఖలో స్టాలిన్ వ్యాఖ్యలపట్ల ఎంతో ఆందోళన చెందామని ఇలాంటి వ్యాఖ్యలు విద్వేషకర ప్రసంగాలకిందకే వస్తాయని, భారత రాజ్యాంగం భారత్ ఒక లౌకిక రాజ్యమని చెపుతున్న అంశాన్ని తొక్కిపెట్టినట్లవుతుందని అన్నారు. దేశ లౌకికతత్వాన్ని పరిరక్షించేందుకు ఇలాంటి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఎలాంటి జాప్యం జరిగినాపరిస్థితులు తీవ్రస్థాయికి మారతాయని, ఆ తర్వాత కోర్టుధిక్కారం కిందకు కూడా వస్తుందని మేధావులు పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉదయనిధిపై చర్యలు తీసుకునేందుకు నిరాకరించిందని, కోర్టు ఉత్తర్వులను ధిక్కరించిందని, న్యాయవ్యవస్థను సైతం ఖాతరుచేయలేదని వారుపేర్కొన్నారు. అందువల్లనే సుప్రీంకోర్టు సుమోటోగా జోక్యంచేసుకుని చర్యలు తీసుకోవాలని, రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోని వైనంపై ప్రశ్నించాలని కోరారు. అలాగే విద్వేష ప్రసంగాలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా శాంతి సామరస్య వాతావరణం నెలకొనాలంటే సుప్రీంకోర్టు వెంటనే తక్షణ చర్యలకు ఆదేశించాల్సి ఉందని అన్నారు. తమిళనాడులోప్రగతిశీల రచయితలు, కళాకారుల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ సనాతన ధర్మం అంటే కరోనావైరస్, మలేరియా, డెంగ్యూ వంటిదేనని, వీటిని వ్యాప్తిచేయకూడదని, వెంటనే నిర్మూలించాలని వ్యాఖ్యానించారు.

## 50% కోటా పరిమితి ఎత్తివేయాల్సిందే: శరద్ పవార్



**ముంబై, సెప్టెంబరు 5:** రిజర్వేషన్లలో తమకు ప్రత్యేక కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ మరాఠాలు మరోసారి ఆందోళనలు చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో కోటాపై ఇప్పటి వరకు ఉన్న 50శాతం పరిమితిని ఎత్తివేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ డిమాండ్ చేశారు. ఇతర వెనకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లను సమకూర్చాలంటే ఇప్పుడున్న దానికి అదనంగా 15-16 శాతం పెంచాలన్నారు. మరాఠా కోటాపై జరుగుతోన్న ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్న నేపథ్యంలో శరద్ పవార్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' ఒబిసి కోటాలో ఎక్కువ మంది లబ్ధిదారులను చేర్చడం వల్ల ఆ వర్గాల్లోని పేదలకు మరింత అన్యాయం జరుగుతుందని కొంతమంది చెబుతున్నారు. ఈ వాదనను విస్మరించొద్దు. ఇప్పుడున్న 50శాతం పరిమితిని ఇందుకున్న ఏకైక మార్గం. ఒబిసి, ఇతర వర్గాల మధ్య విభేదాలు ఉండకూడదు' అని శరద్ పవార్ పేర్కొన్నారు. ఇక విపక్ష కూటమి కార్యాచరణపై మాట్లాడిన ఆయన, ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అధినేతలు బుధవారం సమావేశం కావాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయించారన్నారు. విద్య, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మహారాష్ట్రలో ఆందోళనలు మరోసారి తీవ్ర రూపం దాల్చాయి. సెప్టెంబర్ మూడో వారంలో నిర్వహిస్తోన్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే ఈ బిల్లు పెట్టాలని డిమండ్ వస్తోంది పలుచోట్ల పోలీసులు లాఠీఛార్జీలు చేయడంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా కుల గణనపై, 50శాతం రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేయడంపై ఇండియా భేటీలో చర్చించామని పార్లమెంటులోనూ ఈ అంశాలను ప్రస్తావిస్తామని శరద్ పవార్ పేర్కొన్నారు. అటు శివసేన అగ్రనేత ఉద్ధవ్ ఠాక్రే కూడా మరాఠా కోటాను డిమాండ్ చేశారు.

## ఐక్యరాజ్యసమితి నిపుణుల వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత్

**ఇంఫాల్, సెప్టెంబరు 5:** మణిపూర్ హింసపై ఐక్యరాజ్యసమితి నిపుణుల బృందం చేసిన వ్యాఖ్యలు అసమంజసం, ఊహాజనితమైనవని, అవి తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని ఐక్యరాజ్యసమితిలోని భారత బృందం పేర్కొంది. ఐక్యరాజ్యసమితిలోని మానవ హక్కుల హైకమిషనర్ స్పెషల్ ప్రొసీజర్ బ్రాంచ్ ఆఫీస్ విడుదల చేసిన



ఓ నోట్‌పై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధుల బృందం స్పందించింది. మణిపూర్‌లో పరిస్తితి నిలకడగా, ఉందని వెల్లడించింది. ప్రభుత్వం అక్కడ శాంతి, సుస్థిరతను కాపాడేందుకు అవసరమైన చర్యలు మొత్తం తీసుకుంటోందని పేర్కొంది. 'ప్రభుత్వం భారత పౌరుల మానవ హక్కులను కాపాడటానికి కట్టుబడి ఉంది. మణిపూర్‌లో కూడా అదే చేస్తోంది.తాజాగా ఐక్యరాజ్యసమితి నిపుణులు న్యూస్ రిలీజ్‌ను పూర్తిగా తిరస్కరిస్తున్నాం. ఇది అసమంజసంగా ఉండడంతో పాటు, ఊహాజనితమైంది. తప్పుదోవ పట్టించేదిగా ఉంది. అక్కడి పరిస్థితిపై, ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలపై ఏమాత్రం అవగాహన లేకుండా చేస్తున్న మోసం' అని జెనీవాలోని ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధి బృందం ఘాటుగా పేర్కొంది. ఇటీవల ఐక్యరాజ్యసమితి నిపుణుల బృందం భారత్‌లోని మణిపూర్‌లో తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలు, దాడులపై ఆందోళన వ్యక్తంచేస్తూ ఓ నివేదిక విడుదల చేసింది. వీటిల్లో లైంగిక హింస, హత్యలు, గృహదహనాలు, బలవంతపు వలసలు, వేధింపులు, వివక్ష వంటి అంశాలను ప్రస్తావించారను. ఈ నివేదికను ఎస్‌పిఎంహెచ్ విడుదల చేసింది.

## జిల్ బైడెన్‌కు కొవిడ్ పాజిటివ్

**వాషింగ్టన్, సెప్టెంబరు 5:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సతీమణి, ప్రథమ మహిళ జిల్ బైడెన్ కొవిడ్ బారినపడ్డారు. ఆమెకు వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు అగ్రరాజ్య అధ్యక్ష భవనం శ్వేతసౌధం వెల్లడించింది. అయితే ఆమెకు స్వల్ప లక్షణాలే ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె డెలావెర్‌లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు వైట్‌హౌస్ తమ ప్రకటనలో పేర్కొంది. కాగా జిల్ బైడెన్‌కు పాజిటివ్ అని తెలియగానే అధ్యక్షుడు జో బైడెన్ కూడా కొవిడ్ పరీక్షలు చేయించుకున్నట్లు శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ వెల్లడించారు. ప్రస్తుతానికి ఆయనకు వైరస్ నెగెటివ్‌గానే నిర్ధారణ అయినట్లు తెలిపారు. అధ్యక్షుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పరీక్షించి ఎప్పటికప్పుడు కొవిడ్ పరీక్షలు చేయనున్నారని తెలిపారు. గత శనివారం బైడెన్ దంపతులు ఫ్లోరిడాలోని హరికేన్ ఐడాలియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఆ తర్వాత వీరిద్దరూ డెలావెర్‌లోని బీచ్ హౌస్‌కు చేరుకున్నారు. జిల్ బైడెన్ మాత్రం డెలావెర్‌లోనే ఉండిపోయారు. అక్కడే ఆమె స్వల్ప అనారోగ్యానికి గురవడంతో పరీక్షలు చేయగా కొవిడ్ పాజిటివ్‌గా తేలింది.

# లాభాల్లో ఉన్న సింగరేణిని కష్టాల్లోకి నెట్టిన సిఎం కెసిఆర్

## రామగుండం మెడికల్ కళాశాలలో 25శాతం సింగరేణికి సీట్ల వాటా

## ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటు వరకు లాభాల్లో వున్న సింగరేణిని బకాయిలు వసూలు చేయకుండా కష్టాల్లో కెసిఆర్ నెట్టి వేశారని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపంచారు. గాంధీభవన్‌లో మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ కార్మికులకు వేతన బకాయిలు 23 నెలలుగా పెండింగ్‌లో వుంచినది ఈ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. వేతనబకాయి చెల్లింపు కోసం ఇప్పటికే కోలిండియా ఐదు ఉత్తర్వులు జారీచేసినా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ వేతనాల విషయంలో ఉలుకు పలుకు లేకుండా వుందని విమర్శించారు.సింగరేణికి చెందిన రూ. 2200కోట్ల లాభంలో రూ.750 కోట్లు కార్మికులకు వాటా పంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం సింగరేణిని తనకు నచ్చినరీతిలో నిర్వహిస్తుందని దానిని బాగోగులు కార్మికులు సంక్షేమం పట్టించుకోవడలేదని విమర్శించారు. జెన్‌కో నుంచి ట్రాన్స్‌కో నుంచి20వేల కోట్ల రూపాయల బకాయిలు రావాల్సి వుంది. తెలంగాణ ఏర్పాటు అనంతరం 3450 కోట్ల బ్యాంకు బాండ్లతో లాభాల్లో ఉండగా ఇపుడు బకాయిలు వసూలు చేసుకోని కష్టాల్లోకి నెట్టివేశారు. కాంగ్రెస్ హయాంలో 65వేల మంది కార్మికులు వుండగా ఇప్పుడు 42వేలకు కార్మికుల సంఖ్యను కుదించివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో సింగరేణికి 400 కోట్లు కేటాయించి లాభాల బాటలోకి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. రామగుండం మెడికల్ కాలేజి సింగరేణి నిధులతో ఏర్పాటు చేస్తున్నారు కనుకన అక్కడ 25 శాతంసీట్లు కార్మికుల పిల్లలకు రిజర్వు చేయాలని జీవన్ డిమాండ్ చేశారు. బిజెపి సంకుచితత్వాన్ని మానుకోవాలని ఆయన హితవు చెప్పారు.

# ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో హుస్నాబాద్ చిన్నారులకు స్థానం

**హుస్నాబాద్,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో హుస్నాబాద్ పట్ట ణానికి చెందిన చిన్నారులు ఆరోహి (7),ఆరోషి(3)లు ప్రతిభ కనబర్చి రికార్డులో స్థానం సంపాదించుకున్నారు.వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ పట్ట ణానికి చెందిన కావ్య సురేష్‌లు బేకరిని నడిపిస్తూ జీవ నంసాగి స్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు కరోనా సమయంలో పాఠశాలలు మూసి వేయడంతో తమ పిల్లలకు ఏదో ఒకటి నేర్పించాలనే ఉద్దేశంతో తన తల్లితండ్రులు పెద్ద కూతురు ఆరోహినికి ప్రతీ



చిన్నారులకు సర్టిఫికెట్‌లు అందించి అభినందిస్తున్న మంత్రి హరీశ్‌రావు

రోజు మూడు నుండి ఐదు చొప్పున ప్రపంచ దేశాల రాజదానులను వారి కూతురికి చెప్తు రాయించగా కొద్ది రోజులలోనే 190 దేశాల యొక్క రాజదానులను నేరా ్చరు.ఇలా చిన్న వయస్సు లోనే నేర్చుకున్న వారి కూతురు ప్రతిభను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో రికార్డు కావాలని తన తల్లి కావ్య ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు.ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు వారు ఇటీవల టైమర్ పెట్టి ప్రశ్నలు అడగగా 5నిమిషాల 30 సెకన్‌లలో 195 దేశాల రాజధానుల పేర్లు చెప్పి రికార్డు సృష్టించి బుక్‌లో స్థానం దక్కించుకుంది.ఇక తన చిన్న కూతురు ఆరోషి సైతం దేశంలోని రాష్ట్రాలు వాటి రాజదానుల పేర్లను 1నిమిషం 28 సెకన్‌లలో చెప్పడంతో పాటు స్వాతంత్ర్య సమరయోదుల పేర్లను నాలుగు నిమిషాలలో చెప్పి అందరిని అబ్బుర పరచి రికార్డు సాధించారు. చిన్న వయ స్సు లోనే రికార్డులో స్థానం దక్కించుకున్న చిన్నారులను హుస్నాబాద్ ఎమ్మె ల్యే వొడితల సతీష్‌కుమార్, మంత్రిహరీశ్‌రావులు సర్టిఫికెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాలతో అప్రమత్తం

## ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీడీసీఎల్ సిఎండి రఘుమారెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వర్షాలు పడే సమయంలో ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాల సమయంలో స్టే వైర్, విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫర్మర్లకు దూరంగా ఉండాలని తెలిపారు. నీటిలో, రోడ్ల మీద విద్యుత్ తీగలు పడితే దాన్ని తొక్కడం, వాహనాలు నడపడం చేయవద్దని, దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులఉు ఉన్నట్లయితే పరికరాలను ఆఫ్ చేసి తమకు తెలియచేయాలని పేర్కొన్నారు. విద్యుత్ ఫిర్యాదులనఉు కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకు రావాలని తెలియచేశారు. లోతట్టు ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లలో వరద నీరఉు చేరితే వెంటనే తమ సిబ్బందికి తెలియచేయాలని సూచించారు.

# బిజెపి-బిఆర్‌ఎస్‌లు ఒక్కటేనని రాష్ట్రమంతా భావిస్తోంది

## ఫాంహౌజ్ ఘటన తర్వాత ఏం జరిగిందో అర్థం కావడంలేదు

## ఈటల, కోమటిరెడ్డి వంటి వారు భవిష్యత్‌ను నిర్ణయించుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తనకు సస్పెన్షన్ కొత్తకాదని.. తాను ఏనాడూ బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడ లేదని.. తెలంగాణ ప్రజల కోసం ఎన్ని సార్లయినా సస్పెన్షన్ గురవుతానని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల బిజెపి ఆయన్ను సస్పెండ్ చేసిన నేపథ్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ ప్రజలతో బిజెపి ఎందుకు మమేకం కావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ మాట్లాడిన బిజెపి -బిఆర్‌ఎస్ కలిసిపోయాయని అనుకుంటు న్నారని ..మెయినాబాద్ ఫాంహౌస్ ఘటన తర్వాత ఏంజరిగిందో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.ఈటెల రాజేందర్‌ను తాను బిజెపిలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశానని కెసిఆర్‌ను ఓడించడానికి బిజెపిలోకి వచ్చిన ఈటెల, కోమటిరెడ్డిలాంటి వారు ఇప్పటికైనా బిజెపిలో జరుగుతున్న పరిస్థితిని గమనించి తమ భవిష్యత్ నిర్ణయించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. బిజెపి కేంద్ర,రాష్ట్ర నాయత్వం దృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నాయని గ్రామీణ ప్రాంతాలోన్ల ఓట్లు రావని తెలిసి కార్యకర్తలను తెలంగాణ అధ్యక్షులు కిషన్‌రెడ్డి మభ్య పెడుతున్నారని బిజెపి కార్యకర్తలు అబద్దాలవెంట పరగెత్త వద్దని సూచించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని క్రింద కూర్చోబెట్టి వార్డు మెంబర్ కూడా కాని వ్యక్తి ఎన్నికలోన్ల ఎలా పోటీ చేయాలో చెప్పే పరిస్థితి బిజెపిలో ఉందన్నారు. బండి సంజయ్ ఆధ్వర్యంలో పార్టీ బలపడుతుంటే అనవసరంగా అధ్యక్షున్ని మార్చి వారంతటవారే పరిస్థితి దిగదార్చారన్నారు. ఉద్యమకారులు ఇప్పటికైనా ఏకమై కెసిఆర్ అవినితిపై కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# నా ప్రమాణస్వీకారానికి ఏర్పాటు చేయాలి

## అసెంబ్లీ కార్యదర్శికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ వినతిపత్రం అందజేత



అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులను కలిసి డికె అరుణ వినతి పత్రం అందించిన తర్వాత మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వం వీలైనంత తొందరగా నా ప్రమాణస్వీకారానికి ఏర్పాటు చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. మంగళవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తనను ఎమ్మెల్యేగా పరిగణించి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి ఏర్పాటు చేయాలని అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులను కలిసి డికె అరుణ వినతి పత్రం అందించారు. అదేవిధంగా స్పీకర్ కార్యాలయంలో సైతం వినతి పత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గద్వాల అసెంబ్లీ ఎన్నిక గెలిచిన అభ్యర్థి అఫిడవిట్‌పై పిటిషన్ వేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటిస్తూ తనను ఎమ్మెల్యేగా హైకోర్టు తీర్పు ఇచ్చిందని, కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. తెలంగాణ గెజిట్ నోటిఫికేషన్‌లో తన పేరు ప్రచురించాలని చెప్పిందన్నారు. అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీకి వినతి పత్రం అందించామన్నారు. స్పీకర్ అందుబాటులో లేరని, స్పీకర్ కార్యాలయంలో లేఖ ఇచ్చినట్లు, ఫోన్ కూడా స్పందించడం లేదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, సిఎస్, అసెంబ్లీ సెక్రటరీలకు ఆదేశాలు ఇచ్చారన్నారు. వీలైనంత తొందరగా నా ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని, వెంటనే తన ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేయాలన్నారు. సుప్రింలో కృష్ణమోహన్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై డికె అరుణ స్పందిస్తూ, కోర్టులో మా లాయర్లు చూసుకుంటారన్నారు. హైకోర్టును నిర్లక్ష్యంగా చూసారని, ఇక్కడ ఎప్పుడు కౌంటర్ వేయకుండా సుప్రింకోర్టుకు వెళ్లారన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కేసును తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. 2019లో డిసెంబరులో పిటిషన్ వేశానని, అప్పటి నుంచి ఎందుకు కౌంటర్ దాఖలు వేయలేదన్నారు. అప్పటి నుంచి హైకోర్టును ఆశ్రయించకుండా ఇప్పుడెందుకు వెళ్లారని ప్రశ్నించారు.

# మధుయాష్కీపై దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

## కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాత వార్త:** మాజీ పార్లమెంటు సభ్యు లు, తెలంగాణ పోరాట యోధులు మధు యాష్కిపై జరుగుతున్న దుష్ప్ర చారాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి తరు పున తీవ్రంగా ఖండిస్తున్న ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా దరఖాస్తున్న చేసుకున్న తరువాత జరుగుతున్న పరిణామాలు దృష్టిలో ఉంచుకుని ఈ విషయం తెలియజేయవలసి వస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా దరఖాస్తుచేసుకున్న మాత్రాన అగ్రకులాల వారు ఇలాంటి దుష్రష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈవిషయమై కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు చెందిన తాము అంతా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అన్ని రాష్ట్రాలలో స్క్రీనింగ్ కమిటీలల ప్రచార కమిటీ చైర్మన్‌ఉండటం సర్వసాధారణం. కానీ తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాలకు చెందిన మధుయాష్కిగౌడ్‌ను స్క్రీనింగ్ కమిటీలో వేయనప్పుడు మాట్లాడని వారు ఇప్పుడు మాట్లాడటాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఇది దొరల దురహంకారానికి ఒక మచ్చుతునక అన్నారు. తెలంగాణ పోరాటంలో తన వంతు పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధనలో కృషి చేసిన బలహీన వర్గాలపై అవాకలు చెవాకులు పేలితే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈవిషయంపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వెంటనే ఖండించాలని, లేకపోతే అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లవలసి వస్తుందన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపినందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రాష్ట్రంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తాయని, వచ్చే మూడు రోజులు పాటు వర్షాలు కొనసాగుతున్నందున ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్టం కలుగకుండా అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి పరిస్థితులను సిఎస్ సమీక్షించారు. ఇప్పటికే వివిధ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండి ఉన్నాయని, ఆయా చెరువులకు గండ్లు పడటం తెగిపోకుండా ఉండేందుకు తగు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉధృతంగా ప్రవహించే కాజ్ వే లు, కల్వర్టులు వంతెనలు వద్ద ముందు జాగ్రత్త చర్యగా తగు భద్రతా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. భారీ వర్షాలు, వరదలతో జరిగే నష్టాన్ని నివారించేందుకు సంబంధిత మండల స్థాయి రెవెన్యూ, పిఆర్ తదితర అధికారులతో రెగ్యులర్‌గా టెలి కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షించాలన్నారు. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాలోన్ల తగు సహాయ కార్యక్రమాలకి స్థానిక అగ్నిమాపక, పోలీసు బృందాలను మోహరించాలని కోరారు. వర్ష, వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వరద భాధిత కుటుంబాలకు సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, బాధితులకు ఆహారం, మంచినీరు, వైద్య తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల్లో తగు ముందస్తు ఏర్పాట్లను చేయడంతో పాటు, మ్యాన్ హోళ్లపై కప్పులు తెరువకుండా నగర వాసులను చైతన్య పరచాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్సులో డిజిపి అంజనీకుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రజత్‌కుమార్, అరవింద్‌కుమార్, సునీల్ శర్మ, పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ కర్యాదర్శి రాహుల్‌బొజ్జ, ఫైర్ సర్వీసుల శాఖ డిజి నాగిరెడ్డి, జలమండలి ఎండి దానకిషోర్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌లు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలబడాలి

## టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## కొడంగల్ మానకొండూర్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు అండగా కాంగ్రెస్ శ్రేణులు నిలవాలని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మానకొండూర్, కొడంగల్ నియోజకవర్గం నుంచి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరినారు. మానకొండూర్ నియోజకవర్గం నుంచి ఇల్లంతకుంట మండలం మాజీ ఎంపిటిసి ఐలయ్య, ఎంపిటిసిలు స్వప్న కరుణాకర్ రెడ్డి, సుమలత మల్లేశం, సర్పంచ్ కరుణ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కేశవరెడ్డి, యాదగిరి, సింగిల్‌విండో డైరెక్టర్లు భాస్కర్‌రెడ్డి, నవీన్‌రెడ్డిలకు కండువా కప్పి పార్టీలోకి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ వరద తాకిడికి గురయ్యే లోతట్టు ప్రాంతాల బాధిత ప్రజలకు నిత్యవసరాలు ఇబ్బంది లేకుండా అందచేసే బాధ్యత కాంగ్రెస్ శ్రేణులు తీసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్ తో సహా మారుమూలగ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్త వరదబాదితుడికి సహాయం చేసేందుకు అప్రమత్తంగా వుండాలని కోరారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే బాధ్యత కూడా స్వీకరించాలని ఆయన కోరారు.



మంగళవారం బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

# విశ్వనగరంలో జల విలయం

## టిపిసిసి చీఫ్ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** నువ్వు నిర్మించిన విశ్వనగరం జల విలయంతో విలవిలలాడుతోంది... పండుటాకులా వణికి పోతుంది అని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జనవాసాలు జలమయం అవడం కొంత మంది నాలాలో పడి గల్లంతు అవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనపై తీవ్ర విమర్శల బాణాలను ఎక్కుపెట్టింది. అందులో భాగంగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కెటిఆర్ ఇపుడెక్కడ అని ప్రశ్నించారు. హైటెక్ హంగుల వీడియోలు,ఫోటోలు పెట్టి సోషల్ మీడియాలో భ్రమలు కల్పించే కెటిఆర్ .. ఇపుడెక్కడ? మనిషి కనిపించడంలేదు.. మాట వినిపించడంలేదే...!! అని ట్వీట్ చేశారు.

# అనుమానాస్పదస్థితిలో మాజీ సర్పంచ్ మృతి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని టేకూర్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హద్నూర్ పోలీసుల కథనం ప్రకారం... టేకూర్ గ్రామానికి చెందిన నర్సింలు (52) భార్య అనసూయ రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని తన తల్లి అంజమ్మతో కలిసి బీరంగూడకు తమ బంధువుల ఇంటికి వెళ్లారన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న నర్సింలుకు ఏం జరిగిందో తెలియదు కాని భార్య పలు మార్లు ఫోన్ చేసినా సమాదానం కరువైందన్నారు. గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కూలీ డబ్బుల కోసం నర్సింలు ఇంటికి చేరుకుని తలుపులు తట్టినా ఉలుకు పలుకు లేకపోవడంతో తలుపుల సందులో నుంచి గమనించగా నర్సింలు జీవశ్చవంలా పడి ఉండటంతో గ్రామంలో విషయం దహనంలా వ్యాపించింది. గ్రామస్థులు నర్సింలు కుటుంబ సభ్యులకు, హద్నూర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాము నాయుడు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు నర్సింలు భార్య అనపూయ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



నర్సింలు (ఫైల్)

# ఉపాధ్యాయుల బదలీలకు 6,864 కొత్త దరఖాస్తులు

## 72,341 మంది ఎడిట్ ఆప్షన్ వినియోగం

## 10వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు


## 60వేల మందికి బదలీలకు అవకాశం

## ప్రారంభమైన బదలీలు, పదోన్నతుల ప్రక్రియ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కొత్తగా ఆదివారం నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. మంగళవారం సాయంత్రం వరకు 6,864 మంది బదలీల కోసం దరఖాస్తు చేసుకోగా.. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో 72,341 మంది ఎడిట్ ఆప్షన్‌ను వినియోగించుకున్నట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో 9,979 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. అలాగే సుమారు 60వేల మంది ఉపాధ్యాయులు బదలీలు పొందే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే వీటికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసంలోనే తీసుకున్నప్పటికీ ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు కేటాయించడంపై కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ప్రక్రియ నిలిచిపోయింది. కొద్ది రోజుల క్రితం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభంమైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య శాఖ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వొద్దని నిర్ధారించిన నేపథ్యంలో కొత్తగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ చేసుకుంటే సరిపోతుందని.. ఇపుడు అదనంగా అవకాశం వచ్చిన వారు మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం పాఠశాల విద్య శాఖలో 1.03 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారిలో సుమారు 60వేల మందికి బదలీలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 1947 మంది స్కూల్ అసిస్టెంట్స్‌కి గెజిటెడ్ హెడ్మా స్టర్లుగా, 2,162 మందికి ఎస్‌జీటీలకు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యా యు లుగా, 5,870 మంది ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభిం చే అవకాశముంటుందని పాఠశాల విద్యాశాఖ అధికారులు తెలిపారు. మొత్తంగా 9,979 మందికి పదోన్నతులు లభించనున్నాయి.

# దేశంలో తొలిసారిగా హోండా ఎలివేట్ ఆవిష్కరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** భారత దేశంలో ప్రీమియం కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ హోండా ఎలివేట్‌ను ఆవిష్కరించింది. దీంతో హోండా ఎలివేట్‌ను ఆవిష్కరించిన మొదటి దేశం భారత్‌గా నిలిచింది. అర్బన్ ఎస్‌యువి ఎక్సలెన్స్‌లో ఇది కొత్త





అధ్యాయంగా చెప్పవచ్చు. ఢిల్లీలో ఎక్స్ షోరూమ్‌లో హోండా ఎలివేట్ ప్రారంభ ధర 10,99,900 రూపాయలని, అదే టాప్ వేరియంట్ ధర 15,99,900 రూపాయలుగా హోండా కార్స్ ఇండియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదే రోజు నుండే డీలర్‌షిప్‌లలో కస్టమర్ డెలివరీలు ప్రారంభమవుతాయని వెల్లడించింది. ఈ సందర్భంగా హోండా కార్స్ ఇండియా నరపెసిడెంట్ టాకుయా సుమురా మాట్లాడుతూ అర్బన్ ఫ్రీస్టైలర్ అనే గొప్ప భావనతో అభివృద్ధి చేయబడిన హోండా ఎలివేట్, చురుకైన జీవనశైలి, అంతర్జాతీయ దృక్పథంతో వినియోగదారులను ఆకట్టుకునేలా రూపొందించబడిందన్నారు. థాయ్‌లాండ్‌లో ఉన్న హోండా ఆర్ అండ్ డి ఆసియా పసిఫిక్ సెంటర్ ద్వారా సరికొత్త ఎలివేట్ యువ కస్టమర్ల అవసరాలు, ఆకాంక్షలను తీరుస్తుందని పేర్కొన్నారు. 4312 ఎంఎం పొడవు, 1790 ఎంఎం వెడల్పు, 1650 ఎంఎం ఎతఉ్తు, 2650 ఎంఎం వీల్‌బేస్, టాప్ క్లాస్ గ్రౌండ్ క్లియరెన్స్‌తో ఎలివేట్ స్టైల్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. హోండా ఎలివేట్‌తో దేశంలోని అత్యంత ఉత్తేజకరమైన వాహన విభాగాల్లో ఒకదానిలోకి అడుగు పెట్టామన్నారు. హోండా ఎలివేట్ దేశంలో హోందా వ్యాపారానికి కీలక స్తంభంగా మారగల సామర్థ్యం కలిగి ఉందని చెప్పారు. ఇది బోల్డ్, పటిష్ట బాహ్య డిజైన్ కలిగి ఉందని తెలియచేశారు. లోపల డిజైన్ ప్రొగ్రెసివ్ అండ్ ప్రొటెక్టివ్ థీమ్‌తో సమలేఖనం చేయబడిందన్నారు. ఇది ప్రతిష్టాత్మకమైన స్ఫూర్తి, సౌలభ్యం, ఆచరణాత్మకత, సరక్షితమైన క్యాబిన్ కలిగి ఉంటుందని పేర్కొన్నారు. మ్యాన్ మాగ్జిమమ్ మరియు మెషిన్ మినిమమ్ అనే హోండా ఫిలాసఫీకి కట్టుబడి ఆకట్టుకునేలా రూమి ఇంటీరియర్‌నఉు ఎలివేట్ అందిస్తుందని వెల్లడించారు. సరికొత్త ఎలివేట్ వినియోగదారులు కారును రిమోట్‌గా నియంత్రించడానికి, మెరుగైన సౌలభ్యం, ముఖ్యమైన నోటిఫికేషన్లు ఎప్పటికప్పుడు పొందేందుకు వీలు కల్పించేలా కనెక్ట్ చేయబడిందన్నారు.



చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

# జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

## బిసిల విద్యా, ఉద్యోగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాంతో బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి 14డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అంటున్న బిజెపి ప్రభుత్వం నేషన్‌లో భాగమైన 56శాతం గల బిసిల బతుల గురించి పట్టించుకోదా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో సమావేశంలో బిసిలు పెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని చైర్మన్‌ను కోరారు. ఆజాది కా అమృత్ మహోత్సవం సందర్భంగా దేశంలో జరిగే అభివృద్ధి గురించి పార్లమెంట్ ప్రత్యేక సమూవేశాల్లో చర్చించనున్నట్లు కేంద్రమంత్రులు ప్రకటించారని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గత 76ఏళ్లుగా బిసిలకులాల అభివృద్ధికి తీసుకున్న చర్యలేంటో చెప్పాలన్నారు. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడానికి పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టించాలని ఆయన చైర్మన్‌ను కోరారు. లేకుంటే ఈనెల 21ల ఛలోఢిల్లీ కార్యక్రమం ద్వారా పెద్దఎత్తున ఢిల్లీలో ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్, బిఆర్‌ఎస్‌ఎంపి బిబిపాటిల్, రాష్ట్ర బిసికమిషన్ మెంబర్ శుపబ్రత్‌పటేల్, లింగాయత్ లింగబలిజసంఘం అధ్యక్షులు వెన్నె ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో 76.3 శాతం ప్రసవాలు

## సరికొత్త రికార్డు నెలకొల్పిన గవర్నమెంట్ హాస్పిటల్లు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 76.30 శాం డెలివరీలు జరగడం గొప్ప విషయమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇది చరిత్రలో సరికొత్త రికార్డని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశనంలో వైద్య, ఆరోగ్య శాఖ చేస్తున్న కృషి వల్ల 2014లో 30 శాతంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీలు రెట్టింపుకంటే ఎక్కువగా జరుగుతున్నట్టు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. ఈ ఘటన సాధించడంలో కృషి చేసిన వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అత్యధికంగా నారాయణపేట్ 89 శాతం మెదక్ 86 శాతం, భద్రాద్రికొత్తగూడం 84 శాతం, వికారాబాద్ 83 శాతం, గద్వాల్ 85శాతం డెలివరీలు చేసి మంచి పనితీరును కనబర్చాయని మంత్రి అభినందించారు. అతి తక్కువగా మంచిర్యాల 63 శాతం, నిర్మల్ 66 శాతం, మేడ్చల్, కరీంనగర్ 67 శాతం డెలివరీలు అయ్యాయని.. వాటిని సవరించుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు. ఆశాలు, ఏఎన్ఎంలు, మెడికల్ ఆఫీసర్లతో మంత్రి హరీష్ రావు మంగళవారం నెలవార సమీక్ష టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. హెల్త్ సెక్రటరీ రిజ్వీ, హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు, జిల్లాల డీఎంహెచ్‌వోలు పాల్గొన్నారు. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆరోగ్య శాఖలోని అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎక్కడా అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. గర్భిణుల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని, కేసీఆర్ కిట్ డేటా ఆధారంగా డెలివరీ డేట్ తెలుసుకొని ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. 102, 108 వాహన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పాముకాటు, కుక్కకాటు ముందులను అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచామని, ఎక్కడా లేవని మాట రావొద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి జిల్లా వైద్యాధికారులు పంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నివారణ చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మలేరియా, డెంగీ కేసులు నమోదైతే తక్షణ వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట ఓపీ సేవలను పెంచాలని ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి సేవలందించాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.



# అఫ్ఘాన్‌పై 2వికెట్ల తేడాతో శ్రీలంక విజయం

### 289 పరుగులకు ఆలౌట్

**లాహోర్, సెప్టెంబరు 5 :** ఆసియాకప్ టోర్నీలోభాగంగాఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో శ్రీలంక 292 పరుగులుచేసి భారీ లక్ష్యం నమోదుచేసింది.



లక్ష్యఛేదనలో బ్యాటింగ్ చేపట్టిన ఆఫ్ఘనిస్తాన్ 289 పరుగులుచేసి 37.4 ఓవర్లకే ఆలౌట్ అయింది. దీనితో రెండు వికెట్ల తేడాతో శ్రీలంక విజయం సాధించింది. భారీ లక్ష్యం సాధించ చడంతోపాటు శ్రీ లంక బ్యాటర్లు చిచ్చరపిడుగుల్లా చెలరేగారు. కీపర్‌కమ్ బ్యాటర్ కుశాల్ మెండిస్ 84 బంతుల్లోఆరుఫోర్లు, మూడు సిక్సర్లతో 92 పరుగులు చేసాడు. ఓపెనర్ పాతుమ్ నిస్సంక 41 పరుగులుచేసి కీలక ఇన్నింగ్స్ ఆడారు. దాంతోముందుగా బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 291 పరుగులుచేసింది. వీరిద్దరికి తోడుగా చరిత్ అసలంక 36పరుగులు, దునిత్ వెల్లగే 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో గుల్బాదిన్ నబీ 60 పరుగులిచ్చి నాలుగు వికెట్లుతీసాడు.రషీద్‌ఖాన్ రెండు వికెట్లు, ముజీబుర్‌రెహ్మాన్ ఒక వికెట్‌తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. తొలివికెట్‌కు 63 పరుగులుజోడించారు. క్రీజులోకి వచ్చిన సమరవిక్రమ మూడు పరుగులుచేసి విఫలం అయినా చరిత్ అసలంక 36 పరుగులతోరాణించాడు. కెప్టెన్ దసున్‌షనక విఫలమైనా దునిత్ వెల్లలేగే 33 పరుగులుచేసి నాటౌట్ గా నిలిచాడు. తదనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఆఫ్ఘనిస్తాన్ 289 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో రెండు వికెట్ల తేడాతో శ్రీలంక విజయం సాధించింది.

# రూ10 కోట్లు అవసరం లేదు, పది రూపాయల దువ్వెన చాలు

### తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 5:** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ స్వామీజీ ఉదయనిధిపై బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి తలపై రూ.10 కోట్ల రివార్డు ప్రకటించారు. ఆ పని ఎవరూ చేయడానికి ముందుకు రాకపోతే తానే చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపులపై ఉదయనిధి స్పందిస్తూ నా ప్రాణాలకు ముప్పు ఉంది. నా తల కోసం రూ.10 కోట్లు అవసరం లేదు. నా తల దువ్వుకోవడానికి పది రూపాలయ దువ్వెన సరి పోతుంది. నా కోసం అంత మొత్తం వెచ్చించాల్సిన అవసరం లేదు. ఇలాంటి బెదిరింపులు మాకు కొత్తేమి కాదు. ఎవరి బెదిరింపులకు భయపడను. తమిళనాడు ప్రజల కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన వ్యక్తి మనవడిని నేను అంటూ స్వామీజీ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఇదిలా ఉండగా సనాతన ధర్మానానికి వ్యతిరేకంగా మాట్లాడటాన్ని ఆపేది లేదని ఉదయనిధి స్పష్టం చేశారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిడుగుపాటుకు గురై ముగ్గురు మృతి

### మరికొంతమందికి స్వల్పగాయాలు



చిలువేరు సరిత (ఫైల్)



నేర్పాటి మమత (ఫైల్)

**ప్రభాతవార్త ప్రతి నిధి - జయశంకర్ భూపాలపల్లి:** పిడుగుపాటుకు గురై ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంగళ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటా రం మండలంలోని దామెరకుంట గ్రామంలో పొలంలో కలుపు తీస్తుండగా గూడురు రాజేశ్వర్‌రావు అనే రైతు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మరణించాడు. ఈ సంఘటనలో అక్కడే ఉన్న మరో ముగ్గురు కూలీలు స్వల్ప అస్వస్థకు గురయ్యారు. అదేవిధంగా జిల్లాలోని చిట్యాల మండలం కైలాపూర్ గ్రామ శివారులోని శాంతినగర్‌లో పిడుగుపాటుకు గురై ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. చిట్యాల మండలకేంద్రంలోని రాంనగర్ కాలీనకి చెందిన చిలువేరు సరిత(40), నేర్పాటి మమత(30) అనే ఇద్దరు కూలీలు అక్కడికక్కడే పిడుగుపాటుకు గురై విగత జీవులయ్యారు. గ్రామానికి చెందిన ఓరైతు మిరప నారు నాటేందుకు కూలీ పనులకు తీసుకెళ్లగా అక్కడే పనులు చేస్తుండడంతో ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈసంఘటనలో పర్లపల్లి భద్రమ్మ, ఆరేపల్లి కొమురమ్మ, మైదం ఉమ, శివలు తీవ్రంగా గాయపడగా 108వాహనంలో చిట్యాల మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచనల మేరకు వరంగల్ ఎంజిఎంకు తరలించారు. జిల్లాలో రెండు చోట్ల ఒకే రోజున ముగ్గురు పిడుగుపాటుకు గురై మరణించడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీంతో వారి కుటుంబాల్లో రోదనలు మిన్నంటాయి.

## పోలీసు శిక్షణా సంస్థల ప్రిన్సిపాళ్లతో డిజిపి వర్క్‌షాప్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** పోలీసు అధికారులు విధి నిర్వహణలో ఉత్పాదకత సాధించడానికి విజ్ఞానం, వృత్తి నైపుణ్యతను పూర్తిస్థాయిలో వాడాలని డి జిపి అంజనీ కుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 29 పోలీసు శిక్షణా సంస్థల ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లతో పాటు శిక్షణలో వున్న అభ్యర్థులతో డిజిపి మంగళవారం నాడు ఓ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఆన్‌లైన్‌లో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో అంజనీ కుమార్ అనేక అంశాలపై పిటిసి ప్రిన్సిపాళ్లతో పాటు వైస్ ప్రిన్సిపాళ్లకు, శిక్షణలో వున్న అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో వున్న వారు నిరంతరం ఉత్సాహంగా వుండాలని, కొత్త విషయాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపాలని ఆ యన తెలిపారు. అభ్యర్థులు వ్యక్తిగత అంశాలపై దృష్టి పెట్టకుండా టీం స్పిరిట్‌తో పనిచేయాలని ఆయన సూచించారు. పోలీసు శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యమైనదని, ఈ విషయంలో ఎలాంటి తేడా రాకుండా చూడాలని ఆయన ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. శిక్షణలో వున్న వారికి నిపుణులైన అధ్యాపకుల చేత తర్ఫీదును ఇప్పించాలని డిజిపి కోరారు. పోలీసు శిక్షణా విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి మాట్లాడుతూ పోలీసుల విధి నిర్వహణ అంతా పారదర్శకంగా వుండాలని సూచించారు. ఇతర రా ష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పోలీసు శాఖ కు వనరలు అధికంగా వున్నాయని, వీటిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



సిఎఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలను సందర్శించిన సందర్భంగా అశ్విక దళ పోలీసులకు సూచన లు చేస్తున్న కొత్వాల్ ఆనంద్.

## సిఎఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలను సందర్శించిన కొత్వాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలోని సాయుధ బలగం (సిఎఆర్), సిటీ సెక్యూరిటీ వింగ్ (సిఎస్‌డబ్ల్యు)లను కొత్వాల్ ఆనంద్ మంగళవారం సందర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రముఖులకు రక్షణ కల్పించడంలో ఈ రెండు విభాగాలు ఎంతో కీలకంగా వ్యవహారిస్తున్నాయని కమిషనర్ ఆనం ద్ ఈ సందర్భంగా అన్నారు. త్వరలో జరగనున్న గణేష్ వేడుకలు, మిలాద్ వున్నబి, దసరా, దీపావళి పండగలతో పాటు అసెంబ్లీ ఎన్నికల వేళ సిఎఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలు పూర్తిస్థాయి సన్నద్ధతో వుండాలని ఆయన అన్నారు. సాయుధ బలగంలో కీలకంగా వున్న అశ్విక దళ పోలీసుల సన్నాహతను కమిషనర్ స్వయం గా పరిశీలించారు. ఎన్నికల సమయంలో గణేష్ ఉత్సవాల వేళ అశ్విక పటాలం అవశ్యకత ఎంతగానో వుంటుం దని ఆయన తెలిపారు. దీంతో పాటు సిటీ సెక్యూరిటీ వింగ్‌లో భాగంగా వున్న జాగిలాల విభాగాన్ని కూడా ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా జాగిలాల పనితీరును ఆయన పరిశీలించారు. ఒక జాగిలం కమిషనర్ ఆనంద్‌కు పుష్పాలతో కూడిన బొకే ఇచ్చి స్వాగతం పలికింది. ఎన్నికల వేళ, గణేష్ వేడుకల సమయంలో జాగిలాల సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆనంద్ తెలిపారు. సిఎఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలు ఎల్లవేళల అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో సిఎస్‌డబ్ల్యు విభాగంలో కొత్తగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు, సిఎస్‌డబ్ల్యు డిసిపి అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురండి

### రాజకీయ పార్టీలకు ఎమ్మెల్సీ కవిత లేఖ.. స్పందించిన పార్టీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేయాలని రాజకీయ పార్టీలకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు చారిత్రక అవసరమని, చట్టసభలో సరిపడా మహిళల ప్రాతినిధ్యం ఉంటేనే దేశం పురోగమిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మంగళవారంనాడు ఎమ్మెల్సీ కవిత దేశంలోని అన్ని రాజకీయ పక్షాలకు లేఖ రాశారు. చారిత్రక ముందడుగు వేయడానికి ప్రజాప్రతినిధులకు ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఒక మంచి అవకాశం అని, రాజకీయాలకు అతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఏకమై అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. దేశంలో మహిళల ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని, దేశ జనాభాలో దాదాపు 50శాతం ఉన్న మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. అయినప్పటికీ, చట్టసభలో మాత్రం మహిళల ప్రాతినిధ్యం సరిపడా లేదని పేర్కొన్నారు. ఈ వైరుధ్యం దేశ పురోగతికి విఘాతం కలిగిస్తోందని, ప్రజాస్వామ్య సూత్రాలను బలహీన పరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరుల ఆశయాలు ఆకాంక్షలు నెరవేరుట కోసం సమాజంలోని విభిన్న వర్గాల వారి ప్రాతినిధ్యం చట్టసభల్లో అవసరమని తెలిపారు. చట్టసభల్లో సరిపడా మహిళా ప్రాతినిధ్యం లేకపోతే అసంపూర్ణమవుతుందని, ఏకపక్ష ప్రాతినిధ్యం అవుతుందని అన్నారు. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం సాధికారత రావడమే కాకుండా దేశంలోని కోట్లాది మంది బాలికలకు ఆదర్శంగా ఉంటుందని స్పష్టం చేశారు. వినూత్నమైన సరికొత్త ప్రతిపాదనలతో విధానపరమైన నిర్ణయాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే ఉత్తమమైన విధానాలు వస్తాయని, అవి సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ఇప్పటికే దాదాపు 14లక్షల మంది మహిళలు క్రియాశీలక ప్రజా జీవితంలో ఉన్నారని, వాటి వల్ల స్థానిక సంస్థలు సమర్థవంతంగా పరిపాలనను సాగిస్తున్నాయని చెప్పారు. కాబట్టి ఈ విషయాన్ని గుర్తించి మహిళలకు విస్తృత స్థాయిలో అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లును ఆమోదించడానికి మద్దతు ఇవ్వాలని కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. విభేదాలను పక్కన పెట్టి దేశ ప్రయోజనాల కోసం భవిష్యత్తు కోసం అందరూ కలిసి రావాలని, లింగ సమానత్వం కోసం చారిత్రక నిర్ణయం తీసుకోవాలని రాజకీయ పార్టీలకు ఆమె పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం యెచూరి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్కండ్ ముఖ్యమంత్రి హేమెంత్ సోరేన్, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ, ఆర్జేడీ అధినేత లలూప్రసాద్‌యాదవ్, రాష్ట్రీయ లోక్‌దళ్ అధినేత జయంత్ సింగ్, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మహబూబా ముఫ్తీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తదితరులకు ఆమె లేఖలు పంపారు.

**ఎమ్మెల్సీ కవిత లేఖతో కదిలిన రాజకీయ పార్టీలు**

మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపడుతున్న ముమ్మర ప్రయత్నాలకు అనేక రాజకీయ పార్టీలు మద్దతిచ్చాయి. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేసుకొని బిల్లును ఆమోదింపజేయాలని 47 రాజకీయ పార్టీలకు మంగళవారం రోజున ఆమె రాసిన లేఖ అపూర్వ స్పందన లభించింది. కవిత రాసిన లేఖ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల ఆవశ్యకతపై దేశవ్యాప్తంగా చర్చను రేకెత్తించింది. ఆమె లేఖ రాసిన కొద్దిగంటల్లోనే అనేక పార్టీల నాయకులు స్పందించారు.

# రుసరుసలు, గుసగుసలు..

≫ అలీ మైనార్టీ అంటూ గొంతు విప్పారు. మరో వైపు మహిళా కాంగ్రెస్ అంటూ సునీతారావ్ ముదిరాజ్ అగిగారు. ఇలా సంస్థాగత అంశాలపైనే ఇంత సీరియస్‌గా అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఆయా వర్గాలు రేపు టికెట్ల విషయంలో కులాలు ఉపకులాలను పరిగణలోకి తీసుకొని సమన్యాం చేయాలనే డిమాండ్‌తో ఎంత గొడవ జరుగుతుందో అనే భయం నెలకొంది. బిఆర్ఎస్, బిజెపి నుంచి కాంగ్రెస్‌లో వచ్చిచేరుతున్న వారికి టికెట్లు సర్దుబాటు చేస్తే ఇన్నాళ్ళు పార్టీ ఝుండాను మోసిన నాయకులు అసంతృప్తితో ఏ మేరకు పార్టీకి నష్టం చేస్తారనేది కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. బిసిలకు టిపిసిసి నిర్ణయించిన 34 సీట్ల కంటే అధికంగా ఇవ్వాలని బిసి నాయకులు వి.హనుమంతరావు, మధుయాష్కీ, పొన్నాలలక్ష్మయ్య, మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌యాదవ్ వంటి వారు గొంతు పెంచుతున్నారు. ఎస్సీలు కూడా రిజర్వుస్థానాలకుమాత్రమే పరిమితం చేయవద్దని తమకు జనరల్ స్థానాల్లో సీట్లు కేటాయించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ అంతర్గత డిమాండ్‌లను సంతృప్తి పరిచే ప్రక్రియ కొనసాగిస్తే ప్రజాక్షేత్రంలో బలమైన నాయకులకు టికెట్లు కోల్పోయే అవకాశం ఏర్పడుతుంది. ఇది కూడ కాంగ్రెస్ ఓటమికి కారణం అవుతుంది. సామజికసమీకరణ కారణంగా టికెట్టు దొరకని పక్షంలో అధికార బిఆర్ఎస్‌తో అవగాహన కుదుర్చుకొని పోటీ చేయడానికి కొంత మంది నాయకులు తమ ప్రయత్నంలో తాము వున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ కూడా హ్యాట్రిక్ కొట్టడానికి కాంగ్రెస్ బలంగా వున్న నియోజకవర్గాల్లో బలమైన ఇతర పార్టీ రెబల్ అభ్యర్థులను ప్రోత్సహించి రెండువైపులలా పదునైన కత్తితో యుద్ధం చేయడానికి ఎత్తులు వేస్తున్నది. ఈ క్రమంలో మురళీధరన్ తో మంగళవారం డిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రులు ఎంపిలతో సమావేశం జరిగింది. ఆదిలాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చారులత, మహబూబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధలతో కలిసి టిపిసిసి అధ్యక్షురాలు సునీతారావ్ ముదిరాజ్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ బాబాసిద్ధిఖీని కలిసి టికెట్లు ఆశించారు. ఖానాపూర్ టికెట్టు జెండా మోసిన కార్యకర్తలకు ఇవ్వాలని ఇన్నిరోజులు ఏ అభ్యర్థివల్లకాంగ్రెస్ కార్యకర్తలు పోలీసు కేసులతో మానసికంగా వేదనలకు గురయ్యారో అలాంటి వ్యక్తికి టికెట్టు ఇస్తే తీవ్రంగా వ్యతిరేకత వస్తుందని సునీతారావు స్క్రీనింగ్ కమిటీకి సూచించారు. ప్రస్తుతం సూచనలు మాత్రమే వస్తున్నాయి. జెండా మోసిన కాంగ్రెస్ నాయకుల మనోభావాలకు భిన్నంగా టికెట్లు కేటాయిస్తే ఇక ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో అసమ్మతులు, రెబెల్స్ బెడద తీవ్రం అవుతుందోమేనని పలువురు నేతలు భావిస్తున్నారు.

# తెలంగాణకు రూ.1,040 కోట్ల పెట్టుబడులు

≫ తమ అగ్నిమాపక సామాగ్రిని తయారు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఇందులో భాగంగా రూ.700 కోట్లు రూపాయల భారీ పెట్టుబడి పెడుతున్నట్లు తెలిపింది. తెలంగాణతో పాటు భారతదేశం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అగ్ని మాపక సామాగ్రి, అగ్నిమాపక సేవలు అవవసరం రానున్న భవిష్యత్తులో భారీగా పెరుగుతుందని విశ్వాసం తమకుందని నాఫ్కో తెలిపింది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న అగ్నిమాపక సామాగ్రి తయారీ ప్లాంట్ భారతదేశ డిమాండ్‌ను సరిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దీంతో పాటు తెలంగాణలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయలన్న మంత్రి కెటిఆర్ ప్రతిపాదనకు కంపెనీ అంగీకారం తెలిపింది. ఈ ట్రైనింగ్ అకాడమీ ద్వారా దాదాపు 100కుపైగా దేశాలలో కార్యకలపాలు నిర్వహిస్తున్న తమ సంస్థ నైపుణ్యాన్ని, అగ్నిమాపక శిక్షణను తెలంగాణ కేంద్రంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ సిఈఓ మంత్రి కెటిఆర్ తెలియజేశారు.

తెలంగాణలో రూ.215కోట్ల పెట్టుబడి పెట్టనున్న పోర్టు ఆపరేటర్ డిపి వరల్డ్ తెలంగాణ రాష్ట్రంలో రూ.215 కోట్ల రూపాయల పెట్టుబడిగా పెట్టి తన కార్యక్రమాలను విస్తరించనున్నట్లు ప్రముఖ పోర్టు ఆపరేటర్ డిపి వరల్డ్ తెలిపింది. మంగళవారం డిపి వరల్డ్ గ్రూప్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు అనిల్ మెహత, ప్రాజెక్టు డెవలప్‌మెంట్ డైరెక్టర్ సాలుష్ శాస్త్రీలు మంత్రి కెటిఆర్‌తో దుబాయ్‌లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డిపి వరల్డ్ తెలంగాణలో తన కార్యకలపాల విస్తరణకు సంబందించిన ప్రణాళికలను ప్రకటించారు. పోర్టు ఆపరేటర్‌గా ప్రపంచంలోనే లీడర్ స్థానంలో అగ్రగామిగా ఉన్న డిపి వరల్డ్ హైదరాబాద్‌లో తన ఇన్‌లాండ్ కంటైనర్ డిపో ఆపరేషన్ కోసం రూ.165కోట్లను పెట్టుబడిగా పెట్టి, తన కార్యకలాపాలను విస్తరించనున్నట్లు సంస్థ తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాల కాలంలో చేపట్టిన అనుకూల పాలసీలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. దీంతో పాటు తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగ ప్రగతికి చేదోడు వాదోడుగా నిలిచే కోల్డ్ స్టోరేజ్ వేర్ హౌజింగ్ రంగంలో డిపి వరల్డ్ తన పెట్టుబడిని తెలంగాణలో పెట్టనున్నట్లు తెలిపింది. మేడ్చేల్ ప్రాంతంలో 5000 ప్యాలెట్ కెపాసిటీ కలిసి కోల్డ్ స్టోరేజ్ వేర్‌హౌజ్‌ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నట్లు ఇందుకోసం రూ.50కోట్ల రూపాయల పెట్టుబడిని పెడుతున్నట్లు సంస్థ మంత్రి కెటిఆర్‌కి తెలియజేశారు. డిపి వరల్డ్ వంటి అంతర్జాతీయ లాజిస్టిక్ దిగ్గజం తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం తన కార్యకలాపాలను విస్తరించడం వలన తెలంగాణలో లాజిస్టిక్ రంగం బలోపేతం కావడానికి ఉపయోగపడుతుందన్నారు. డిపి వరల్డ్ తన కార్యకలాపాల విస్తరణ కోసం కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను తెలంగాణ ప్రభుత్వం నుంచి అందిస్తామన్నారు.

**రూ.125 కోట్లతో ఫర్నిచర్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్న మలబార్ గ్రూప్**

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రటకించిన మలబార్ గ్రూప్, ఇతర రంగాల్లోనూ తన పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే బంగారం రిఫైనరీ రంగంలో తెలంగాణలో పెట్టుబడి పెట్టిన సంస్థ తాజాగా రాష్ట్రంలో ఫర్నిచర్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. దీని కోసం రూ.125కోట్ల రూపాయల పెట్టుబడిగా పెడుతున్నట్లు తెలిపింది. మంత్రి కెటిఆర్‌తో దుబాయ్‌లో జరిగిన సమావేశంలో మలబార్ గ్రూప్ ప్రతినిధి బృందం సమావేశం అయింది. సంస్థ చైర్మన్ ఎంపి అహ్మద్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా మంత్రి మాట్లాడారు తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్న తమ గోల్డ్ రిఫైనరీ, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణ కార్యకలాపాలు వేగంగా ముందుకు పోతున్నాయని, ప్రభుత్వ సహకారం అద్భుతంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మరో రూ.125కోట్ల రూపాయలతో ఫర్నిచర్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ పెట్టుబడులకు సంబందించి కార్యకలాపాలను విస్తరించడంపై మంత్రి కెటిఆర్ మలబార్‌గ్రూప్‌కు దన్యవాదాలు తెలిపారు.

# మూసీకి పోటెత్తిన వరద.. ముసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** నగరంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ముసారాంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని వరద ప్రవహిస్తోంది. వరద ప్రవాహం క్రమంగా పెరుగుతండటంతో బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి 9 గంటల నుంచి ముసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ తెలిపారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నుంచి 6వేల క్యూసెక్కుల నీరు మూసీలో వదలడంతో ముసారాంబాగ్ వద్ద నీటి ప్రవాహం పెరిగింది. బుధవారం వరద ఉద్ధృతిపై సమీక్షించి ముసారాంబాద్ బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని అర్వింద్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌కు 4వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. 6 గేట్ల ద్వారా హిమాయత్‌సాగర్ నుంచి మూసీలోకి 4,120 క్యూసెక్కుల నీరు చేరుతోంది. హిమాయత్‌సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763.50కి చేరింది. ఉస్మాన్‌సాగర్ ఇన్‌ఫ్లో 2వేల క్యూసెక్కులుగా నమోదవుతోంది. ఉస్మాన్‌సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో 6 గేట్ల ద్వారా 2028 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు.

## ఫిజికల్ డైరెక్టర్ నియామక పరీక్ష వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** తెలంగాణ ఇంటర్, సాంకేతిక విద్యాశాఖల్లో ఫిజికల్ డైరెక్టర్ నియామక పరీక్ష వాయిదా పడింది. ఈనెల 11న జరగాల్సిన ఫిజికల్ డైరెక్టర్ పరీక్ష నవంబర్ 14కి వాయిదా వేసినట్లు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్సీ) తెలిపింది. పరీక్షకు వారం రోజులు ముందు వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని టిఎస్‌పిఎస్సీ పేర్కొంది.

## ఒంటిపై పెట్రోల్ పోసుకొని హోంగార్డు ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** సకాలంలో జీతాలు రాకపోవడంతో ఓ హోంగార్డు జీవితంపై విరక్తిచెంది ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం షాహినాత గంజ్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. పాతబస్తీ రక్షాపురం ప్రాంతానికి చెందిన 2006 బ్యాచ్‌కు చెందిన రవీందర్ చిల కలగూడ ట్రాఫిక్ పోలీస్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీస్టేషన్‌కు గత నెల 3న బదలీపై వచ్చాడు. మంగళవారం సాయంత్రం హోం గార్డు రవీందర్ జీతం కోసం గోషామహల్‌లోని కమాండెంట్ కార్యాలయానికి వెళ్లాడు. కార్యాలయంలో ఉన్న సిసిని జీతం రాలేదని అడగగా జీతం త్వరలోనే వస్తుందని రవీందర్‌కు సిసి చెప్పగా అక్కడి నుండి బయటకు వచ్చిన రవీందర్ పెట్రోల్ తెచ్చుకొని కమాండెంట్ కార్యాలయానికి ఎదురుగా ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయాలపాలైన రవీందర్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. 50శాతం కాలిపోయినట్లు పోలీ సులు తెలిపారు. ఈ కేసును షాహినాత్‌గంజ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజనర్సింహాకు మంద కృష్ణమాదిగ సన్మానం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** సోషియో ఎకనామిక్ సర్వే ఆధారంగా దళిత గిరిజనులకు కేటాయంచిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితులుగా దామోదర రాజనర్సింహ నియామకమైన సందర్భంగా ఆయనను కృష్ణ మాదిగ మంగళవారం గాంధీభవన్‌లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ టికెట్ల పంపిణీలో జనాభా దామాషా పద్ధతిలో మాదిగలకు కూడా టికెట్లు కేటాయించాలని కోరారు. సన్మానంలో ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి నాయకులఉ బక్క జడ్సన్ తదితరులు వున్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ కోసం కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి హామీ తీసుకోవాలని కృష్ణ కోరారు.

## ఎంసెట్(బైపిసి) కౌన్సెలింగ్‌లో 15,388 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్(బైపీసీ) కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబధించి రాష్ట్ర వ్యాప్తంగా 15,388 మందికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయింది. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. అలాగే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఈ నెల 7 వరకు వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కొనసాగనుంది. ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. బీ ఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎంసెట్(బైపీసీ)-2023 కౌన్సెలింగ్ ద్వారా చేపట్టనున్నారు. మొత్తం 8312 సీట్లలో కౌన్సెలింగ్ ప్రక్రియను చేపడతారు. ఈ నెల 2 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. ఈ నెల 7వ తేది వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 11న సీట్ల కేటాయింపు చేస్తారు. 114 కాలేజీల్లో 6910 బీ ఫార్మసీ సీట్లు అందుబాటులో ఉండగా.. 60 కాలేజీల్లో 1191 ఫార్మా డీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 94 బయో మెట్నాలజీ సీట్లు, 36 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు, 81 ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 3442 మంది అభ్యర్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారు.

# నా అభిమానులంతా దేవర ఫ్యామిలీ: విజయ్ దేవరకొండ



టాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ ఖుషి . విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించారు. అందరినీ ఆకట్టుకుంది.. మూడు రోజుల్లో రూ70.23 కోట్లు రాబట్టింది.. ఈసందర్భంగా విశాఖలో బ్లాక్‌బస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత నవీన్ యెర్నేని, దర్శకుడు శివ నిర్వాణ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మాత నవీన్ మాట్లాడుతూ మా సంస్థకు ఖుషి లాంటి మెమొరబుల్ మూవీ ఇచ్చిన విజయ్ ,సమంత, శివ అందరికీ థాంక్స్ అన్నారు. మణిరత్నం రోజా లాంటి ఫీల్ ఇచ్చే సినిమా అన్నారు.. ఇలాంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను నిర్మించినందుకు గర్వంగా ఉంద న్నారు.. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ మాట్లా డుతూ, ఆడియెన్స్‌కు ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లా డుతూ, ఓ క్లీన్ మూవీ అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లా డుతూ, ఈచిత్రంపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు అన్నారు . ప్రేక్షకులే సినిమా విజయానికి కారణం అన్నారు. ఇప్పటినుంచి నేను నా ఫ్యామిలీతోపాటు మీకోసం కూడ పనిచేస్తా అని అన్నారు

# మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టికి మెగాస్టార్ అభినందన



నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి కాంబినేషన్‌లో రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. మూవీకి మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు దక్కాయి. ఈసినిమా ను ఆద్యంతం తనను ఆకట్టుకుందని, ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులు కూడ ఎంజాయ్ చేస్తారనని అన్నారు. నవీన్ పోలిశెట్టి అనుష్క నటనను అప్రీషి యేట్ చేశారు. ఈసినిమా చూసిన అనంతరం మెగాస్టార్ క్లీన్ చిరంజీవి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేశారంటూ హీరో నవీన్, యూవీ క్రియేషన్స్ విక్కీ, దర్శకుడు మహేష్‌బాబును అభినందించారు. మెగాస్టార్ స్పందన ఇలా ఉంది.. ఈసినిమా చూశాను.మొదటి నుంచి చివరి దాకా ఎంతో ఆకట్టుకున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్నారు. నేటి యువత ఆలో చనా విధానాన్ని రిఫ్లెక్ట్ చేస్తూతీసుకున్న సరికొత్త కథాంశం అన్నారు. ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్ అనటంతోపాటు ఎమోషన్స్‌కూడ అద్భుతంగా మిక్స్ చేసి రక్తికట్టించేలా రూపుదిద్దిన దర్శకుడు ను అభినందిం చాల్సిం దే అన్నారు. ఈచిత్రానికి తొలి ప్రేక్షకుడిని నేనే అన్నారు. ఎంతగానో ఎంజాయ్‌చేశానని తెలిపారు.. వందశాత ఆడియెన్స్‌ను నవ్వులబాట పట్టిస్తారనటంలో సందేహం లేదన్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈచిత్రం ఈనెల 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

# ఇండస్ట్రీలో 15గోల్డెన్ ఇయర్స్ కంప్లీట్

ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి స్వయం కృషితో స్టార్ హీరోగా ఎదిగారు నాని. అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి నుంచి నాచురల్ స్టార్‌గా ఎదిగి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. నేటితో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా 15ఏళ్ల పూర్తిచేసుకున్నారు నాని. హీరోగా పరిచయమైన అష్టాచమ్మా సినిమా 15ఏళ్ల పూర్తిచేసుకుది. తన






అద్భుతమైన నటనతో తొలిసినిమాతో ప్రేక్షకుల మనసులో ముద్రవేసుకున్నారు నాని. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈసినిమా ఘనవిజయం సాధించింది. 15 ఏళ్ల సినిమా ప్రయాణంలో వైవిధ్యమైన పాత్రలతో అద్భుతమైన విజయాలతో ప్రేక్షకులను విశేషంగా అలరిస్తు న్నారు ఆయన. దసరా తో పాన్‌ఇండియా బ్లాక్ బస్టర్ అందుకున్న నాని ప్రస్తుతం మరో పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న చేస్తున్నారు. డిసెంబర్ 21న ఈచిత్రం విడుదల అవుతుంది.

# దసరా కానుకగా 'టైగర్ నాగేశ్వరరావు'

మాస్ మహారాజా రవితేజ టైటిల్ పాత్రలో నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు. భారతదేశంలోని అతిపెద్ద దొంగ ఇన్ ఫేమస్ యాక్ట్స్ గురించి మాత్రమే కాదు. అతని జీవితంలో ఇతర కోణాలను ప్రజెంట్ చేస్తుంది..ప్రేయసి సారా పాత్రలో నుపుర్ సనన్ లుక్‌ను ఇది వరకే మేకర్స్ రిలీజ్ చేశారు. మంగళవారం మేకర్స్ ఫస్ట్‌సింగిల్‌ను సౌత్ ఇండియా భాషలు, హిందీలో



విడుదల చేవవారు. ఏక్ ధమ్ ఏక్ ధమ్... పాట ను విడుదల చేశారు. ప్రేక్షకులు, మ్యూజిక్ లవర్స్ పల్స్ తెలిసిన కంపోజర్ జివి ప్రకాష్ సంగీతం అందించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈపాటలో రవితేజ, తన ప్రేయసి పాత్రని పోషించిన నూపుర్‌ను ఆటపట్టిసఉఞ్తూ కన్పించారు. పాపులర్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు.ఈ పాటకు మంచి స్పందన వస్తోంది.వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రంలో గాయత్రి భర ద్వాజ్ మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 20న, విడుదల చేస్తున్నారు.




న్యూ ఫోటోషూట్: మృణాల్ ఠాకూర్

# తన రోల్‌పై షారూఖ్ ఆసక్తికర కామెంట్స్


బాలీవుడ్ స్టార్ హీరో షారూఖ్‌ఖాన్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ మూవీ జవాన్.నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రెడ్‌చిల్లీస్ ఎంటర్‌టైన మెంట్స్ బ్యానర్‌పై గౌరీఖాన్ భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన ఒక వీడియోలో భాగంగా జవాన్‌లో తన రోల్‌పై




షారూఖ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.. ఈ మూవీలో మీరు హీరోగా చేస్తున్నారా? లేక విలన్‌గా చేస్తున్నారా? అంటూ ప్రమోషన్స్‌లో భాగంగా అడిగిన ప్రశ్నకు షారూఖ్ ఇలా సమాధానం ఇచ్చారు.. నిజానికి తాను జవాన్‌లో సమాజం యొక్క మంచి కోసం కొన్ని చెడు పనులు చేసే వ్యక్తి పాత్రలో కన్పిస్తానని తెలిపారు. తప్పకుండా తన పాత్ర అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు. తన పిల్లలు తనని యాక్షన్ హీరోగా చూడాలని అనుకుంటున్నారని అన్నారు.

# ప్రభాస్‌కు రెసిపీ ఛాలెంజ్ చేసిన అనుష్కశెట్టి

మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి ప్రమోషన్‌లో భాగంగా ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో ముందుకొచ్చింది హీరోయిన్ అనుష్క శెట్టి. ఈ సినిమాలో చెఫ్ అన్విత రవళి శెట్టి క్యారెక్టరలో నటించిన అనుష్క మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి రెసిపీ ఛాలెంజ్ ప్రారంభించింది. ఈసంద ర్భంగా తనకు ఇష్టమైన వంటలు మంగళూరు చికెన్ కర్రీ, మంగళూరు స్పెషల్ నీర్ దోస రెసిపీలను ఎలా తయారు చేయాలో తన సోషల్ మీడియాలో పోస్ట్‌చేసింది.రెసిపీ చాలెంజ్‌ను మొదటగా పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌కు విసిరింది. అనుష్క విసిరిన మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి రెసిపీ ఛాలెంజ్ తీసుకున్న ప్రభాస్ సోషల్ మీడియా ద్వారా తనకు ప్రాన్స్ పలావ్ ఇష్టమని చెబుతూ, ఎలా తయారు చేయాలో వివరించారు. కాగా ఈ చాలెంజ్‌ను రామ్‌చరణ్‌కు ఫార్వార్డ్ చేశారు ప్రభాస్.




# ధనుష్ మూవీలో కియారా అద్వానీ?!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ఇటీవలే తన కొత్త హిందీ మూవీని ప్రకటించారు.. వినోదాత్మక చిత్రాలను అందించటంలో పేరుగాంచిన ఆనంద్ ఎల్‌రాయ్ ఈచిత్రానికి దర్శకుడిగా పనిచేస్తు న్నారు. గతంలో ధనుష్ , ఆనంద్ కలిసి పనిచేశారు.. ఈచిత్రంలో హాట్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుం దని తెలిసింది. నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈచిత్రానికి కియారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది.. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో సాగే రొమాం టిక్ డ్రామాగా ఈ చిత్రం ఉంటుందని ప్రచారం ఉంది. అయితే ఈచిత్రంలో కియారా చేరికపై అధికారిక ధృవీకరణ రాలేదు. ఈచిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందిం చనున్నారు.

# రెగ్యులర్ షూటింగ్‌లో 'ఉపేంద్రగాడి అడ్డా'

కంచర్ల ఉపేంద్ర హీరోగా సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా అర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తునన చిత్రం ఉపేంద్ర గాడి అడ్డా. ఈచిత్రం ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. హైదరా బాద్‌లోని వివిధ లొకేషన్లలో చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ విషయాన్ని నిర్మాత తెలిపారు. ప్రస్తుతం హీరో, హీరోయిన్‌పై సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. షూటింగ్ మొత్తం పూర్తయ్యే వరకు సింగిల్ షెడ్యూల్ జరుపుతామన్నారు. ఇందు లో నాలుగు పాటలు ఉన్నా యని తెలిపారు. వాటి రీరికార్డింగ్ జరుగుతోందని తెలిపా రు. దర్శకుడు ఆర్యన్ మాట్లాడుతూ, చక్కటి ఫ్యామిలీ , కమర్షి యల్ అంశాలతో కూడు కున్న చిత్రమన్నారు. ఇపు డున్న ట్రెండ్‌కు తగ్గట్టుగా యూత్‌ఫుల్ మెసేజ్ సినిమా అన్నారు. హీరో పాత్ర పక్కా మాస్ అయితే హీరోయిన్ పాత్ర బాగా డబ్బున్న అమ్మా యిగా ఉంటుం దన్నారు. హీరో కంచర్ల ఉపేంద్ర హీరో యిన్ సావిత్రి మాట్లాడుతూ, నటిం చటానికి ఎంతో అవకాశం ఉన్న పాత్రలను పోషి స్తున్నామని అన్నారు. కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రం అవుతుం దని తెలిపారు.



# సత్యరాజ్ 'వెపన్' గ్లింప్స్ ఆవిష్కరణ



వెర్సటైల్ యాక్టర్ సత్యరాజ్, అశ్విన్స్, జైలర్ చిత్రాల్లో మెప్పించిన యాక్టర్ వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న చిత్రం వెపన్.. మిలియన్ స్టూడియో బ్యానర్‌పై గుహన్ సెన్నియప్పన్ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. ఈ సినిమా గ్లింప్స్‌ను మేకర్స్ మంగళ వారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.. అనంతరం సత్యరాజ్ మీడియాతో మాట్లాడారు. వెపన్ లాంటి ఓ సినిమా తీయాలంటే నటీనటులకటే ముందుగా డైరెక్టర్,ప్రొడ్యూసర్స్ వాళ్లే కీలకం అన్నారు. వారి తర్వాతే యాక్టర్స్‌కు ప్రాధాన్యత అని నా అభిప్రాయం అన్నారు. వెపన్ సినిమా విషయాని కొస్తే, చాలా మంచి టీం కుదిరిందని అన్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. నిర్మాత అద్భుతంగా రూపొందించారని అన్నారు. దర్శకుడు సరికొత్త విజన్‌తో సినిమాను ఆవిష్కరిం చారన్నారు. వసంత్ రవి ఇపుడు పాన్‌ఇండియా నటుడు అయ్యాడని అన్నారు. తాన్యా హోప్, రాజీవ్ మీనన, రాజీవ్ పిళ్లై ఇలా అందరూ చక్కగా వర్క్‌చేశారన్నారు. కార్యక్రమంలో మన్సూర్ మాట్లా డుతూ, మా బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా అన్నారు. పివిఆర్ హెడ్ మీనా, వసంత్‌రవి, రాజీవ్ మీనన్, చిత్ర దర్శకుడు గుహన్ సెన్ని యప్పన, తాన్యా హోప్, రాజీవ్ పిళ్లై తదితరులు మాట్లాడారు.


# వర్షాకాలంలో ప్రయాణ జాగ్రత్తలు



వర్షాకాలం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. విహారయాత్రలకు ఇది అనువైన సమయం ఈ కాలంలో వాతావరణం పూర్తి వేడిగానూ ఉండదు. చలికానూ ఉండదు. అందుకే ఈ సమయంలో చాలామంది వివిధ ప్రాంతాలను చుట్టేయడానికి వెళుతుంటారు. అయితే ఇదే సమయంలో వర్షాలు ఎక్కువగా పడుతుంటాయి. కాబట్టి, ప్రయాణాల్లో కొన్ని ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అందుకే వర్షాకాలంలో ప్రయాణాలు చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవేంటో తెలుసుకుందాం..

**వర్షం ఎప్పుడు వస్తుందో..** మీరు ఏ ప్రాంతానికి వెళ్లానుకుంటున్నారో ముందుగా అక్కడి వాతావరణ పరిస్థితి గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మన దేశంలో చాలా ప్రాంతాల్లో వర్షపాతం ఎక్కువగా నమోదవుతుంటుంది. ముఖ్యం ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడం వంటివి జరుగుతుంటాయి. దీనివల్ల ప్రమాదాలు ఏర్పడుతుంటాయి. కాబట్టి మీరు వెళ్లే ప్రాంతానికి సంబంధించిన వాతావరణ పరిస్థితి గురించి ముందుగానే తెలుసుకోవడం మంచిది.

**దుస్తుల విషయంలో ...** వర్షాకాలంలో తేమ వాతావరణం ఉంటుంది. కాబట్టి, దుస్తుల ఎంపిక విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు తొందరగా ఆరిపోయే దుస్తులను ఎంపిక చేసుకోవాలి. గొడుగు, రెయిన్ కోట్, వాటర్ ప్రూఫ్ జాకెట్.. వంటి వాటిని తప్పనిసరిగా తీసుకెళ్లాలి. దీని వల్ల ఎప్పుడు వర్షం వచ్చినా ఇబ్బంది ఎదురుకాకుండా ఉంటుంది. అలాగే చెప్పులు లేదా షూలు కూడా వాటర్‌ప్రూఫ్ రకాలను ఎంపిక చేసుకుంటే మరీ మంచిది.



**వస్తువులు తడవకుండా...** ఈ కాలంలో వాతావరణ వివరాల గురించి ఎంత ముందుగానే తెలుసుకున్నా కొన్ని సందర్భాల్లో అనుకోకుండా అప్పటికప్పుడు వర్షం వస్తుంటుంది. కాబట్టి ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాగులు తడవకుండా ఉండేందుకు వాటర్‌ప్రూఫ్ కవర్లు తీసుకెళ్లడం మంచిది.

**ఆ వ్యాధులు రాకుండా...** వర్షాకాలంలో శరీరం డీహైడ్రేట్ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి, తగినన్ని నీళ్లు తాగుతుండాలి. అయితే ఈ కాలంలో నీరు ఎక్కువగా కలుషితమయ్యే అవకాశం కూడా ఉంటుంది. దీనివల్ల పలు రకాల వ్యాధులు వస్తుంటాయి. కాబట్టి ఎప్పుడూ వెంట ఒక వాటర్ బాటిల్ తీసుకెళ్లడం మర్చిపోవద్దు.




**ఈ కిట్ ఉండాల్సిందే....** ప్రయాణాల విషయాల్లో ఎన్ని జాగ్రత్తలు తీసుకొన్నా కొన్ని సందర్భాల్లో మధ్యలోనే ఆగిపోవాల్సి వస్తుంది. వర్షాకాలంలో ఇలాంటి సందర్భాలు ఎక్కువగా ఎదురవుతుంటాయి. కాబట్టి అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే వస్తువులను వెంట తీసుకెళ్లడం మంచిది. ఇందులోభాగంగా ఫోన్ ఛార్జర్, పవర్ బ్యాంక్ వంటివి వెంట తీసుకెళ్ళాలి. అలాగే జ్వరం, దగ్గు జలుబు, **తలనొప్పి..** వంటి సమస్యలకు సంబంధించి కొన్ని రకాల మాత్రలను వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే ఇతరత్రా మీరు వాడే మందులు ఏవైనా ఉంటే వాటిని కూడా తీసుకెళ్లడం మర్చిపోకూడదు. ❑

# లక్షల మందికి అన్నం పెట్టే అన్నపూర్ణ



**దివిసీమ ఉప్పెన రోజులు. ఎవరికైనా విషాద జ్ఞాపకమే! ఆమెకి మాత్రం ఆకలి బాధని ప్రత్యక్షంగా చూపించిన అనుభవ పాఠం. అందుకే 17 ఏళ్లుగా లక్షలమందికి అన్నం పెడుతూ అన్నపూర్ణగా మారారు విజయవాడకి చెందిన తెల్లగడ్డ జ్యోతికుమారి..**

చుట్టూ వరద నీరు. ఆ నీరు తగ్గేవరకూ కొన్ని రోజుల పాటు అంజనేయ స్వామి గుడిలో తలదాచుకున్నారు చాలామంది. 1977లో దివిసీమ ఉప్పెన వచ్చిన సమయంలో.. చుట్టుపక్కల అనేక ప్రాంతాలని వరద ముంచెత్తినప్పటి సంఘటన ఇది. అలా తలదాచుకున్న వాళ్లలో జ్యోతికుమారి కుటుంబం కూడా ఉంది. బాపట్ల దగ్గర యానాదుల మా సొంతూరు. తుపాను సమయంలో మా ప్రాంతమంతా నీటిలో మునిగిపోయింది. మేమంతా రోజుల తరబడి గుడిలో తలదాచుకున్నాం. ఆర్థికంగా మాకే ఇబ్బంది లేదుకానీ.. సర్వస్వం కోల్పోయి రోడ్డున పడిన వారి పరిస్థితి చూసి చాలా బాధనిపించింది. చుట్టూ శవాలు. ఎటుచూసినా ఆకలికేకలు.. ఆర్తనాదాలు. వీటిని ప్రత్యక్షంగా చూశా. చిన్నతనంలోని ఆ ఘటన నన్ను చాలా ప్రభావితం చేసింది. పేదల ఆకలి తీర్చడానికి ఏదైనా చేయాలని ఆరోజే అనుకున్నా పెళ్లయ్యాక ఆ కల నిజమైంది. 2006లో అన్నపూర్ణ ట్రస్టుని ప్రారంభించి పేదల కడుపు నింపడం మొదలుపెట్టానంటారు జ్యోతికుమారి. బీకాం చదివిన ఆమె. పెళ్లయ్యాక విజయవాడ శివార్లలోని ప్రసాదంపాడులో నివాసం ఉంటున్నారు. భర్త శ్రీనివాస్ ఆర్టీసీలో కంట్రోలర్‌గా పనిచేసేవారు.

**రూపాయి ఆశించకుండా ...** ఎన్నో ఆర్థిక ఇబ్బందులు.. అయినా ధైర్యంగా ముందుకెళ్లాననే జ్యోతి 17 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిరాటంకంగా సాగిసత్తున్నారు. మావారి జీతంతోనే కుటుంబాన్ని చక్కబెట్ట కుంటూ, పిల్లల చదువులు చూసుకుంటూ.. పేదలకు స్వయంగా వండిపెట్టేదాన్ని మొదట్లో ఎంత మందికి వీలైతే అంతమందికే.. మాకున్న దాంట్లోనే చేసేదాన్ని. చాలామంది మేం చేసే సేవ చూసి తక్కువకే బియ్యం, కాయగూరలు ఇచ్చేవారు. ఎవరైనా ఆర్థిక సాయం చేయాలని చూసినా డబ్బు రూపంలో తీసుకొనేవాళ్లంకాదు. అదేదో సరకులే కొనవ్వమనం అనేదాన్ని మధ్యలో ఆర్థిక ఇబ్బందులు వచ్చినా అన్నదానం మాత్రం ఆపలేదు. పదేళ్ల క్రితం మావారికి యాక్సిడెంట్ అయ్యింది. దాంతో ఇంటికే పరిమితం అయ్యారు. సరిగ్గా అదే సమయానికి పిల్లలు చేతికందొచ్చారు. వాళ్లు అమెరికాలో స్థిరపడ్డారు. అమ్మాయి, అల్లుడు అమెరికాలో డాక్టర్లు. బాబు ఇంజినీర్. వాళ్ల సాయం చేయడం మొదలుపెట్టాక ఇబ్బందులు కాస్త తగ్గాయి. ప్రస్తుతం రోజుకి 500 నుంచి 1200 మంది ఆకలి తీరుస్తున్నాం. రెండు, మూడేళ్లుగా విజయవాడ నగరంలోని కొన్ని హోటళ్లు కూడా సహకారం అందిస్తున్నాయి. రోజువారీ మిగిలే ఆహారాన్ని మా ట్రస్టుకు అందజేస్తున్నాయి. నగరంలో ఏ కార్యక్రమం జరిగినా ఆహారం మిగిలిపోతే.. మాకు అందిస్తున్నారు. దీంతో రోజూ వందల మంది ఆకలి తీరుస్తున్నాం. కొవిడ్ సమయంలోనూ ఎన్నడూ ఆపలేదు. పోలీసుల సహకారంతో ప్రజలూ, పారిశుద్య కార్మికుల ఆకలి తీర్చాం. పుష్కరాలు, దసరా ఉత్సవాలప్పుడు లక్షల మంది దూరప్రాంతాల నుంచి తరలివస్తుంటారు. వారి ఆకలి తీర్చే బాధ్యతలనూ మా అన్నపూర్ణ ట్రస్టు తీసుకుంది అంటారు జ్యోతి.



**దివ్యాంగుల కోసం...** విజయవాడ సహా చుట్టుపక్కల ఉండే వసతి గృహాలు, ఆశ్రమాలకు వెళ్లి ఏటా 500 మంది దివ్యాంగ పిల్లలకు అవసరమైన ఆహారం, వివిధ పరికరాలు అందిస్తున్నారీమె. నగరంలోని ఫుట్‌పాత్‌లపై నివసించే అనాథ వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు అందిస్తున్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు టైలరింగ్ సహా పలు రకాల శిక్షణలు అందిస్తున్నారు. విజయవాడ చుట్టుపక్కల ఉన్న 10 గోశాలలకు అవసరమైన ఆహారం, ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ సేవలకుగానూ అనేక పురస్కారాల్ని అందుకున్నారు. అవార్డుల కన్నా అన్నం పెట్టడంలోనే ఎక్కువ ఆనందం ఉందంటారు జ్యోతి ❑

## చెలి చిట్కా

◆ ఎండు మిరపకాయలు, పచ్చిమిర్చిని ముక్కలుగా కోయాల్సి వచ్చిన ప్పుడు ముందుగా చేతులకు కొద్దిగా నూనె రాసుకుంటే చేతులు మండవు.

◆ పుదీనా, కొత్తిమీర చట్నీ చేసేటప్పుడు అందులో కొద్దిగా పెరుగు వేస్తే రుచిగా ఉంటుంది. ❑

# చిన్నారి ఆరోగ్యానికి..



కొందరు చిన్నారులు ఏడాది నిండుతున్నా తల్లిపాలు తాగుతుంటారు. ఆ సమయంలో తల్లికి, పిల్లలకు పోషకాలు పుష్కలంగా అందకపోతే అది ఇరువురి ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపిస్తుంది. ఇటువంటప్పుడు కొన్ని రకాల సలాడ్లు తల్లి తీసుకుంటే, అవి చిన్నారికీ శక్తిని అందిస్తాయంటున్నారు. వైద్యనిపుణులు. వారు సూచిస్తున్న సలాడ్లు ఏంటంటే..

**టొమాటో .....** పీచు, థయామిన్, ఫోలిక్ యాసిడ్, ఎ,సి విటమిన్లు అధికంగా ఉండే టొమాటో ఇరువురి ఆరోగ్యానికి మంచిది. వారానికి మూడు నాలుగు సార్లు ఈ పండ్ల రసాన్ని సలాడ్‌లో కలిపి తీసుకుంటే తద్వారా పిల్లల్లోనూ వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

**నిమ్మ, పుదీనా ..** పండ్ల సలాడ్లు చేసుకునేటప్పుడు వాటిలో కాస్తంత నిమ్మ రసం, చిన్నముక్కలుగా తరిగిన పుదీనా ఆకులు జీర్ణశక్తిని పెంచడమే కాకుండా పోషకాలను అందిస్తాయి. అలాగే నారింజ, కివీ పండ్లను స్మూధీలా తీసుకుంటే తల్లికివ్యాధి నిరోధక శక్తి పెరిగి, శక్తిని అందిస్తుంది.దీని ద్వారా పిల్లలూ ఆరోగ్యంగా ఉంటారు.

**ద్రాక్ష, కివీ ...** సి విటమిన్, పీచు సమృద్ధిగా ఉండే ద్రాక్షపండు, కివీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇవి త్వరగా జీర్ణమవడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. తల్లి శరీరం లోని జీవక్రియలను సమన్వయం చేసి, కొలెస్ట్రాల్‌ను పెరగనివ్వవు. ఈ సలాడ్ తింటే బ్రికుతగినంత శక్తి అందుతుంది. ❑

# షాంపూ వదిలేయండి !

తలస్నానానికి వినియోగించే షాంపూలోని రసాయనాలు శిరోజాలు రాలడానికి ఓ కారణం. కుదుళ్ల బలంగా మారి, జుట్టు ఒత్తుగా ఎదగాలంటే.. ఈ ప్రత్యామ్నాయాలు వాడి చూడండి.

కుంకుడుకాయల్ని పావుగంట వేడినీళ్లల్లో నానబెట్టి రసం తీయాలి. దానిలో చెంచా కలబంద గుజ్జు, అరచెక్క, నిమ్మరసం కలిపి తలస్నానం చేస్తే చాలు. వీటిల్లో ఉండే ఔషధగుణాలు మాడుపై ఉన్న మురికి తొలగించడంతోపాటు చుండ్రు, దురద వంటి సమస్యలను దరిచేరకుండా చేస్తాయి.

**కలబందతో...** శిరోజాలకు పోషకాలు అందించే కలబందను తల స్నానానికి ఉపయోగించొచ్చు. కలబంద రసాన్ని తలకు పట్టించి 15-20 నిమిషాల తర్వాత మృదువుగా మర్దనా చేసి గోరువెచ్చని నీటితో తల స్నానం చేయాలి. మురికిని పోగొట్టడమే కాకుండా మాడుకు పోషకాలను అందిస్తుంది. శిరోజాల పెరుగుదలకు దోహదపడు తుంది.



**నిమ్మ రసంతో....** మాడుకు పావుకప్పు నిమ్మ రసాన్ని పట్టించి వదిలేయాలి. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, యాంటీ సెప్టిక్ లక్షణాలు మెండుగా ఉండే ఇది మాడుని ఆరోగ్యంగా ఉంచుతుంది. చుండ్రును దూరం చేస్తుంది. నెలలో కనీసం మూడు సార్లు ఇలా చేస్తుంటే మృదువైన జుట్టు మీ సొంతమవుతుంది.

**టీతో...** వేడినీటిలో గుప్పెడు వేప ఆకులను ఉడికించి చల్లార్చి వడకట్టాలి. ఈ రసాన్ని మాడు నుంచి చివర్ల వరకూ రాసి కాసేపు ఉండనివ్వాలి. ఆపై గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేస్తే సరి. ఇది చుండ్రుని తగ్గించడమే కాదు.. శిరోజాలు రాలే సమస్యను దూరం చేసి ఒత్తుగా ఎదిగేలా చేస్తుంది. ❑

# భాగస్వామితో ఇవి చెప్పొద్దు..



భార్యాభర్తల మధ్య అరమరికలు ఉండకూడదన్న మాట వాస్తవమే! అలాగని ప్రతిదీ పంచుకోవల్సిన అవసరం లేదు. ఇద్దరి మధ్యా విభేదాలకు తావుండకూడదని చేసే ఆ పనే మీ మధ్య దూరానికి కారణం కావొచ్చు. కాబట్టి.. కొన్ని విషయాలను పెదవి దాటనివ్వకపోవడమే మేలు.

- మనిషిన్నాక లోపాలుండవా? పంచుకోమన్నారు కదాని నీలో ఈ తీరు, ఫలానా నచ్చలేదు. అంటూ ఏకరువు పెట్టొద్దు. జంటలో ఇద్దరికీ ఒకే రకమైన అభిరుచులు ఉండాలనేం లేదు. తనకో మీకో అనారోగ్యం, ఆపద తేనంతవరకూ చూసీ చూడనట్టు ఉండొచ్చు. మరీ ఇబ్బందికరంగా ఉంటే 'నువ్వు' అది మార్చుకుంటే ఇష్టమని ప్రేమగా చెప్పండి. మార్చుకోవడానికి ప్రయత్నిస్తారు.
- ఫలానా వాళ్లు అయితే భార్యను ఇలా చూసుకుంటారు. అలా కొని పెడతారు అంటూ పోల్చారో అవతలి వారిలో అభద్రత వచ్చే స్తుంది. కొన్నిసార్లు అది తీవ్రరూపం దాల్చి అనుమానాలకూ దారి తీయొచ్చు. ఇలాంటి వాటిని రానివ్వకపోవడమే మేలు.
- కట్టుకున్నవాడు నచ్చాడని అతని తరఫువాళ్లు అందరూ నచ్చాలనేం లేదు. వారి తీరు, ప్రవర్తన.. ఇలా అందుకు ఏదైనా కారణం కావచ్చు. దాని మనసులోనే ఉంచుకోండి. చిన్న చిన్నవీ బయట పెట్టుకుంటూ పోతే పరిస్థితి మీకే వ్యతిరేకంగా మారొచ్చు. అలాగని అవతలివాళ్లు హింసించినా, గాయపడే మాటలన్నా పడుండొద్దు. అలాంటివాటిని మాత్రం బయటపెట్టండి.దాపరికాలు ఉండొద్దు. ఇద్దరి మధ్యా నిజాయతీ ఉండాలని పెళ్లికి ముందు విషయాలనీ పంచుకుంటారు చాలామంది. వాటిలో గతంలో ప్రేమించిన వారి విషయాలను చేర్చక పోవడమే మేలు. ఎంత అర్థం చేసుకునే వ్యక్తి అయినా ఏదో మూల అది నాటుకుపోతుంది.అదిగనుక అనుమానంగా మారిందో జీవితమే నరకప్రాయం అవుతుంది. ❑

# నీటి పరిశుభ్రతకు..

**తాగడానికి, వంటకు** ఉపయోగించే నీళ్ల పరిశుభ్రంగా ఉంటే సగం జబ్బులు రావు. నీటి కాలుష్యాన్ని నివారించడానికి వాటర్‌క్యాన్ తెప్పించు కుంటాం కదా!



దానికి వాటర్ డిస్పెన్సర్ బిగిస్తే నీళ్ల పరిశుభ్రంగా ఉంటాయి. వంపడం తేలికవుతుంది. పనయ్యాక తీసి ఇంకోదానికి అమర్చవచ్చు. ఇది మేలురకం ప్లాస్టిక్‌తో రూపొందదని హానికరం కాదు. దీన్ని శుభ్రపరచడమూ సులువే. ❑

# దిండ్లనూ ఉతకాలి...

దుప్పట్లూ, గలేబుల్ని ఉతుకుతాం. దిండ్లను మాత్రం తడిపితే పాడవుతాయనే భయంతో వదిలేస్తాం. కానీ.. నిత్యం తల, ముఖం నుంచి చేరే జిడ్డు, క్రిములూ వాటిని అతుక్కుని సూక్ష్మక్రిములకు ఆవాసంగా మారతాయి. శ్వాసకోస సమస్యలకు కారణం అవుతాయి. కాబట్టి, వీటినీ పట్టించుకోవాలి. ఎలాగంటే.

- దూది దిండ్లను వాడుతుంటే వారానికోసారైనా ఎండలో కనీసం నాలుగైదు గంటల పాటు ఉంచండి. వాటిని అటూ ఇటూ తిప్పి ఏదైనా కర్రతో కొడితే అందులో చేరిన దుమ్ము వదిలిపోతుంది. ఆపై వెనిగర్, బేకింగ్ సోడా కలిపిన మిశ్రమంలో ముంచిన వస్త్రంతో తుడవండి. ఆరాక వాడుకుంటే సరి.



- ఫోమ్, స్పాంజ్ వంటి మిగిలిన రకాలను చక్కగా ఉతుక్కోవచ్చు. వీటిని వాషింగ్‌మెసిన్‌లో నేరుగా వేసేసుకోవచ్చు. చివర్లో రెండు చుక్కల లావెండర్ పరిమళాన్ని జల్లితే.. దాన్నుంచి వచ్చే సువాసన హాయి నిద్రనిస్తుంది. అదే తలగడలను చెత్తో ఉతకాలనుకుంటే గోరువెచ్చని నీళ్లల్లో హైడ్రోజన్ పెరాక్సైడ్, వెనిగర్, సర్ఫ్ వేసి ఓ అరగంటైనా నాననిచ్చి ఆపై శుభ్రం చేస్తే సరి. మురికితో పాటు సూక్ష్మక్రిములూ దూరమవుతాయి.



# కంసుడి వధ



**శ్రీకృష్ణజయంతి**

శ్రావణ బహుళ అష్టమినాడు వస్తుంది. అష్టమి రోజు కృష్ణుడు జన్మించినందున ఈ జయంతికి 'శ్రీకృష్ణాష్టమి' అనే పేరు వచ్చింది. ఈ పండుగకు 'జన్మాష్టమి' అనే మరొక పేరు కూడా ఉంది. అవతారపురుషులలో శ్రీకృష్ణుడు సర్వోత్తముడు. శ్రీ కృష్ణుని జననం నాటికి కంసుడు మధుర పాలకుడు. అధికార దాహంతో సొంత తండ్రిని కారాగారం పాలు చేసే, అక్రమరీతిన సింహాసనం ఆక్రమింస్తాడు. తన చెల్లెలు ఎనిమిదో కొడుకు తనను వధిస్తాడని తెలుసుకున్న కంసుడు, అతని చెల్లెలు దేవకిని, ఆమె భర్త వసుదేవుడ్ని కారాగారంలో పెట్టి, పుట్టిన ప్రతి బిడ్డనూ చంపేస్తూ ఉంటాడు. శ్రీ కృష్ణుడుదేవకి వాసుదేవుల ఎనిమిదో సంతానంగా జన్మిస్తాడు. భారీవర్షం కురిసే అర్ధరాత్రి, యమున వరదలతో పొంగి ప్రవహిస్తుండగా, కాపలాదారులు నిద్రలోకి జారుకున్నవేళ కారాగారం తలుపులు వాటంతట అవే తెరుచు కుంటాయి. పొంగే నది శాంతిస్తుంది. వసుదేవుడు తన బిడ్డను గోకులానికి తీసుకెళ్లి వదిలి, యశోదకు జన్మించిన ఆడబిడ్డను తీసుకొస్తాడు. కంసుడు తన సోదరి దేవకి కడుపున పుట్టిన బిడ్డలందరిని చంపేస్తున్నాడు. అతని అనుచరులు యశోద, నందుల ఇంట పెరుగుతున్న కృష్ణుడుని గుర్తిస్తారు. కృష్ణుడుని సంహరించేందుకు కంసుడు అనేక ప్రయత్నాలు చేస్తాడు. కంసుడి వధకు సమయం ఆసన్నమయిందని కృష్ణుడు భావించి, కుస్తీ పోటీలకు హాజరైన ప్రజల ముందు కంసుడ్ని హతమార్చుతాడు. ఉగ్రసేన మహారాజును విడుదల చేసిసింహాసనం మీద కూర్చోబెడతాడు. దేవకి, వాసుదేవుల్ని కారాగారం నుండి విడుదల చేస్తాడు. అందరూ కలిసి సంతోషంగా మధుం చేరుకుంటారు.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# ఈ పద్ధతితో మచ్చలు మాయం



కళ్ల దగ్గర చర్మం పలచగా ఉంటుంది. సూర్యరశ్మిలోని హానికర కిరణాలు కళ్ల దగ్గరి చర్మాన్ని తొందరగా ముడతలు పడేలా చేస్తాయి. అలానే వయసు పెరుగుతున్న కొద్దీ కళ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలు ఇబ్బందిగా అనిపిస్తాయి. వాటిని సహజ పద్ధతిలో వీటిని తొలగించి కళ్లను అందంగా మారుకోండిలా..

**బంగాళ దుంప :** కళ్లవాపు తగ్గించడంలో బంగాళదుంప బెస్ట్. దీనిలోని ఎంజైమ్‌లు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి, కళ్ల కింది చర్మాన్ని బిగుతుగా చూస్తాయి. బంగాళదుంపను ముక్కలుగా కోసి, వాటికి పిన్నులు గుచ్చి ఫ్రిజ్‌లో పెట్టాలి. వీటిని కళ్ల మీద పది నిమిషాల పాటు ఉంచాలి. తరువాత నీళ్లతో శుభ్రం చేసుకొని ఐస్‌క్రీమ్ రాసుకోవాలి.

**కీరదోస :** దీనిలో చర్మానికి పోషణనిచ్చి, చర్మాన్ని దృఢంగా మార్చే గుణాలున్నాయి. తాజా కీరదోసను సన్న ముక్కలుగా కోసి కొద్దిసేపు ఫ్రీజ్‌లో ఉంచాలి. వాటిని కళ్ల మీద 10 నిమిషాలు పెట్టుకోవాలి. దాంతో కళ్ల కింది చర్మానికి రక్తప్రసరణ పెరిగి వలయాలు, మచ్చలు మాయమవుతాయి.

**టొమాటో :** వీటిలోని లైకోపిన్ చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. అంతేకాదు కళ్ల కింది నల్లటి వలయాలను తగ్గిస్తుంది. టొమాటో ముక్కలను కళ్లమీద పెట్టుకోవాలి. లేదంటే టొమాటో రసం, కలబంద గుజ్జు సమపాళ్లలో తీసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కళ్ల చుట్టూ రాసుకుంటే తేమ అంది కళ్లు తాజాగా కనిపిస్తాయి.

**చామంతి టీ :** యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలున్న ఈ టీ కళ్ల కింది చర్మానికి సాంత్వననిస్తాయి. చామంతి టీ బ్యాగును నీళ్లలో కొద్దిసేపు ఉంచాలి. తరువాత వాటిని ఫ్రిజ్‌లో 30 నిమిషాలు పెట్టాలి. ఈ టీ బ్యాగులను కళ్ల మీద పెట్టుకుంటే కళ్ల దగ్గరి నరాలకు ఉపశమనం లభిస్తుంది. ❑

# ఎన్నిసార్లు ఇదేప్రశ్నవేస్తారు?

## మీడియాపై రోహిత్ అసహనం

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు జట్టునుప్రకటించిన సెలక్షన్‌కమిటీ ఛీఫ్ అజిత్ అగార్కర్‌తోపాటు మీడియా మీట్‌లోపాల్గొన్న కెప్టెన్ రోహిత్‌శర్మ విలేకరులప్రశ్నలకు అసహనం వ్యక్తంచేసాడు. మెగా టోర్నీల్లో భారత ఆటతీరుపై విమర్శలు వస్తున్నాయి. వీటిపై మీ స్పందనేమిటి అని రోహిత్‌నుప్రశ్నించిన విలేకరిపై ఘాటుగా స్పందించాడు. ఈప్రశ్నలకు ఇప్పటికే చాలా సార్లు సమాధానం ఇచ్చానని, ఈతరహా ప్రశ్నలను ప్రోత్సహించనని, ఆసియాకప్‌కోసం బయలుదేరేముందు కూడా ఇదేప్రశ్నలువేసారని సమాధానం కూడా చెప్పానని అన్నాడు. బయట ఎవరు మాట్లాడుకున్నా మేం పట్టించుకోమని, టీమిండియాలోని ప్రతి ఆటగాడు ప్రొఫెషనల్ క్రికెటరేనని ఈ తరహా ప్రశ్నలు మళ్లీ అడగొద్దని, ఇలాంటి విషయాలపై స్పందించడంకూడా సరైంది కాదని, ప్రస్తుతం మా దృష్టి అంతా ఆటపైనే ఉంటుందని రోహిత్ అసహనం ప్రదర్శించాడు. వన్డే ఫార్మాట్ చాలా భిన్నంగా ఉంటుందని, సమయానికి అనుగుణంగా నిదానంగా దూకుడుగా ఆడాల్సి ఉంటుందని, ఈ వరల్డ్‌కప్‌లీగ్‌లో తొమ్మిది మ్యాచ్‌లు ఆడాలని, అవసరమైన మార్పులుచేర్పులతో ముందుకెళ్లాలన్నాడు. భారత్‌లాంటి దేశంలోప్రపంచకప్‌కోసం 15 మందిని ఎంపికచేయడం కఠినమైన సవాల్ అని రోహిత్ అన్నాడు.




# భారత్ పాక్ మ్యాచ్ టికెట్ ధర రూ.57 లక్షలా!

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లో భారత్ పాక్ మ్యాచ్‌కోసం భారీ ధరలో టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ హైవోల్టేజి మ్యాచ్‌కోసం ఫ్యాన్స్ ఎంతోఉత్కంఠతో ఫ్యాన్స్ ఉన్నారు. అక్టోబరు 14న అహ్మదాబాద్ వేదికగా మ్యాచ్‌జరుగుతుంది. గత నెల 29, ఈనెల 3న అధికారికంగా టికెట్ల విక్రయాలునిర్వహిస్తే గంటలోపే సోల్డ్ ఔట్ బోర్డులు వచ్చాయి. సెకండరీ మార్కెట్‌లో టికెట్లకు మంచి డిమాండ్ వచ్చింది. సౌత్‌ప్రీమియమ్ వెస్ట్‌బే టికెట్‌రేటు రూ.19.5 లక్షలు కాగా అప్పర్ టైర్‌లోని రెండు టికెట్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు స్పోర్ట్స్ టికెట్ల ఎక్ఛేంచి రీసేల్ వెబ్‌సైట్ వయాగోగో చూపించింది. అయితే ఒక్కో టికెట్‌ధర రూ.57 లక్షలుగా ఉన్నట్లు వెల్లడించింది.అలాగే టీమిండియా ఆడే మిగిలిన మ్యాచ్‌ల టికెట్‌ధరలు కూడా సెకండరీ మార్కెట్‌లోభారీగా ఉన్నాయి. రూ.41వేలనుంచి రూ.3 లక్షలవరకూ పెరిగాయి. భారత్ ఇంగ్లండ్ మ్యాచ్‌కురూ.2.3 లక్షలవరకూ టికెట్లు అమ్ముడుపోయాయి. భారత్ పాకిస్థాన్ మ్యాచ్ టికెట్లధర రూ.65 వేలనుంచి రూ.4.15 లక్షలవరకూ వయాగోగో వెబ్‌సైట్‌లోచూపిస్తోందని, పట్టపగలే దోపిడీచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. ముందురోజు 15 లక్షలున్నట్లుచూసామని, ఇపుడు సోల్డ్ ఔట్ అని పెట్టారన్నారు. వయాగోగో వెబ్‌సైట్‌లో దాయాదిపోరుకు సంబంధించి టికెట్లు అందుబాటులో ఉన్నా ధరలుచూస్తే అందరికీ దిమ్మతిరిగింది.




# వన్డే ప్రపంచకప్‌కు టీమిండియా ఖరారు

## 15మందితో జట్టునుప్రకటించిన సెలక్షన్ కమిటీ

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా అక్టోబరు ఐదునుంచి జరిగే ప్రతిష్టాత్మక ఐసిసి వన్డేప్రపంచకప్ కోసం బిసిసిఐ భారత జట్టునుప్రకటించింది. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ రోహిత్‌శర్మ కెప్టెన్‌గా 15 మందితో జట్టుని ఎంపికచేసింది. ఆసియాకప్‌తో రీఎంట్రీ ఇచ్చిన శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్‌లకు మళ్లీ ఛాన్స్ వచ్చింది. సీనియర్ స్టార్‌పేసర్ బుమ్రా పేస్‌దళం లీడర్‌గా కొనసాగుతాడు. వన్డేల్లో పెద్దగా రాణించలేకపోయినా సూర్యకుమార్‌యాదవ్‌ను కూడా ఎంపికచేసారు. శార్దూల్‌ఠాకూర్, హార్దిక్ పాండ్యను పేస్ ఆల్‌రౌండర్లుగా రవీంద్రజడేజా, అక్షర్ పటేల్‌కు స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఛాన్స్ ఇచ్చారు. యుజ్వేంద్రచాహల్‌కుమరోసారి నిరాశేమిగిలింది. కుల్దీప్ యాదవ్‌ను స్పెషలిస్టు స్పిన్నర్‌గా తీసుకున్నారు. హైదరాబాద్ యువకుడు తిలక్‌వర్మ, ప్రసిద్‌కృష్ణతోపాటు వికెట్‌కీపర్ సంజూశాంసన్‌కు అవకాశాలు రాలేదు. విండీస్ పర్యటనలో తిలక్‌వర్మ రాణించి ఆసియాకప్‌లో చోటుసాధించాడు. అయితే వరల్డ్‌కప్ పరంగాచూస్తే సెలక్షన్ కమిటీ అనుభవానికి ఓటేసింది. ఆకారణంతోనే తిలక్‌ను కాదనిసూర్యకుమార్, రాహుల్ శ్రేయస్‌కు జట్టులోస్థానం ఇచ్చారు. ప్రసిద్‌కృష్ణ పరంగాచూస్తే అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అందులోనూ భారత్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో అదనపు పేసర్ అవసరంలేదని సెలక్షన్‌కమిటీ భావించింది. బుమ్రా, షమీ, సిరాజ్‌లరూపంలో స్పెషలిస్టు పేసర్లుజట్టులో ఉన్న సంగతి తెలిసిందే. సంజూశాంసన్‌కు అడపాదడపా ఛాన్స్‌లు వచ్చినా రాణించలేకపోయాడు. మరోవైపు ఛాన్స్‌లను ఇషాన్‌కిషన్ ఒడిసిపట్టుకున్నాడు. సెలక్షన్‌కమిటీ ఎంపికచేసిన జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, రవీంద్ర జడేజా, విరాట్‌కోహ్లీ, అక్షర్‌పటేల్, శ్రేయస్ అయ్యర్, శార్దూల్‌ఠాకూర్, ఇషాన్‌కిషన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్; మహ్మద్‌షమీ, వైస్‌కెప్టెన్‌గా హార్దిక్ పాండ్య, మహ్మద్‌సిరాజ్, సూర్యకుమార్‌యాదవ్, కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు.

# దక్షిణాఫ్రికా వన్డే వరల్డ్‌కప్ జట్టు రెడీ

**జోహాన్స్‌బర్గ్:** భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌కోసం పాల్గొనే దేశాలు తమతమ జట్లను ప్రకటిస్తున్నాయి. భారత్ మంగళవారం తన జట్టునుప్రకటించగా దక్షిణాఫ్రికా కూడా ప్రపంచకప్ జట్టునుప్రకటించింది. తెంబా బవుమా కెప్టెన్సీలో 15 మందితోకూడిన జట్టును దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుప్రకటించింది. సీనియర్ బ్యాటర్లు క్వింటన్ డీకాక్, రిజాహెండ్రిక్స్, మార్‌క్రమ్, హెన్రిచ్‌క్లాసెన్, డేవిడ్ మిల్లర్, డస్సెన్‌లకు జట్టులో దక్కింది.కగిసో రబాడాపేస్ దళపతిగా వస్తున్నాడు. స్టార్ పేసర్లు అన్రిచ్‌నోకియా, లుంగి ఎంగిడిలను జట్టులోకి తీసారు. కేశవ్‌మహరాజ్, తబ్రెయిజ్‌షంసీలు స్పిన్ బాధ్యతలు తీసుకుంటున్నారు. జట్టుమొత్తంగాచూస్తే కెప్టెన్‌గా తెంబా బావుమా, క్వింటన్ డీకాక్, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, సిసంద మగల, గెరాల్డ్ కోయెట్జీ, కేశవ్‌మహరాజ్, ఐడెన్ మార్‌క్రమ్, డస్సెన్; డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, నోకియా కగిసో రబాడా, తబ్రెయిజ్‌షంసీలున్నారు. ఇదిలా ఉంటే ఓపెనర్ క్వింటన్ డీకాక్ కొన్నిరోజుల తర్వాత వన్డేక్రికెట్‌నుంచి దూరం అవుతాడు. వన్డేప్రపంచకప్ అనంతరం 50 ఓవర్ల ఫార్మాట్‌క్రికెట్‌నుంచి రిటైర్ అవుతున్నట్లుప్రకటించాడు. 2021లో హటాత్తుగా టెస్టుక్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చాడు. 30 ఏళ్ల డీకాక్ టి20ల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ స్టార్ ఓపెనర్ ఇప్పటివరకూ 140 వన్డేలు ఆడి 44.85 సగటుతో 5966 పరుగులుచేసాడు. ఈ ఫార్మాట్‌లో 17 సెంచరీలు, 29 అర్ధసెంచరీలుచేసాడు. ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తన తొలిమ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఈ మ్యాచ్ అక్టోబరు ఏడున ఢిల్లీలో జరుగుతుంది.

# టీమ్‌భారత్ అని జెర్సీలతో రావాలి: సెహ్వాగ్

**ముంబయి:** స్వదేశంలో జరిగే వన్డేవరల్డ్‌కప్‌పోటీలకు టీమిండియా ఆటగాళ్లు భారత్ అని రాసి ఉన్న జెర్సీలతో ఆడాలని మాజీఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌కోరాడు. ఆదిశగా ఆలోచనచేయాలని బిసిసిఐ కార్యదర్శి జైషాకు విజ్ఞప్తిచేసాడు. కేంద్రం ఇండియాపేరును ఆంగ్లంలో భారత్‌గా మార్చే యోచనలో ఉన్నట్లు ప్రచారంజోరుగా సాగుతున్న తరుణంలో సెహ్వాగ్ విజ్ఞప్తి ఆసక్తికరంగా మారింది. టీమిండియాకు బదులుగా భారత్‌పేరుతో ఉన్న జెర్సీలు ధరించాలని కోరడం కూడాక్రికెట్‌రంగంలో చర్చకు దారితీసింది. సెహ్వాగ్ తన ఎక్స్ బయోలో భారతీయుడిగా గర్విస్తున్నా అని మార్చుకున్నాడు. ఇదివరకు ఇండియన్‌గా గర్విస్తున్నా అని ఉండేది. నెదర్లాండ్స్ 1996 ప్రపంచకప్‌లో హాలండ్‌పేరుతో ఆడింది. 2003లో మేం ఆజట్టుతో ఆడినపుడు నెదర్లాండ్స్ పేరుతోనే ఆడారు. బ్రిటిష్‌వారు బర్మాపేరును పెడితే మైన్మార్‌గా మార్చుకున్నారు. చాలా దేశాలు తిరిగి అసలుపేరుకు మారాయి. వన్డేప్రపంచకప్‌లో మన ఆటగాళ్లు టీమిండియాకు బదులు టీమ్‌భారత్ అని ఉన్న జెర్సీలు ధరించాలని ఆదిశగా బిసిసిఐ ఆలోచన చేయాలనికోరాడు.




# నేపాల్ క్రికెటర్లకు టీమిండియా మెడల్స్

**పల్లెకేలే:** ఆసియాకప్‌లోభాగంగా పసికూన నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 10 వికెట్లతేడాతో ఘనవిజయం సాధించి సూపర్‌ఫోర్‌కు దూసుకెళ్లింది. టీమిండియాతో నేపాల్‌కు తొలి అంతర్జాతీయ మ్యాచ్ అయినా గట్టిపోటీనిచ్చింది. బౌలర్లు పెద్దగా ప్రభావంచూపించకపోయినా బ్యాటర్లు సత్తాచూపించారు. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని 230 పరుగులుచేసారు. వర్షంవల్ల మ్యాచ్‌ను 23 ఓవర్లకు కుదించి భారత్ లక్ష్యాన్ని 145గా నిర్ణయించిన తర్వాత టీమిండియా 20.1 ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా ఛేదించింది. అయితే మ్యాచ్ తర్వాత భారత ఆటగాళ్లనేపాల్‌ప్లేయర్ల డ్రెస్సింగ్‌రూమ్‌కి వెళ్లి వారిని ఆశ్చర్యపరిచారు.జట్టు ఆటగాళ్లతో కాసేపుముచ్చటించారు. టీమిండియా ప్లేయర్లతో నేపాల్ క్రికెటర్లు ఫోటోలు దిగారు. ఆతర్వాత విరాట్‌కోహ్లీ, హార్దిక్ పాండ్య, ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ మ్యాచ్‌లో రాణించిన నేపాల్ ఆటగాళ్లకు మెడల్స్ ఇచ్చారు జట్టుస్కోరు 200 దాటడంలో కీలకపాత్రపోషించిన సోంపాల్‌కామిని హార్దిక్‌పాండ్య అభినందించి మెడల్ అందించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ అయిన సోంపాల్ 56 బంతుల్లో 48 పరుగులుచేసాడు. అర్ధసెంచరీచేసిన ఆసిఫ్‌షేక్‌ను కోహ్లీ అభినందించి కొన్ని విలువైన సలహాలిచ్చాడు. ఈమెడల్స్, వారితో ముచ్చట్లకు సంబంధించిన విడియోను నేపాల్‌క్రికెట్ అసోసియేషన్‌సోషల్‌మీడియాలో విడుదలచేసింది.

# వాణిజ్యం


# పెట్టుబడుల విత్‌డ్రా కోసం ఆర్‌బిఐ కొత్త షెడ్యూల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** సావరిన్ గోల్డ్ బాండ్ పథకంలో ఇన్వెస్ట్‌మెంట్‌ను ముందుగానే ఉపసంహరించుకోవడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతించింది. ఎస్‌జిబి పథకాలు 8 సంవత్సరాలలో పరిపక్వం చెందుతాయి. అయితే 8 సంవత్సరాలు ముగిసేలోపు తమ పెట్టుబడిని ఉపసంహరించుకోవాలనుకునే పెట్టుబడిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. అక్టోబరు 2017లో జారీచేయబడిన 3 సిరీస్ సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్‌లలో పెట్టుబడులను అకాల రిడెంప్షన్ కోసం ఆర్‌బిఐ షెడ్యూల్ ప్రకటించింది. ఈ అవకాశం అక్టోబర్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు అందుబాటులో ఉంటుంది. వ్యవధికి ముందు పెట్టుబడిని ఉపసంహరించుకోవడానికి అదే వ్యవధిలో దరఖాస్తును సమర్పించాలి. అయితే ఊహించని సెలవులు తదితరాల కారణంగా ఈ షెడ్యూల్‌లో మార్పులు ఉండవచ్చని ఆర్‌బిఐ కూడా స్పష్టం చేసింది. సిరీస్ 3 ఎస్‌జిబి అక్టోబరు 16, 2017న జారీ చేయబడింది. సెప్టెంబరు 16 నుంచి అక్టోబరు 6, 2023 వరకు అప్పీల్ చేయడానికి సమయం. సిరీస్ 4 సావరిన్ గోల్డ్ బాండ్ అక్టోబర్ 2017న జారీ చేయబడింది. అప్పీల్‌ను సమర్పించడానికి 23 సెప్టెంబర్ నుంచి 13 అక్టోబర్ వరకు సమయం. సిరీస్ 5 సావరిన్ గోల్డ్ బాండ్ 30 అక్టోబర్ 2017న జారీచేయబడింది. దరఖాస్తు చేయడానికి 30 సెప్టెంబర్ నుంచి 20 అక్టోబర్ వరకు సమయం. పైన పేర్కొన్నది అప్పీలు సమర్పణ షెడ్యూల్. ఈ మూడు సిరీస్‌లలో సావరిన్ గోల్డ్ బాండ్ పెట్టుబడి ఉపసంహరణ గడువు అక్టోబరు 2023 నుంచి మార్చి 2024 వరకు ఉంటుంది. మీరు వ్యవధికి ముందు సావరిన్ గోల్డ్ అండ్ పెట్టుబడిని ఉపసంహరించుకోకపోతే, 2025-26లో అవి మెచ్యూర్ అయిన తర్వాత మీరు దాన్ని పొందవచ్చు. బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఇది మంచి ప్లాన్. భౌతిక బంగారానికి బదులుగా, బాండ్ల రూపంలో పెట్టుబడి పెట్టవచ్చు.




# మూడోరోజూ లాభాలే..

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం కాస్త ఊగిసలాట మధ్య ట్రేడింగ్ కొనసాగినప్పటికీ చివరికి లాభాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 152.12 పాయింట్లు పెరిగి 65,780.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44.90 పాయింట్లు పెరిగి 19,573.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.03 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్, కోటాక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,విప్రో, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఆర్‌ఎఫ్‌సి, ఎంఎంటిసి వంటి షేర్లు గత మూడు రోజుల్లో 50శాతానికిపైగా లాభ పడ్డాయి. మంగళవారం కూడా ఈ జోరు కొనసాగింది. ఐఆర్‌ఎఫ్‌సి 8.32శాతం లాభంతో రూ.72.25 వద్ద ముగిసింది. ఎంఎం టిసి 20శాతం పెరిగి రూ.63 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. సైయెంట్, సైయెంట్ డిఎల్‌ఎం షేర్లు కూడా మంగళవారం పుంజుకున్నాయి. ఈ జంట షేర్లు 19శాతానికిపైగా పెరిగి జీవనకాల గరిష్టాలను నమోదుచేశాయి. రూ.700 కోట్ల సమీకరణకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని జుపిటర్ వేగన్స్ వెల్లడించింది. సంస్థ షేరు మంగళవారం 5శాతం పెరిగి రూ.397.40 వద్ద నిలిచింది.




# లిస్టింగ్‌తో 'విష్ణు ప్రకాష్'కు భారీ రిటర్నులు

**ముంబై, సెప్టెంబరు 5:** ఇన్‌ఫ్రా కంపెనీ 'విష్ణు ప్రకాష్ ఆర్ పంగ్లియా లిమిటెడ్' షేర్లు మంగళవారం స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదయ్యాయి. ట్రేడింగ్ ఆరంభంలోనే షేర్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయి. ఇష్యూ ధర రూ.99తో పోలిస్తే దాదాపు 67 శాతం లాభంతో నమోదు కావడం విశేషం. ఈ కంపెనీ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం వంటి కార్యకలాపాల్లో నిమగ్నమై ఉంది. బిఎస్‌ఇలో ఈ స్టాక్ 64.94 శాతం లాభంతో 163.30 వద్ద, ఎన్‌ఎస్‌ఇలో 66.66 శాతం లాభంతో రూ.165 వద్ద లిస్టయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1,832.27 కోట్లుగా నమోదైంది. ఐపిఒలో కనీసం 150 షేర్లు కొనాలని నిబంధన విధించారు. ఒక్కొక్కరు కనీసం రూ.14,850 పెట్టుబడి పెట్టారు. దీంతో ఐపిఒలో షేర్లు పొందిన వారి పెట్టుబడి, లిస్టింగ్ ధర వద్ద రూ.24,495కు చేరింది. ఈ లెక్కన ఒక్కోలాట్‌పై ఇన్వెస్టర్లు రూ.9,645 లిస్టింగ్ లాభాన్ని ఆర్జించారు. తర్వాత ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేరు దిగొచ్చింది. అదే సమయంలో షేరు 51.11శాతం లాభంతో రూ.149.65 వద్ద ట్రేడయింది. విష్ణు ప్రకాష్ ఆర్ పంగ్లియా లిమిటెడ్‌కు 1986లో స్థాపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్వతంత్ర, ప్రైవేట్ సంస్థలకు చెందిన పలు ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. నీటి సరఫరా, రైల్వే, రోడ్లు, నీటిపారుదల రంగంలో డిజైనింగ్, నిర్మాణం వంటి పనులు నిర్వహిస్తుంది.




# నెమ్మదించిన సేవల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఈ యేడాది ఆగస్టులో భారత సేవల రంగ వృద్ధి కాస్త నెమ్మదించింది. అంతకుముందు జులైలో 62.3 పాయింట్లుగా నమోదైన తర్వాత గత నెలలో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ వ్యాపార కార్యకలాపాల సూచి 60.1 పాయింట్లకు పడిపోయిందని గణాంకాలు వెల్లడించాయి. మంగళవారం విడుదలైన డేటా ప్రకారం, ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగినప్పటికీ మొత్తంగా ఈ రంగంలో పరిస్థితులు పటిష్టంగానే ఉన్నాయి. మెరుగైన విదేశీ డిమాండ్ కారణంగా ఎగుమతులు రికార్డు స్థాయిలో ఉన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే పిఎంఐ సూచి వరుసగా 25వ నెలలోనూ 50 పాయింట్ల కంటే ఎగువన నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచి 50 పాయింట్లపైన నమోదైతే వృద్ధిగానూ, 50 పాయింట్ల దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అంతర్జాతీయ డిమాండ్ పెరుగుదల అత్యుత్తమంగా ఉందని, ఇది సేవలరంగంలో ఉపాధి, ఔట్‌పుట్ విస్తరణకు దోహదపడిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా పేర్కొన్నారు.



# ఫ్లిప్‌కార్ట్ గ్రోత్‌పై వాల్‌మార్ట్ నజర్..

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రాకెట్ వేగంతో వృద్ధిలో దూసుకుపోతుంది. దీన్ని గమనించిన యుఎస్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్, కంపెనీలో తమ వాటాని మరింత పెంచుకుంది. ఇందుకోసం పెద్ద మొత్తంలో చెల్లించినట్లు తెలుస్తోంది. ప్రధాన వ్యాపారం ఫ్లిప్‌కార్ట్ సహా మింత్రా, ఫోన్ పే కూడా భవిష్యత్తులో మంచి లాభాలను సమకూరుస్తాయని అంచనా. ఫ్లిప్‌కార్ట్‌లో మెజారిటీ వాటా ఉన్న వాల్‌మార్ట్ మరో అడుగు ముందుకు వేసింది. 3.5బిలియన్ డాలర్లను వెచ్చించి కంపెనీలో ఉన్న తనవాటాను 80.5శాతానికి పెంచుకుంది. ఇందుకు సంబంధించిన షేర్లను హెడ్జ్ ఫండ్ టైగర్ గ్లోబల్, యాక్సెల్ పార్టనర్స్ నుంచి కొనుగోలు చేసింది. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ ఫైలింగ్‌లో డీల్ వివరాలను వాల్‌మార్ట్ వెల్లడించింది. గతనెలలో జరిగిన ఇన్వెస్టర్ కాల్‌లోనూ ఫ్లిప్‌కార్ట్ వృద్ధి పట్ల వాల్‌మార్ట్ హర్షం వ్యక్తం చేసింది. జూన్ త్రైమాసికంలో 26 శాతం వృద్ధి కనబరచినట్లు పేర్కొంది. ఇండియాలో ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఉత్పత్తులతో మింత్రా మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోందని, 6 వేల కంటే ఎక్కువ బ్రాండ్ల యాక్సెస్ కలిగిఉన్నట్లు చెప్పింది. మరో అనుబంధ సంస్థ ఫోన్ పేలో కూడా బలమైన వృద్ధి ఉన్నట్లు వెల్లడించింది. వీటిలో వాటా కలిగి ఉండడం పట్ల వాల్‌మార్ట్ ఇసిఒ జుడిత్ మెక్ కెన్నా హర్షం వ్యక్తం చేశారు. వాల్‌మార్ట్ సిఎఫ్‌ఒ జాన్ డేవిడ్ రైనీ కూడా ఫ్లిప్‌కార్ట్ జిఎంవి పట్ల ప్రశంసలు కురిపించారు.


# రక్షణ శాఖ ఆర్డర్‌తో జెన్ టెక్నాలజీస్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 5:** ఇటీవలి కాలంలో దేశ రక్షణపై కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించింది. దీంతో రక్షణ పరికరాలు, ఆయుధాలు, రక్షణ ఎలక్ట్రానిక్స్ వంటి సంబంధిత కంపెనీలకు వరుసగా అనేక ఆర్డర్లు వస్తున్నాయి. దీంతో ఆయా కంపెనీల షేర్లు భారీగా లాభపడుతున్నాయి. డ్రోన్ తయారీ సంస్థ జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు మరోసారి రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఆర్డర్ వచ్చింది. దీంతో మంగళవారం కంపెనీ షేర్ ధరలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. వారం రెండో ట్రేడింగ్ రోజున స్టాక్ దాదాపు 3శాతం పెరుగుదలతో రూ.840కి చేరుకుంది. గత ఆగస్టు 17న షేరు ధర రూ.912.55కి చేరుకుని యేడాది గరిష్టానికి చేరింది. రక్షణ శాఖ జెన్ టెక్నాలజీస్ రూ.123.3 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందింది. ఒక నెల కాలంలో కంపెనీ పొందిన మూడో ఆర్డర్ ఇది. జూన్-సెప్టెంబర్ మధ్యకాలంలో కంపెనీ మొత్తంగా రూ.733 కోట్ల విలువైన ఆర్డర్లను పొందింది. ఇది జూన్ త్రైమాసికంలో ఆర్డర్ బుక్ రూ.542 కోట్ల కంటే ఎక్కువ. పన్నులు మినహాయిస్తే కంపెనీ ప్రస్తుత ఆర్డర్ బుక్ రూ.1,275 కోట్లుగా ఉంది. ఈ ఆర్డర్ బుక్‌లోని మొత్తం ఆర్డర్‌లలో ట్రైనింగ్ సిమ్యులేటర్‌లు సగం వరకు ఉండగా, మిగిలినవి కౌంటర్ డ్రోన్ సిస్టమ్‌లు, సర్వీసుల నుంచి వచ్చాయి. ఆగస్టు 31న కంపెనీ రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి రూ.72.29 కోట్ల విలువైన ఆర్డర్ పొందగా, ఆగస్టు 12న కంపెనీకి రూ.65 కోట్ల విలువైన మరో ఆర్డర్ వచ్చింది. జూన్‌లో జెన్ టెక్నాలజీస్ ఎండి అశోక్ అట్లూరి మాట్లాడుతూ, 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్డర్ బుక్ 20 శాతం పెరుగుదల ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.




# మైక్రోసాఫ్ట్ వర్డ్‌ప్యాడ్ మాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భవిష్యత్తులో రాబోయే ఓఎస్ అప్‌డేట్‌లో మైక్రోసాఫ్ట్ వర్డ్‌ప్యాడ్ తొలగించనున్నారు. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ అధికారికంగా తన సపోర్ట్ పేజీలో పేర్కొంది. రిచ్‌టెక్స్ట్ డాక్యుమెంట్స్ వాడాలకునే వారు ఇకపై మైక్రోసాఫ్ట్ వర్డ్ వినియోగించుకోవాలని సూచించింది. సాధారణ టెక్స్ట్ కోసం నోట్‌ప్యాడ్ వినియోగించుకోవాలని అందులో పేర్కొంది. వర్డ్‌ప్యాడ్‌ను తొలుత 1995లో విడుదల చేసిన విండోస్ 95లో మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది. అప్పటి నుంచి ఉచితంగా అందుబాటులో ఉంటోంది. చివరిసారిగా విండోస్ 7లో వర్డ్‌ప్యాడ్ యుఐలో మార్పులు చేశారు. ఆ తర్వాతి నుంచి మైక్రోసాఫ్ట్ పూర్తిగా మైక్రోసాఫ్ట్ వర్డ్‌పైనే దృష్టిసారించింది. ఇప్పుడు ఏకంగా విండోస్ 12 నుంచి దాన్ని పూర్తిగా తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. భవిష్యత్తులో ఎలాంటి అప్‌డేట్స్ ఉండవని స్పష్టం చేసింది. అదే సమయంలో నోట్‌ప్యాడ్‌లో ఆటో సేవ్, ఆటో రీస్టోర్ సదుపాయాలను మైక్రోసాఫ్ట్ తీసుకురానుంది. అయితే సాధారణ టెక్స్ట్ రాసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒకవేళ ఏదైనా డాక్యుమెంట్‌ను రూపొందించాలంటే మాత్రం మైక్రోసాఫ్ట్ వర్డ్‌కు మళ్లాల్సిందే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.